


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 9 జూన్ 2024 | హైదరాబాద్


సంపుటి 17 | సంచిక 190

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. తదియ సా.4.18, పునర్వసు రా.9.19, వర్జ్యం రా.6.58 నుంచి 8.44 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు



# అక్షర యోధుడు అస్తమయం

*1936లో కృష్ణాజిల్లా పెదపారుపూడి అనే చిన్నగ్రామంలో జన్మించిన రామోజీరావు...వ్యవసాయ కుటుంబానికి నుంచి వచ్చి అంచెలంచెలుగా ఎదిగారు. అన్నదాత, మార్గదర్శి, ఈనాడు పత్రికలతో ఆయన తెలుగు వారందరికీ దగ్గరయ్యారు. రామోజీ ఫిలిం సిటీ నిర్మాణంతో రామోజీరావు పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది.*

మీడియా దిగ్గజం, తెలుగురాష్ట్రాల ప్రజలకు అత్యంత సుపరిచుతులైన రామోజీరావు ఇక లేరు. ఆయన వయస్సు 87 సంవత్సరాలు. ఈ రోజు ఉదయం 4.50 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఈనాడు సంస్థ ప్రకటించింది. ఈనాడు గ్రూపు సంస్థల ఛైర్మన్ గా ఉన్న రామోజీ రావు..ఈనెల 5న గుండె సంబంధిత సమస్యలతో హైదారాబాద్ లో ఓ ఆసుపత్రిలో చేరారు.

- ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు
- ఈనాడు గ్రూపులను స్థాపించి పత్రిక, పలు ఛానెళ్ల ప్రారంభం
- రామోజీ ఫిలిం సిటీ దేశంలోనే అతిపెద్ద ఫిలిం సిటీ
- జబర్దస్త్ కార్యక్రమం ద్వారా కళాకారులకు ప్రోత్సాహం
- పాడుతా తీయగా ప్రోగ్రాంతో చిన్న పిల్లల్లో సామాజిక స్పృహ పెంచేందుకు కృషి
- సారా వ్యతిరేక ఉద్యమానికి మద్దతు



వివరాలు లోపలి పేజీల్లో

## నీట్ అవకతవకలపై విచారణ జరిపించండి



2లో

- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ అంశంపై స్పందించాలని సూచన
- నీట్ ఎగ్జామ్ వ్యవవహారాలు చుస్తూంటే అవకతవకలు జరిగినట్లుగా అర్థమవుతోందన్న కేటీఆర్
- 67 మంది మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు ఎలా వచ్చాయని కేటీఆర్ కేంద్రానికి ప్రశ్న

## నేడే ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం

- విపక్షాలకు అందని ఆహ్వానాలు
- దేశ విదేశాల నుంచి పలువురు అతిథుల హాజరు
- శ్రీలంక, మాల్దీవులు, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ అధ్యక్షుల రాక
- భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- సా. 7.15ని.లకు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం

*మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. సాయంత్రం 7:15 నిమిషాలకు రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం జరగ నుంది. ద్రౌపది ముర్మ.. మోడీచే ప్రమాణం చేయించనున్నారు. ఈ కార్యక్రమానికి విదేశీ నేతలు హాజరుకానున్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్ ప్రధాని ఢిల్లీకి చేరుకున్నారు. అలాగే ఎన్డీఏ నేతలంతా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అయితే ఈ ప్రమాణస్వీకారానికి విపక్ష పార్టీలను ఇప్పటి వరకు ఆహ్వానించలేదు. కాంగ్రెస్‌కు కానీ.. ఇండియా కూటమి నేతలకు గానీ ఇప్పటి వరకు ఆహ్వానాలు పంపలేదన్న ఆరోపణలు వెల్లుడెత్తుతున్నాయి.*



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## టీడీపీకి జోడు పదవులు

- రామ్మోహన్ నాయుడికి కేంద్ర కేబినెట్ హొదా
- పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేంద్ర సహాయ మంత్రి పదవి
- కీలక శాఖల కోసం తెలుగుదేశం అధినేత పట్టు
- మరిన్ని మంత్రి పదవులతో పాటు స్పీకర్ పదవి దక్కే ఛాన్స్



న్యూఢిల్లీ : కేంద్రంలో కొలువుదీరబోయే ఎన్డీయే ప్రభుత్వ మంత్రివర్గంలో టీడీపీకి రెండు కేంద్ర మంత్రి పదవులు దక్కాయి. కేంద్ర మంత్రులుగా రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ల పేర్లు ఖరారయ్యాయి. రామ్మోహన్ నాయుడికి కేంద్ర కేబినెట్ హోదా, పెమ్మసాని చంద్ర శేఖర్‌కు కేంద్ర సహాయ మంత్రి పదవి ఖరారైన ట్లు ఢిల్లీ వర్గాలు వెల్లడించాయి.

కేంద్రంలో కొలువుదీరబోయే ఎన్డీయే ప్రభుత్వ మంత్రివర్గంలో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట దక్కనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ తన స్థానాల్ని డబుల్ చేసుకోగా.. ఏపీలోనూ కూటమి ద్వారా మంచి ఫలితాన్నే రాబట్టగలిగింది. ఎన్డీయే భాగస్వామి పక్షాల అధినేతలతో విడివిడిగా శుక్రవారం జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సమావేశమైన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే టీడీపీ నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఛాన్స్ లభించింది.

అయితే వీరికి కేంద్రంలో ఏ శాఖ దక్కనుందనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర అభివృఎద్ధికి ఉపయోగపడే మంత్రిత్వ శాఖలు తీసుకుంటామని టీడీపీ నేత రామ్మోహన్ నాయుడు ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పట్టణాభివృఎద్ధి, జలవనరుల శాఖ, పరిశ్రమల శాఖలను టీడీపీ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

### అంతా ఇంతే!




మన బాబుగారు గేమ్ చేంజర్ అయితే ప్రధానిగా చాన్స్ వచ్చేదేమో

## మీడియా కోహినూర్‌కు ప్రముఖుల నివాళులు



సూర్యదిన పత్రిక అధినేత నూకారావు సూర్యప్రకాశ రావు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



టీడీపీ అధినేత చంద్రబాబు దంపతులు



జనసేనా అధినేత పవన్ కల్యాన్



నారా లోకేశ్ దంపతులు



## బీజేపీ ప్రభుత్వం ఎన్నాళ్లో ఉండదు : మమతా బెనర్జీ

కోల్‌కతా.... బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మరికొన్ని గంటల్లోనే మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతోంది. దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేందుకు నరేంద్ర మోదీ రెడీ అవుతున్నారు. ఇలాంటి తరుణంలో.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీ చట్టవిరుద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని.. కొన్నిసార్లు ప్రభుత్వాలు కేవలం ఒక్క రోజు మాత్రమే ఉంటాయని కుండబద్దలు కొట్టారు. భవిష్యత్తులో ఇండియా కూటమి తప్పకుండా కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆమె జోస్యం చెప్పారు. శనివారం తృణమూల్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఎన్నికల ర్యాలీల్లో అబ్‌కీ బార్ 400 పార్ అని ప్రచారం చేసిన బీజేపీ.. కనీసం సాధారణ మెజారిటీ మార్క్‌ని (272) కూడా అందుకోలేకపోయింది. ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనంత మాత్రాన ఏమీ జరగదని అనుకోకండి. ఎందుకంటే.. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కచ్చితంగా ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అయితే.. కొన్నాళ్లు వారిని (బీజేపీని ఉద్దేశిస్తూ) అధికారంలో ఉండనివ్వండి. కొన్నిసార్లు ప్రభుత్వాలు ఒక్క రోజు మాత్రమే ఉంటాయి. ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. ప్రస్తుత ప్రభుత్వం 15 రోజుల వరకైనా ఉంటుందో ఉండదో ఎవరికి తెలుసు? అని చెప్పుకొచ్చారు. బీజేపీ అప్రజాస్వామికంగా, చట్టవిరుద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రంలో ఈ బలహీనమైన, అస్థిరమైన ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోతే.. తాను చూసి సంతోషిస్తానని పేర్కొన్నారు. దేశానికి మార్పు కావాలని, దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు.

# రామోజీకి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నివాళులు

### దేశానికే నష్టమంటూ ప్రధాని మోడీ సంతాప సందేశం




హైదరాబాద్: ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు పార్థివదేహానికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నివాళులు అర్పించారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన నిర్మలా సీతారామన్ హైదరాబాద్ లో రామోజీ ఫిల్మ్ సిటీకి చేరుకున్నారు. అక్కడ రామోజీరావు పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆమె నివాళులర్పించారు. ప్రధానిగా మరోసారి ప్రమాణం చేయనున్న నరేంద్ర మోదీ సందేశాన్ని రామోజీరావు కుటుంబ సభ్యులకు నిర్మలా సీతారామన్ చేరవేశారు. రెండు రోజుల కిందటే మోదీ ఫోన్ చేసి రామోజీరావు ఆరోగ్యంపై ఆరా తీసినట్లు తెలిపారు. కానీ అంతలోనే విషాదం చోటుచేసుకుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

రామోజీరావు మరణం తెలుగు ప్రజలతో పాటు జర్నలిజం రంగానికి తీరని లోటు అన్నారు. పలు రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సందేశాన్ని చేరడానికి తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. రామోజీరావు జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. సినిమా రంగంలోనూ నిర్మాతగా ఎన్నో సందేశాత్మక సినిమాలు తీసి తనదైన మార్క్ చూపించారని పలు రంగాల్లో రామోజీరావు సేవల్ని గుర్తుచేశారు.

రామోజీరావు ఫ్యామిలీకి మోదీ సందేశం..

రామోజీరావు మృతి తెలుగు వారికి మాత్రమే కాదు, దేశంలోని మీడియాకు, చిత్రపరిశ్రమకు తీరని లోటు అన్నారు. రామోజీరావు మరణంపై నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని నిర్మలమ్మ చెప్పారు. కుటుంబసభ్యులను కలిసి పరామర్శించాలని, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలపాలని నరేంద్ర మోదీ ఇచ్చిన సందేశాన్ని రామోజీరావు ఫ్యామిలీకి అందించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున తాను ఇక్కడికి వచ్చానని, రామోజీ కుటుంబసభ్యులను పరామర్శించాలని మోదీ తనను ఇక్కడికి పంపించారని చెప్పారు.



# అక్షర యోధుడు అస్తమయం

**● ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు అస్తమయం ● ఈనాడు గ్రూపులను స్థాపించి పత్రిక, పలు ఛానెళ్ల ప్రారంభం ● రామోజీ ఫిలిం సిటీ దేశంలోనే అతిపెద్ద ఫిలిం సిటీ ● జబర్దస్త్ కార్యక్రమం ద్వారా కళాకారులకు ప్రోత్సాహం ● పాడుతా తీయగా ప్రోగ్రాంతో చిన్న పిల్లల్లో సామాజిక స్పృహ పెంచేందుకు కృషి ● సారా వ్యతిరేక ఉద్యమానికి మద్దతు**

హైదరాబాద్... మీడియా దిగ్గజం, తెలుగురాష్ట్రాల ప్రజలకు అత్యంత సుపరిచుతులైన రామోజీరావు ఇక లేరు. ఆయన వయస్సు 87 సంవత్సరాలు. ఈ రోజు ఉదయం 4.50 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఈనాడు సంస్థ ప్రకటించింది. ఈనాడు గ్రూవు సంస్థల ఛైర్మన్ గా ఉన్న రామోజీ రావు..ఈనెల 5న గుండె సంబంధిత సమస్యలతో హైదారాబాద్ లో ఓ ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుంచి క్రిటికల్ సిచ్యుయేషన్ లో చికిత్స పొందుతున్న తెల్లవారుజామున కన్నుమూసినట్లు ఈనాడు సంస్థ అధికారిక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఫిల్మ్ సిటీలోని రామోజీ నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలిస్తున్నారు. 1936లో కృష్ణాజిల్లా పెదపారువూడి అనే చిన్నగ్రామంలో జన్మించిన రామోజీరావు...వ్యవసాయ కుటుంబానికి నుంచి వచ్చి అంచెలంచెలుగా ఎదిగారు. అన్నదాత, మార్గదర్శి, ఈనాడు పత్రికలతో ఆయన తెలుగు వారందరికీ దగ్గరయ్యారు. రామోజీ ఫిలిం సిటీ నిర్మాణంతో రామోజీరావు పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. ఈటీవీ నెట్ వర్క్, కళాంజలి, ప్రియాఫుడ్స్, డాల్ఫిన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్, ఉషాకిరణ్ మూవీస్ తో పలురంగాల్లోకి ప్రవేశించిన రామోజీ ప్రతీ చోట విజయవంతమయ్యారు. ఆయనకు ఇద్దరు కుమారులు కాగా చిన్న కుమారుడు సుమన్ 2012లో మృతి చెందారు. ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై 58 సినిమాలను నిర్మించిన రామోజీరావు , జూనియర్ ఎన్టీఆర్, కీరవాణి, తరుణ్, విజయ్ దేవరకొండ లాంటి వారికి సినిమా ఇండస్ట్రీలో తొలి అవకాశాలను అందించారు. ఆయన మృతిపై సినీ రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఐదో తేదీ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయన్ని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలు చేసిన వైద్యులు స్టంట్ వేయాలని సూచించారు. వైద్యులు చెప్పినట్టుగా స్టంట్ వేసిన తర్వాత ఆయన పరిస్థితి కాస్త క్రిటికల్ అయింది. రెండు రోజుగా తీవ్ర అస్వస్థతతో చికిత్స పొందుతున్న ఆయన ఈ ఉదయం కన్నుమూశారు. తెలుగు మీడియాను కొత్త పుంతలుతొక్కించిన రామోజీరావు చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యయాన్నే నిర్మించుకున్నారు. రైతు బిడ్డగా పుట్టిన ఆయన ఓ సామ్రాజ్యాన్నే స్థాపించుకున్నారు. ఏదైనా కొత్తగా చేయడం ఆయనకు ఉన్న అలవాటు. పది ఏళ్ల భవిష్యత్‌ను ఇవాళే ఊహించడం కూడా ఆయనకు ఉన్న మరో గొప్ప లక్షణం. అలాంటి ఆలోచనలతో పురుడుపోసుకున్నవే ఆయన సంస్థలు. ప్రియా పచ్చళ్లు మొదలుకొని నేటి ఈటీవీ భారత్ వరకు చేసిన ప్రతీదీ చాలా స్పెషల్.

తెలుగు వారందరికీ పెద్ద లోటన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు : రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీ రావు మృతి తెలుగు వారందరికీ పెద్ద లోటుగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ఈనాడు వ్యవస్థాపకులు, ఆత్మీయులు రామోజీరావు గారు పరమపదించారని తెలిసి విచారించాను. క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధతలతో అడుగుపెట్టిన ప్రతి రంగంలో వారు సృష్టించిన నూతన ఒరవడి ఆదర్శనీయమైనది. తెలుగు భాష-సంస్కృతులకు వారు చేసిన సేవ చిరస్మరణీయమైనది. తెలుగు వారి వెలుగు, మార్గదర్శి అయినా ఈనాడు పత్రిక మరియు రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటిన వారి క్రాంతదర్శనం స్ఫూర్తిదాయకమైనది. రామోజీ రావు వ్యక్తి కాదు, శక్తివంతమైన వ్యవస్థ. వ్యక్తిగా మొదలై వ్యవస్థగా ఎదిగిన వారి జీవితం నుంచి యువతరం నేర్చుకోవలసిన పాఠాలు ఎన్నో ఉన్నాయి. తెలుగు వారందరికీ గర్వకారణమైన రామోజీరావు లేని లోటు పూడ్చలేనిది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. స్వయంగా తనను తాను చెక్కుకొని ఎదిగిన దిగ్గజం రామోజీరావు మరణ వార్త తనను చాలా కలచి వేసిందన్నారు లోక్‌సత్తా వ్యవస్థాకులు జయప్రకాష్ నారాయణ. రామోజీరావు మరణం తెలుగు సమాజానికి, భారతీయ జర్నలిజానికి తీరని లోటు. రాజీలేని, స్వీయ-నిర్మిత దిగ్గజం, అతను ఎల్లప్పుడూ నిర్భయ పోరాట పటిమ, అంకితభావం, ఆవిష్కరణ, సమగ్రత, విశ్వసనీయత, రైతుల, ప్రజా సంక్షేమం కోసం నిలబడ్డారి. దాదాపు అయిదు దశాబ్దాల పాటు మీడియా ప్రపంచంలో మహా శక్తిలా ఎదిగిన ఆయన తెలుగు మాట్లాడే ప్రజల ఆధునిక చరిత్రలో అంతర్భాగంగా నిలిచారు. తెలుగు ప్రజలు ఒక ఛాంపియన్‌ను కోల్పోయారు. జర్నలిజం ఒక యోధుడిని కోల్పోయింది. నేను గొప్ప స్నేహితుడిని కోల్పోయాను. ఆయన సేవలు, జ్ఞాపకాలు చిరకాలం నిలిచే ఉంటాయి అన్నారు రామోజీరావు మృతి పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సంతాపం తెలియజేశారు. తెలుగు భాషకు ఆయన సేవలు మరువలేనివని అన్నారు. రామోజీరావు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రామోజీ రావు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

***అధికారికలాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు***

అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లినసీఎం రేవంత్ రెడ్డి అక్కడ నుండే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. రామోజీరావు అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు ఆదేశాలు జారీచేశారు.

# నేడే ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం



**● విపక్షాలకు అందని ఆహ్వానాలు ● దేశ విదేశాల నుంచి పలువురు అతిథుల హాజరు ● శ్రీలంక, మాల్దీవులు, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ అధ్యక్షుల రాక ● భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**


న్యూఢిల్లీ .. ఆదివారం మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. సాయంత్రం 7:15 నిమిషాలకు రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ద్రౌపది ముర్ము.. మోడీచే ప్రమాణం చేయించనున్నారు. అయితే ఈ ప్రమాణస్వీకారానికి విపక్ష పార్టీలను ఇప్పటి వరకు ఆహ్వానించలేదు. కాంగ్రెస్‌కు కానీ.. ఇండియా కూటమి నేతలకు గానీ ఇప్పటి వరకు ఆహ్వానాలు పంపలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం సాయంత్రం 7:15 నిమిషాలకు మోడీ.. ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి విదేశీ నేతలు హాజరుకానున్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్ ప్రధాని ఢిల్లీకి చేరుకున్నారు. అలాగే ఎన్డీఏ నేతలంతా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 8 వేల మంది అతిథులు హాజరవుతారని అంచనా. ఎన్డీయే కూటమి నేతలు, విపక్ష నేతలు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు, ఇతర రంగాల ప్రముఖులు మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నారు. శ్రీలంక, మాల్దీవులు, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ తదితర దేశాల అధినేతలు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావిస్తున్నారు. 2014లో మోదీ ప్రమాణస్వీకా రోత్సవానికి సార్క్ దేశాల అధినేతలు హాజరయ్యారు. 2019లో ప్రమాణ స్వీకార వేడుకకు బిమ్స్ టెక్ కూటమి దేశాల అధినేతలు పాల్గొన్నారు.కాగా, ఈసారి మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సెంట్రల్ విస్టా సముదాయం నిర్మాణ కార్మికులు, వందే భారత్ ప్రాజెక్టులో పనిచేసిన సిబ్బందికి, వికసిత్ భారత్ పథకాల అంబాసిడర్లకు కూడా ఆహ్వానాలు పంపినట్టు తెలుస్తోంది. అటు, రాష్ట్రపతి భవన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ వంటి పారా మిలిటరీ బలగాలు, ఎన్ఎస్ జీ కమాండోలు, స్నైపర్లు, డ్రోన్ పహారాతో భద్రత కల్పిస్తున్నారు. రాష్ట్రపతి భవన్ లోపల, బయట మూడంచెల భద్రతను అమలు చేస్తున్నారు. తనిఖీల నిమిత్తం ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. రేపు ఉదయం నుంచి రాష్ట్రపతి భవన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. తాజాగా వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి 293 స్థానాలను గెలుచుకుంది. దీంతో ముచ్చటగా మూడోసారి మోడీ.. ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇక బీజేపీకి సొంతంగా 240 సీట్లను మాత్రమే సొంతం చేసుకుంది.

# మోడీ ప్రమాణస్వీకారంలో ట్రాన్స్‌జెండర్లు, పారిశుద్ధ్య కార్మికులు



న్యూఢిల్లీ... మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆదివారం జూన్ 9 సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరుగనున్న ఈ కార్యక్రమానికి దక్షిణాసియా దేశాధినేతలు హాజరుకానున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ఆదివారం నాటి చారిత్రక ఘట్టానికి హాజరవుతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇక నేపాల్ ప్రధాని పుష్ప కమాల్ దహాల్ ప్రచండ, భూటాన్, మారిషస్ ప్రధానులకు ఆహ్వానం అందింది. ప్రముఖ వ్యాపారవేత్తలు, సినీ సెలబ్రిటీలు, రాజకీయ నేతలతో పాటు మరికొందరు విశిష్ట అతిథులు కూడా ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్నారు. శానిటేషన్ సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు, సెంట్రల్ విస్టా నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికులను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలువనున్నారు. అదే విధంగా వికసిత్ భారత్ అంబాసిడర్లను, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందినవారిని, వందేభారత్, మెట్రో రైళ్లలో పనిచేసే సిబ్బందిని ఆహ్వానించారు మోదీ. మొత్తానికి ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరుగనున్న ఈ కార్యమంలో సుమారు 8 వేల మంది పాల్గొంటారు. జూన్ 4న వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 240 సీట్లు సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆ పార్టీ నేతృత్వంలోని భాగస్వామ్యపక్షాలన్నీ కలిసి 293 స్థానాల్లో గెలుపొందారు. దీంతో మరోసారి కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరనుంది.

# ఎందుకు ఓడిపోయామో తెలియడం లేదు



అమరావతి : ఏపీలో వైసీపీ ఓటమికి గల కారణాలను తెలుసుకోవడానికి ఆ పార్టీకి చెందిన మాజీలు అన్వేషణలో పడ్డారు. ఫలితాలు వెలువడి ఐదు రోజులు కావస్తున్న జరిగిన పొరపాటును సవరించుకోవడానికైనా తమకు ఏం చేయాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. రాజమహేంద్రవరం మాజీ పార్లమెంట్ సభ్యుడు మార్గాని భరత్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూస్తే జగన్‌ను మరోసారి పెద్ద ఎత్తున ఆశీర్వదిస్తారని అనుకున్నాం . గడపగడపకు తిరిగిన సమయంలో ప్రజల ఆదరణను చూస్తే వైసీపీ కి భారీ మెజార్టి వస్తుందని భావించాం. కాని అనుహ్యంగా ఓడిపోయాం. ఏం జరిగిందో ఇంకా అంతుచిక్కడం లేదని పేర్కొన్నారు. ప్రజలకు ఏం తక్కువ చేశామని ఓడిపోయాం.జరిగిన తప్పులను సవరించుకోవడానికైనా లోపాలు అంతుపట్టడం లేదని అన్నారు. తమ సొంత వ్యాపారాలు పక్కనపెట్టి, ప్రజలకే జీవితాన్ని అంకితం అన్న విధంగా గడిచిన 5 సంవత్సరాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. సొంత పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదని, కుటుంబాలను, వ్యక్తిగత పనులను పక్కనపెట్టి, అభివృద్ధి చేయాలనే తపనతో పనిచేశామని వెల్లడించారు. ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును సానుకూలంగా తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నీట్ అవకతవకలపై విచారణ జరిపించండి




హైద్రాబాద్ : నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదిక్గా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (+4, -1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే గ్రేస్ మార్కులు ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తర్పున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేంద్రం ముందుంచారు కేటీఆర్.

## పత్రికారంగంలో మకుటంలేని మహారాజు


నెల్లూరు: ఈనాడు గ్రూవు సంస్థల అధినేత పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు గారి మరణంపై సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రామోజీరావుతో తనకు దశాబ్దాల అనుబంధం ఉందని..1991లో నెల్లూరులో పుట్టిన సారావ్యతిరేక ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉద్యమం విజయవంతం కావడాన్ని బాధ్యతగా భావించారని వెల్లడించారు. సారా వ్యతిరేక ఉద్యమ అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించిన తనను ప్రోత్సహించి రాష్ట్ర స్థాయి గుర్తింపు ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ సభ పెట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇవ్వడం, ఆ వెంటనే అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి సారాను నిషేధించడం...ఈ విషయాల్లో ఈనాడు, రామోజీరావు పాత్ర కీలకమని సోమిరెడ్డి పేర్కొన్నారు

### అక్షర యోధుడు చెరుకూరి రామోజీరావు మృతికి పలువురు ప్రముఖుల సంతాపం










# ఎక్కడికి వెళ్తారు..

● లెక్కలు తేలేవరకు ఆగాల్సిందే..!! ● ఐపీఎస్ రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులకు రెడ్ సిగ్నల్ ● డిప్యుటేషన్‌పై వెళ్లేందుకు అనుమతులకు నో

అమరావతి: ఆంధ్రప్రదేశ్లో పలువురు ఐపీఎస్ అధికారులు డిప్యుటేషన్పై వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఐపీఎస్ రూల్స్కు విరుద్ధంగా వైసీపీ రూల్స్ను అమలు చేసిన అధికారులు చాలామంది రాష్ట్రంలో ఉన్నారు. ఆ అధికారులంతా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో భయపడుతున్నట్లు తెలుస్తోంది. డెవ్యుటేషన్ కోసం అడిగిన అధికారుల దరఖాస్తులను ఏపీ ప్రభుత్వం తిరస్కరిస్తుంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఎవరైతే ఇష్టానుసారంగా వ్యవహారించిన పోలీసు అధికారులు ఉన్నారో వారంతా ఆందోళన చెందుతున్నారు. గతంలో జగన్ ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకోవడంతో పాటు ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు చేసి వారిని జైళ్లకు పంపించారు. ఏపీలో ప్రభుత్వం మారడంతో వారంతా భయాందోళనలకు గురవుతున్నట్లు తెలుస్తోంది. తప్పుచేసిన పోలీస్ అధికారులపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని కూటమి నేతలు వార్నింగ్ ఇస్తున్నారు. వారందరూ కూడా భయాందోళనలకు గురవుతున్నారు. సీఐడీ నుంచి సంజయ్, సిట్ నుంచి కొల్లి రఘురామిరెడ్డి నుంచి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ తప్పించారు. దీంతో ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అదనంగా రెండు బాధ్యతలను అప్పగించారు. వైసీపీకి సహకరించిన అధికారులకు పూర్తి స్థాయిలో చెక్ పెట్టేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు ఓ జాబితాను రెడీ చేశారు. జగన్ సహకారంతో వారంతా రెచ్చిపోయారు. ఈ అధికారులు ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడటంతో మెల్లగా జారుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎస్ సంజయ్ సెలవులను జీఏడీ రద్దు చేసింది. ప్రభుత్వం మారగానే డివ్యుటేషన్పై రెవెన్యూ ఇంటెలిజెన్స్ చీఫ్ రాజేశ్వరరెడ్డి వెళ్లారు. అయితే రాజేశ్వరరెడ్డిని జీఏడీ వెనక్కి పిలిచింది. సీఎంఓలో ఉన్న రేవు ముత్యాలరాజు, పూనం మాలకొండయ్య, భరత్ గుప్తాల బదిలీలను నిలిపివేసింది. వారికి తిరిగి సీఎస్ నీరబ్ కుమార్ పోస్టింగ్ ఇవ్వలేదు.

# అసామాన్య విజయాల రామోజీ



రామోజీరావు అస్తమయంపై టీడీపీ అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీరావు తెలుగు వెలుగు, ఆయన మృాఎతి తీరని లోటన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించారన్నారు.

## టీడీపీ అధినేత చంద్రబాబు నివాళులు

రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని భావించానని ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి పాలసీలు అందించే విషయంలో రామోజీ సూచనలు, సలహాలు తాను తీసుకునేవాడినని గుర్తుచేసుకున్నారు. రామోజీ అస్తమయంపై కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూవు సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రబాబు ప్రార్థించారు.

రామోజీ గ్రూవు సంస్థల అధినేత రామోజీరావు గారి మృాఎతి తెలుగు సమాజానికి తీరని లోటని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ప్రజా పక్షపాతి, అలుపెరుగని అక్షర యోధుడికి కన్నీటి నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన రామోజీరావు గారు అందరికీ మార్గదర్శి అని వ్యాఖ్యానించిన లోకేశ్ ప్రజాస్వామ్య పరిరక్షణకు రామోజీరావు ఉద్యమస్ఫూర్తితో పని చేశారని తెలిపారు.

రామోజీరావు మృాఎతి పట్ల తెలుగుదేశం ఎంపీ రామ్మోహన్నాయుడు దిగ్భ్రాంతి తెలియజేశారు. ప్రతి తెలుగింటితో రామోజీరావుకి అనుబంధం విడదీయలేనిదని కొనియాడారు. ప్రతి తెలుగు గడప ఒక కుటుంబ సభ్యున్ని కోల్పోయిందన్నారు. రామోజీరావు ఆత్మకి శాంతి కలగాలని కోరుకున్నారు.

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మరణంతో తెలుగుజాతి ఒక మహోన్నత దిగ్గజాన్ని కోల్పోయిందని మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పట్టుదల, దృాఎఢదీక్ష, మనో నిబ్బరంతో సామాన్య స్థితి నుంచి అసమాన్య స్థితికి ఎదిగిన ఆయన జీవితం ఒక వ్యక్తిత్వ వికాస గ్రంథం భావితరాలకు మార్గదర్శకమన్నారు. రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మాజీమంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట బగ్గు రమణమూర్తి తన కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

రామోజీరావు లేని లోటు పత్రిక రంగానికి తీరనిదని రమణమూర్తి అన్నారు. రామోజీరావు మృాఎతి యావత్ భారత దేశానికి తీరని లోటు అని కృాఎష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రామోజీ గ్రూవు సంస్థల అధినేత రామోజీరావు అస్తమయంపై మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీరావు దేశాభివృాఎద్ధికి కృాఎషి చేశారని ఆయన సమిష్ఠ శక్తికి నిదర్శనమని కొనియాడారు. రామోజీరావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి చకచక ఏర్పాట్లు

● మేధా టవర్స్ వద్ద 12న ప్రమాణ స్వీకార సభ ● గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలో సభాస్థలి ● ప్రధాని మోడీతో సహా పలువురు కేంద్ర మంత్రులకు పిలుపు ● పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్య మంత్రులు, మంత్రులు హాజరయ్యే అవకాశం ● మంత్రి వర్గ కూర్పులో లోకేష్‌కు చోటు?

విజయవాడ... తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. గన్నవరం మండలంలోని కేసరపల్లి మేధా టవర్స్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న పొట్లూరి సాంబశివరావుకు చెందిన స్థలంలో ప్రమాణ స్వీకారోత్సవానికి గ్రౌండ్ బాగు చేసే పనులు శుక్రవారం రాత్ర ప్రారంబించారు. సెక్యూరిటీ ఏర్పాట్ల విషయమై కృాఎష్ణా జిల్లా ఎస్పీ, కలెక్టర్లు వచ్చి పరిశీలించారు.

ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొదట 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేసేందుకు నిర్ణయించినప్పటికీ ఎన్డీఏ కూటమి తరవున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, అధికార పక్ష నేతగా ఎన్నిక సమావేశం వల్ల చంద్రబాబు ఢిల్లీలో ఉండాల్సి రావడంతో 12న ప్రమాణ స్వీకారం చేస్తే బాగుంటుందనే నిర్ణయానికి వచ్చారు. అదే రోజు పలువురు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.

ఇప్పటికే మంత్రి వర్గ కూర్పులో లోకేష్ ఉన్నారనేది సమాచారం. తనదేమీ లేదని, అంతా చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్లే జరుగుతుందని చెబుతున్నప్పటికీ లోకేష్ పాత్ర ప్రభుత్వంలో ఎక్కువగానే ఉంటుందని రాజకీయ మేధావులు భావిస్తున్నారు. గతంలో మంత్రిగా చేసిన అనుభం ఉండటం, పాదయాత్ర ద్వారా జనంతో ఎలా మమేకమై ముందుకు వెళ్లాలో





తెలుసుకున్నందున పాలన వ్యవహారాల్లో చురుగ్గానే ఉండే అవకాశం ఉందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీలోని ముఖ్య నాయకులు కూడా లోకేష్ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రధానమైన నాయకునిగానే గుర్తిస్తున్నారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమానికి పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్య మంత్రులు, మంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ముందుగా అనుకున్నట్లు ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద కాకుండా గన్నవరం విమానాశ్రయం వద్ద జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేశారు. విమానాశ్రంలో దిగిన వెంటనే ఎవరైనా విఐపీలు వేదిక వద్దకు చేరుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. సెక్యూరిటీ పరంగా కూడా అనువుగా ఉంటుందని పార్టీ నాయకులు భావించారు.

# దశాబ్ద కాలం గడిచినా

● విభజన సమస్యలు పెండింగ్‌లోనే ● తెలంగాణ, ఏపీ మధ్య కొలిక్కిరాని సమస్యలెన్నో ● ఇప్పటికే చంద్రబాబుకు అభినందనలు తెలిపిన రేవంత్ ● ప్రమాణ స్వీకారం తదుపరి మాట్లాడదామన్న చంద్రబాబు



అమరావతి .. ఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు మధ్య గురువారం స్నేహపూర్వక టెలిఫోనిక్ ఇంటరాక్షన్ జరిగినప్పటికీ, రెండు రాష్ట్రాల మధ్య పరిష్కరించాల్సిన అనేక దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉండటం ముఖ్యమంత్రులిద్దరికీ సవాలుగా మారడం ఖాయం. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్పై వివాదం ఈ ఏడాది మార్చిలో రెండు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించడంతో పరిష్కరించబడినప్పటికీ, ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృాఎష్ణా నదీ జలాల పంపకం ప్రారంభించడం వివాదాస్పద అంశం. ఆంధ్రప్రదేశ్లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నదీజలాల పంపిణీ వివాదాల పరిష్కారానికి ఒత్తిడి తెస్తానని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి ఈ ఏడాది 10 ఏళ్లు పూర్తయినందున, హైదరాబాద్లోని లేక్వ్యూ గెస్ట్హౌస్ వంటి దాదావు 50 భవనాలను జూన్ 2 తర్వాత ఆంధ్రప్రదేశ్కు పదేళ్లపాటు కేటాయించాలని ముఖ్యమంత్రి ఇటీవల అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో ఎక్కువ మందికి హైదరాబాద్లో శాశ్వత ఇళ్లు ఉన్నందున, రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తేంత వరకు హెర్మిటేజ్ బిల్డింగ్ కాంప్లెక్స్, లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సిబి-సిఐడి భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం కోరినట్లు సమాచారం. స్థిరపడ్డారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద పెండింగ్లో ఉన్న అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. షెడ్యూల్ 9 , షెడ్యూల్ 10 కింద సంస్థలు , కార్పొరేషన్ల మధ్య ఆస్తుల విభజన , పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. ఇది కాకుండా విద్యుత్ బకాయిల సమస్య కూడా పెండింగ్లో ఉంది. ఇంకా, పెండింగ్లో ఉన్న ఉద్యోగుల బదిలీలు , స్వదేశానికి ఆంధ్ర ప్రదేశ్తో సామరస్యంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. వీటికి తోడు లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేసింది. వివిధ వాగ్దానాలలో, ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఐదు మండలాలను తిరిగి తీసుకుంటామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

# విశాఖ మేయర్ పీఠంపై కూటమి కన్ను




● విశాఖ జిల్లాను స్వీప్ చేసిన కూటమి ● నాలుగేళ్ల దాకా నో అవిశ్వాసం ● 15 మంది కౌన్సిలర్లు కూటమికి జంప్? ● వైఎస్ఆర్సీపీ కేడర్‌ను నిర్వీర్యం చేయాలని కూటమి వ్యూహం

అమరావతి.. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే కూటమి రాష్ట్రం లోని ఇతర ముఖ్యమైన కార్పొరేషన్ లు, జిల్లా పరిషత్ లపై దృాఎష్టి సారించింది. ముఖ్యంగా కీలకమైన విశాఖపట్నం లాంటి నగరాలపై స్థానిక సంస్థల పట్టు సాధించి వైఎస్ఆర్సీపీ కేడర్ ను నిర్వీర్యం చేయాలని ప్రణాళికలు చేస్తుంది. అందులో భాగంగా మొదటగా మేయర్ పదవిపై కన్నేసింది కూటమి. ఇందుకోసం ఇప్పటికే వ్యూహం సిద్ధం చేస్తోందట కూటమి నేతలు. గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ను కైవసం చేసుకునేందుకు వైఎస్సార్సీపీ కార్పొరేటర్ల మద్దతు కోసం ఎన్డీయే నేతలు వారితో టచ్లో ఉన్నట్లు సమాచారం.

ఈ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మరోసారి గుర్తింపు తెచ్చుకుంది. అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో టీడీపీ, దాని కూటమి పార్టీలైన బీజేపీ, జేఎస్పీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇప్పుడు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ మరియు మేయర్ పదవిపై ఎన్డిఏ పార్టీ నేతలు దృాఎష్టి సారించారు. జీ వీ ఎం సీ ను ఎలా కైవసం చేసుకోవాలనే దానిపై టీడీపీ సీనియర్ నేతలు ఇప్పటికే సమాలోచనలు చేస్తున్నారు.

జివిఎంసి కౌన్సిల్లో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉండగా, వారిలో టిడిపికి 31 మంది, జనసేన పార్టీ నుండి ఐదుగురు, బిజెపి, సిపిఐ మరియు సిపిఐ (ఎం)లకు ఒక్కొక్క కార్పొరేటర్ ఉన్నారు. 59 మంది కార్పొరేటర్లతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది. ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థులంతా కూటమి నుంచి వచ్చినవారే. కూటమికి మద్దతు ఇవ్వాలని కోరుతూ పలువురు వైఎస్సార్సీపీ కార్పొరేటర్లతో ఎన్డీయే నేతలు టచ్లో ఉన్నట్లు తెలిసింది. జేఎస్పీ కి చెందిన ఒక సీనియర్ కార్పొరేటర్ మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపికి చెందిన దాదావు 15 మంది కార్పొరేటర్లు వాళ్ళ పార్టీని వీడి ఎన్డిఏలో చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కౌన్సిల్ను కైవసం చేసుకుని మేయర్ పదవిని దక్కించుకునేందుకు ఎక్కువ సంఖ్యలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యుల నుంచి మద్దతు పొందాలని ఎన్డీయే నేతలు యోచిస్తున్నారు. గత కొన్నేళ్లుగా జివిఎంసి కౌన్సిల్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతోందని టిడిపి సీనియర్ కార్పొరేటర్ ఒకరు ఆరోపించారు.

మేయర్ పదవికి నాలుగేళ్లు పూర్తయ్యే వరకు మండలిలో అవిశ్వాస తీర్మానం పెట్టలేమని వైఎస్సార్సీపీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఎన్డీఏ కార్పొరేటర్లు చెబుతున్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా హైకమాండ్ ఖచ్చితంగా జోక్యం చేసుకుని గెజిట్ను సవరించవచ్చని, ఆ దిశగా సవరిస్తామని కూడా చెవ్పున్నారు. ఆలోచన ప్రారంభం అయింది కాబట్టి ఇక ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత వ్యూహాలకు పదును పెట్టి వీలైనంత వరకు జీ వీ ఎం సీ నీ స్వాధీనం చేసుకోవాలన్న లక్ష్యంతో కూటమి నేతలు ముందుకు వెళ్తున్నారు.

## రామోజీరావు మరణం

## పత్రికా రంగానికి తీరనిలోటు : ఆర్టీసి ఇ.యు

విజయవాడ.... ఈనాడు గ్రూవు సంస్థల అధినేత రామోజీరావు గారి మరణం పత్రిక రంగానికి తీరని లోటని ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్యలు శనివారం ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. రామోజీరావు గారు మరణించడంతో అతి సామాన్య కుటుంబంలో పుట్టి తన నిరంతర శ్రమ,కృాఎషి, పట్టుదలతో,అనితర ప్రతిభతో పత్రిక రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న గొప్ప మనిషి యని ఆయన కొనియాడారు. ఈ సమాజంలో మరుగున పడిన మారుమూల ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి మహోన్నత వ్యక్తిత్వం గల మనుషులను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు,అతి సామాన్యమైన మనుషులను సైతం,తన మీడియా ద్వారా వెలుగులోకి తేవడం, మారుమూల కుగ్రామాల్లోని సమస్యలు సైతం ప్రభుత్వాలకు, బాహ్య ప్రపంచానికి చాటి చెప్పడం విజయవంతంగా నిర్వహించారని ఇది నేటి యువతరానికి ఎంతో ఆదర్శమైనది అని గుర్తు చేశారు. రామోజీరావు సేవలు మరువలేనివని, సమాజం మీద చెరగని ముద్ర వేసుకున్నారు.

రామోజీ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తూన్నట్లును, అలాగే ప్రగాఢ సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## తెలుగు మీడియాకు ఎనలేని సేవలు

### మాజీ సీఎం వైయస్ జగన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మీడియా దిగ్గజం రామోజీరావు మృాఎతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రామోజీ రావు మృాఎతి వార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. తెలుగు మీడియా రంగానికి రామోజీ రావు ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామోజీరావు అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సినీ పరిశ్రమ బాగుకోసం రామోజీ రావు తపించారు. రామోజీ మృాఎతిపై పలువురు సంతాపం ప్రకటించారు. రామోజీ మృాఎతికి గౌరవసూచకంగా ఆదివారం తెలుగు చిత్ర పరిశ్రమ బంద్కు చలనచిత్ర నిర్మాతల మండలి పిలువునిచ్చింది.

## రామోజీరావు అంత్యక్రియలకు ఏపీ తరఫున ముగ్గురు సీనియర్ అధికారులు

అమరావతి : ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం తరవున ముగ్గురు సీనియర్ అధికారులు హాజరు కానున్నారు. రేవు జరిగే అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధులుగా రజత్ భార్గవ, ఆర్పీ సిసోడియా, సాయిప్రసాద్ హాజరు కానున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరవున ఏపీ సీనియర్ అధికారులు నివాళులర్పించనున్నారు.

మరోవైవు ఈనాడు సంస్థల ఛైర్మన్ రామోజీరావుకు ఏపీ ప్రభుత్వం ఘనంగా నివాళులర్పించింది. రామోజీరావు మృాఎతికి నివాళిగా రెండు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. రేవు, ఎల్లుండి సంతాప దినాలను ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు రోజుల పాటు ఎటువంటి అధికారిక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించదు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్సిటీకి తరలించగా.. ఆయనకు నివాళులు అర్పించేందుకు పెద్ద సంఖ్యలో సినీ, రాజకీయ ప్రముఖులు తరలివస్తున్నారు.

### రామోజీరావుకు ఏపీ ప్రభుత్వం ఘన నివాళి

## రేపు, ఎల్లుండి సంతాప దినాలు

అమరావతి : ఈనాడు సంస్థల ఛైర్మన్ రామోజీరావుకు ఏపీ ప్రభుత్వం ఘనంగా నివాళులర్పించింది. రామోజీరావు మృాఎతికి నివాళిగా రెండు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. రేవు, ఎల్లుండి సంతాప దినాలను ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు రోజుల పాటు ఎటువంటి అధికారిక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించదు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్సిటీకి తరలించగా.. ఆయనకు నివాళులు అర్పించేందుకు పెద్ద సంఖ్యలో సినీ, రాజకీయ ప్రముఖులు తరలివస్తున్నారు.

### వైసీపీపై దాడులు చేస్తున్న వారిపై

## హైకోర్టులో ప్రైవేట్ కేసులు

### మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు కొడాలి నాని

అమరావతి : ఆంధ్రప్రదేశ్లో వైసీపీ శ్రేణులపై దాడులకు పాల్పడుతున్న వారిపై, అడ్డుకోలేని పోలీసులపై హైకోర్టు లో కేసు వేయనున్నామని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు కొడాలి నాని వెల్లడించారు. శనివారం కృాఎష్ణా జిల్లాలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఫలితాల అనంతరం టీడీపీ, జనసేన నాయకులు ఉద్దేశపూర్వకంగా వైసీపీ శ్రేణుల పై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అర్ధరాత్రి ఇళ్లకు వెళ్లి ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, వ్యక్తులపై దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ పార్టీని నిస్తేజం చేయడానికి దాడులకు తెగబడుతున్నారని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా దాడులకు పాల్పడుతూ గ్రామాల్లో వైసీపీ శ్రేణులు ఉండవద్దని హెచ్చరిస్తున్నారని వెల్లడించారు. అల్లరి మూకలు దాడులకు పాల్పడుతుంటే పోలీసులు ప్రేక్షకులు పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. టీడీపీ అల్లరి మూకల దాడుల వీడియోలు, సీసీ పుటేజీలు, ఫొటోలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ఎస్పీ, లోకల్ స్టేషన్లో ముందస్తుగా ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు రక్షణ కల్పించకపోగా దాడులకు పాల్పడ్డ వ్యక్తులపై కేసులు నమోదు చేయడం లేదని విమర్శించారు. వైసీపీ జిల్లా తరుపున హైకోర్టులో ప్రైవేట్ కేసులు వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.









# అక్షర దిగ్గజం రామోజీ అస్తమయం

● తెలుగు పత్రికా రంగంలో రారాజు ఈనాడు ● మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులతో తెలుగు పాఠకుల్లో చెరగని ముద్ర ● సారా వ్యతిరేక ఉద్యమానికి పూర్తిగా సహకరించిన రామోజీరావు ● తెలుగువారి రుచికి ప్రతిబింబం ప్రియా పికిల్స్ ●విశాఖ తీరాన ప్రత్యేకత సంతరించుకున్న డాల్ఫిన్ హొటల్ ● సినీ ప్రపంచంలో సైతం రామోజీరావు ప్రత్యేకత ● బుల్లితెర ద్వారా సీరియల్ రంగంలో ప్రత్యేకత రామోజీ గ్రూప్ ది ● పాడుతా తీయగా ద్వారా ఎంతోమంది పిల్లలకు ప్రోత్సాహకం ● జబర్దస్త్ ద్వారా సమాజానికి కళాకారులు అందించిన రామోజీ రావు ● రామోజీ ఫిలిం సిటీ స్థాపించి ప్రత్యేకత నిరూపించుకున్న రామోజీ రావు ● కరోనా కష్టకాలంలో సేవా కార్యక్రమాలు ● రామోజీ సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చింది



విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

సామాజిక స్పృతో సమాజానికి ఏదో చేయాలన్న సదుద్దేశంతో ఈనాడు పత్రిక స్థాపించి తెలుగు పాఠకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు చెరుకూరి రామోజీరావు. సమాజంలో నెలకొన్న అసమానతలను రూపు మాపడానికి, ప్రయత్నిండంలో భాగంగా రామోజీరావు చైతన్య స్ఫూర్తిని నింపేందుకు ఉషా కిరణ్ మూవీస్ స్థాపించి సందేశాత్మక సినిమాలు తీసి ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పిల్లల్లో సామాజిక స్పృహను వెలికి తీసేందుకు ఈటీవీలో పాడుతా తీయగా ప్రోగ్రాం, కళాకారులను ప్రోత్సహించేందుకు జబర్దస్త్ ప్రోగ్రాం, దేశంలోనే మరొకడు లేని విధంగా రామోజీ ఫిలిం సిటీని నిర్మించి హైదరాబాద్ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటి చెప్పారు. తెలుగువారి రుచులు ప్రియా పికిల్స్ అన్న విధంగా ప్రపంచవ్యాప్తం చేశారు. మార్గదర్శి చిట్ ఫండ్‌ను స్థాపించి మధ్యతరగతి వారు ఆర్థిక పరిపుష్టి చెందేందుకు సహకారం అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు కేంద్రంగా సాగిన సారా వ్యతిరేక ఉద్యమానకి రామోజీరావు పూర్తిగా మద్దతు ఇచ్చారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ ఆయన నైజం. కష్టపడే వారిని ప్రోత్సహిస్తూ ఆదుకునే నేపథ్యం ఆయనది. చెరుకూరి రామోజీరావు 1936 నవంబరు 16న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలోని గుడివాడలో జన్మించారు. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు అస్తమించారు. కృష్ణా జిల్లాకు చెందిన రామయ్య అన్న తన పేరు నచ్చక ప్రాథమిక పాఠశాలలో చేరేప్పుడే స్వంతంగా రామోజీ రావు అన్న పేరును సృష్టించుకుని, తానే పెట్టుకున్నాడు. ఆ పేరే జీవితాంతమూ కొనసాగుతోంది. రామోజీరావు 1947లో గుడివాడలో పురపాలకోన్నత పాఠశాలలో 8వ తరగతిలో చేరాడు. 1957లో ఆరవ ఫారం అక్కడే పూర్తిచేసుకుని, గుడివాడ కళాశాలలో ఇంటర్, బీఎస్సీ చదివాడు.

1961 ఆగస్టు 19న రామోజీరావుకు, పెనమలూరుకు చెందిన తాతినేని వెంకట సుబ్బయ్య, వాణీదేవిల రెండవ కుమార్తె రమాదేవితో వివాహం జరిగింది. రమాదేవి అసలు పేరు రమణమ్మ కాగా పెద్దలు పెట్టిన పేరు నచ్చక అలా మార్చుకుంది. రామోజీరావుతో భార్య వైపు బంధువుల్లో చిన్న బావమరిది తాతినేని వెంకట కృష్ణారావు మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థలో డైరెక్టరుగా, తోడల్లుడు ముసునూరు అప్పారావు ఈనాడు, డాల్ఫిన్స్ హోటల్స్ మాజీ ఎండీగా కలసి పనిచేశారు. రామోజీరావు తనకు పరిచయస్తుడు, అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో పనిచేసేవాడైన తహశిల రామచంద్రరావు ప్రోత్సాహంతో అడ్వర్టైజింగ్ రంగంపై ఆసక్తితో ఆ రంగాన్ని గురించి నేర్చుకోవాలని ఆశించాడు. అందుకోసం చదువు పూర్తయ్యాకా ఢిల్లీలో ఒక అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో ఆర్టిస్టుగా ఉద్యోగంలో చేరాడు. మూడు సంవత్సరాల పాటు ఆ రంగంలో పనిచేసి 1962లో హైదరాబాద్ తిరిగివచ్చాడు. రామోజీ గ్రూపు ఆధీనంలో ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ ఉంది. 2016లో భారత ప్రభుత్వం అతనిని దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్‌తో సత్కరించింది. సీనియర్ పాత్రికేయుడైన ఏ.బి.కె. ప్రసాద్ ఈనాడుకు ప్రారంభ సంపాదకుడుగా నియమించారు రామోజీరావు. ఆయన నిర్వహణలోను, ఆ తరువాత కూడా, ఈనాడు బాగా అభివృద్ధి సాధించింది. 1975 డిసెంబర్ 17న హైదరాబాదులో రెండవ ప్రచురణ కేంద్రం మొదలైంది. అలా విస్తరిస్తూ 2005 అక్టోబర్ 9 నాటికి, రాష్ట్రంలోను, రాష్ట్రం బయటా మొత్తం 23 కేంద్రాల నుండి ప్రచురితమౌతూ, అత్యధిక ప్రచురణ, ఆదరణ కల భారతీయ భాషా పత్రికలలో మూడవ స్థానానికి చేరింది. సమర్థులైన సంపాదక సిబ్బంది, పటిష్ఠమైన సమాచార సేకరణ వ్యవస్థ, ఆధునిక సాంకేతిక అభివృద్ధిని సమర్థంగా వాడుకోవడం మొదలైనవి ఈనాడు అభివృద్ధికి ముఖ్యమైన తెరవెనుక కారణాలు కాగా, స్థానిక వార్తలకు ప్రాధాన్యతనివ్వడం, క్రమం తప్పకుండా ప్రతిరోజు కనిపించే కార్టూన్లు, పేజీలో వార్తల అమరిక, మొదలైనవి పాఠకులకు కనిపించే కారణాలు. పరిశోధనాత్మక వార్తలకు ఈనాడు పేరెన్నికగన్నది. 1978, 1983 మధ్య కాలంలో ఎన్నో సంచలనాత్మక పరిశోధనలతో అలజడి సృష్టించింది, ఈనాడు. సిమెంటు కుంభకోణం, టిటిడిలో మిరాశీదార్ల అక్రమాలు, భూకబ్జాలు మొదలైన వాటినెన్నిటినో వెలుగులోకి తెచ్చింది ఈనాడు. 1983లో తెలుగు దేశం పార్టీ అధినేత రామారావు అధికారంలోకి రావడంలో ఈనాడు ముఖ్య పాత్ర పోషించింది. రామారావు పర్యటనలకు, ప్రకటనలకు విస్తృత ప్రచారం కల్పించింది. 1993, 1994లలో జరిగిన మద్యనిషేధ ఉద్యమంలో మహిళల పక్షాన నిలిచి పోరాటం చేసింది. ఆ సమయంలో ఉద్యమం కొరకు ఒక పేజిని ప్రత్యేకించింది, ఈనాడు. గుజరాత్ భూకంపం, హిందూ మహాసముద్ర సునామి వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ఈనాడు తన వంతుగా సహాయం చేసింది. 1989 జనవరి 26న గ్రామీణ వార్తల కొరకు మినీ ఎడిషన్లని ప్రారంభించింది. గ్రామీణ స్థాయిలో విలేకరుల వ్యవస్థని ప్రారంభించిన తొలి పత్రికగా పేరుపొందిండి. తన రాష్ట్రం, తన జిల్లా వార్తల వరకే పరిమితమైన తెలుగు పాఠకులు తన గ్రామంలో జరిగిన వార్తలను కూడా పత్రికలలో చదవడం మొదలు పెట్టారు. ఈ సంప్రదాయాన్ని మిగిలిన పత్రికలూ అనుసరించాయి.ఆదివారం అనుబంధాన్ని 28 ఫిబ్రవరి 1988 నుండి వారపత్రిక రూపంలో ప్రచురించటంతో బాగా ప్రాచుర్యం పొంది మిగతా దినపత్రికలు కూడా ఆ పద్ధతినే అవలంబించాయి. 1992 సెప్టెంబరు 24న మహిళల కోసం ప్రత్యేకంగా వసుంధర పేజీని ప్రారంభించింది. 1994 ఏప్రిల్ 15 న ఉద్యోగావకాశాల కథనాలతో ప్రతిభ శీర్షికను ప్రారంభించింది. 1985 ఆగష్టు నుండి రైతేరాజు శీర్షికతో రైతాంగానికి సంబంధించిన సమాచారం అందించింది. ఈనాడులో 2010 తరువాత ఆదివారము అనుబంధంలో రాశి ఫలాలు చేర్చారు. రామోజీ రావు మీడియా ప్రపంచంలో పరిచయం అక్కర్లేని పేరు. భారతదేశపు 'రూపర్ట్ మర్డోక్'గా పేరుగాంచిన చెరుకూరి రామోజీరావు(87) వ్యాపారవేత్తగా, మీడియా బారన్‌గా ప్రసిద్ధి చెందారు. అయితే తాజాగా రామోజీ మృతి చెందిన నేపథ్యంలో ఆయనకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. 1936 నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలోని ఓ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రామోజీ రావు అంచెలంచెలుగా ఎదిగారు. తన చదువు పూర్తయ్యాక పూర్తిగా రైతులపై ఆధారపడిన పత్రికను ప్రచురించాలని రామోజీ నిర్ణయించుకుని విశాఖపట్నం నుంచి ఈ పత్రిక ప్రచురణను ప్రారంభించారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని రైతులకు అందించేది. అప్పట్లో ఈ పత్రిక బాగా ప్రాచుర్యం పొందింది. ఆ తర్వాత పత్రిక నుంచి వచ్చిన విపరీతమైన ఆదరణ తర్వాత రామోజీ సినిమా నిర్మాణం వైపు మళ్లారు. 1983లో ఉషాకిర ణ్ మూవీస్ ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించారు. దీని ఆధ్వర్యంలో అనేక తెలుగు చిత్రాలను నిర్మించారు. ఈ బ్యానర్‌లో తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, బెంగాలీ సహా 80కి పైగా విభిన్న భాషల్లో సినిమాలు నిర్మించారు. రామోజీ ఫిల్మ్ సిటీ ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్మ్ స్టూడియో కాంప్లెక్స్గా పరిగణించబడుతుంది. ఇది తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ స్టూడియో 2000 ఎకరాల కంటే ఎక్కువ (8.2 చదరపు కిలోమీటర్లు) విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ స్టూడియోలో 50 షూటింగ్ అంతస్తులు ఉన్నాయి. ఈ స్టూడియో 1996లో ప్రారంభమైంది. ఇక్కడ ఏకకాలంలో 15 నుంచి 25 చిత్రాలను చిత్రీకరించవచ్చు. సినిమా ప్రీ ప్రొడక్షన్ నుంచి పోస్ట్ ప్రొడక్షన్ వరకు అన్ని సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. సినిమాలే కాకుండా, ఇది గొప్ప పర్యాటక ప్రదేశం. ప్రతి ఏటా దేశం, ప్రపంచం నలుమూలల నుంచి 10 లక్షల మందికి పైగా పర్యాటకులు వస్తారు. భారతదేశంలో ప్రాంతీయ ఛానెళ్లను ప్రారంభించిన మొదటి వ్యక్తి రామోజీ. నేడు దేశంలోని దాదాపు ప్రతి రాష్ట్రంలో వార్తలను ప్రసారం చేస్తున్నారు. ఈనాడు, ఈటీవీ, ఈటీవీ భారత్ మొబైల్ అప్లికేషన్ సహా తెలుగు టెలివిజన్ పరిశ్రమలో ఈటీవీ మంచి నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. దీంతోపాటు జర్నలిజం స్కూల్ కేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రత్యేక స్థానాన్ని రామోజీ సంపాదించుకున్నారు. ఆయన కృషికి మీడియా, జర్నలిజం ప్రపంచానికి ఆయన చేసిన విశేష కృషికి గాను 2016లో ఆయనకు భారతదేశపు రెండో అత్యున్నత పౌర పురస్కారం కూడా లభించింది. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పద్మవిభూషణ్‌తో సత్కరించారు. దీనికి ముందు 1985లో ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ చలనచిత్ర పురస్కారం (తెలుగు), 1998లో ఫిల్మ్‌ఫేర్ ప్రత్యేక అవార్డు, 2000లో ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ చలనచిత్ర పురస్కారం (తెలుగు), జాతీయ చలనచిత్ర పురస్కారం (నిర్మాత), 2004లో ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు లభించాయి.సేవా కార్యక్రమాలతో పాటు కరోనా కష్టకాలంలో రామోజీరావు సంస్థల తరఫున సమాజానికి ఎన్నో సేవలు అందించారు. కరోనా మహమ్మారి సమయంలో 2020లో కష్ట సమయంలో రామోజీ రావు కోవిడ్ రిలీఫ్ కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల రిలీఫ్ ఫండ్‌కు రూ. 10 కోట్లు విరాళంగా ఇచ్చారు. అంతే కాకుండా వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల పునరావాసం అనేక పనులు చేయించారు. దీంతోపాటు అనేక పనుల కోసం విరాళాలు అందించారు. రామోజీరావు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపథ్యంగా ఉండే వ్యక్తి. రామోజీ చాలా వరకు తెల్లటి హాఫ్ స్లీవ్ షర్ట్, తెల్లటి ప్యాంటు, తెల్లటి షూ వేసుకుంటారు. ఏదైనా పార్టీలు మినహా దాదాపు ఎక్కువగా వీటినే ధరిస్తారు. దాదాపు 12 టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రిక యజమాని అయిన రామోజీ రావు మొదటి చూపులో చాలా మామూలుగా కనిపిస్తారు. రామోజీరావు 1962 అక్టోబరులో హైదరాబాద్‌లో మార్గదర్శి చిట్ ఫండ్ ప్రారంభించాడు. ఇది అతని జీవితంలో తొలి వ్యాపారం. 1965లో కిరణ్ యాడ్స్ అన్న అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ ప్రారంభించాడు. 1967 – 1969 మధ్యకాలంలో ఖమ్మం ప్రాంతంలో వసుంధర ఫెర్టిలైజర్స్ పేరిట ఎరువుల వ్యాపారాన్ని సాగించాడు. 1969లో రామోజీరావు ప్రారంభించిన మొట్టమొదటి పత్రికగా వ్యవసాయ సమాచారంతో సాగే అన్నదాత ప్రారంభించాడు. 1970లో ఇమేజెస్ అవుట్‌డోర్ అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ ప్రారంభించాడు. దీని బాధ్యతలు అతని భార్య రమాదేవి చూసుకోసాగింది. 1971 లో విశాఖపట్నంలో డాల్ఫిన్ హోటల్స్ ప్రారంభించాలని రామోజీరావు 1970లో నిర్ణయించుకుని నిర్మాణ ప్రయత్నాలు ప్రారంభించాడు.రామోజీ గ్రూపు క్రింద ఉన్న సంస్థలలో మార్గదర్శి చిట్ ఫండ్స్, ఈనాడు వార్తాపత్రిక, ఈటీవి, ప్రియా ఫుడ్స్, ఉషాకిరణ్ మూవీస్, రామోజీ ఫిల్మ్ సిటీ, కళాంజలి షోరూములు ప్రారంభించి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత చెరుకూరి రామోజీరావు ది అని చెప్పక తప్పదు.

# అమరావతికి మరిన్ని హంగులు ఖాయం

● గత ఐదేళ్లుగా అమరావతిని ధ్వంసం చేసిన వైసిపి సర్కారు ● కేవలం కక్ష సాధింపు ధోరణితోనే అమరావతిపై నిర్లక్ష్యం ● రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని నిలపిన గొప్పపాలకుడు జగన్ ● కొత్త ప్రభుత్వం రాకతో 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు ఆనందం ● మరింత వేగవంతంగా రాజధాని నిర్మాణం కచ్చితం ● ఎక్కువ నిధులతో సహకరించనున్న కేంద్ర ప్రభుత్వం



కనుమ ఎల్లారెడ్డి,
93915 23027

ఏనాల్లాకెన్నాళ్లకు అన్నట్లుగా అమరావతి కి మంచి ఊపు వచ్చినట్లు అయింది. గత ఐదు సంవత్సరాల కాలం నుంచి నిర్వీర్యమై, పిచ్చి మొక్కలతో నిండి ఉన్న ప్రాంతం నేడు జనం తో కళకళ లాడుతోంది. 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు ఆనందంతో చిందులు వేస్తున్నారు. అమరావతిని రాజధానిగా ఒప్పుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం కక్ష సాధింపు ధోరణితోనే అమరావతిని నిర్లక్ష్యం చేశారు. ఓటమికి ఇది కూడ ఓ ప్రధాన కారణం. జగన్ అమరావతిని అభివృద్ధి పరచి ఉంటే ఫలితం మరోలా ఉండేది. మూడు రాజధానులు అని ఊదరగొట్టి ఏమి చేసింది లేదు. రాజధాని లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ నిలబడటం, కొందరు మీ రాష్టానికి రాజధాని ఏది అన్నప్పుడు మనసు చివుక్కు మంటుంది. 2014 లో తెలుగు దేశం అధికారం లోకి వచ్చాక, ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉన్నాముందు చూపుతో చంద్రబాబు నాయుడు గారు అమరావతిని ప్రకటించారు. అమరావతి ఓ రూపు రావడానికి సమయం పట్ట వచ్చుని తెలిసే ఆయన తలంచారు. అప్పటికి అక్కడ కొన్ని కట్టడాలు, హై కోర్టు ఏర్పాటు అయ్యాయి. దురదృష్టం కొద్ది 2019 లో చంద్రబాబు నాయుడు గారు ఓటమి చెందడం, వచ్చిన జగన్మోహన్ రెడ్డి గారు ఆ దిశలో చర్యలు తీసుకుపోలేదు. మూడు రాజధానులు అంటూ తీవ్ర జాప్యం చేశారు. అసలు మూడు రాజధానులు అవసరమే లేదు. అమరావతిని వృద్ధి చేసి ఉంటే ఈ పాటికి ఓ సుందర నగరమై ఉండేది. కాల యాపన చేయడం, ఎటువంటి పనులకు పూనుకోకు పోవడం, భూములు ఇచ్చిన రైతులు ఉద్యమాలు చేయడం, వారిని నానా బాధలకు గురి చేయడం తెలిసిందే. ఇప్పుడు అక్కడ రైతులలో ఆనందం వెల్లి విరుస్తోంది. ఇప్పుడు అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అమరావతి లోనే ప్రమాణ స్వీకారం చేయ నుండటం తోమళ్ళీ మంచి రోజులు వచ్చాయి అని సంబరపడిపోతున్నారు. నిజమే అమరావతి ఓ వినూత్న నగరంగా రూపు దాలుస్తుంది. ఎన్నో పరిశ్రమలు అక్కడికి రావొచ్చు. ఎలాగు యన్. డి. ఏ లో తెలుగు దేశం భాగస్వామి గా ఉంది కనుక నిధుల కొరత ఉండకపోవచ్చు. ప్రధాన ప్రతి పక్షం జనసేన పూర్తిగా సహకరిస్తుంది. వై. ఎస్, ఆర్. సి. పి కూడ మద్దతు ఇచ్చి, మూడు రాజధానులకు విముఖం అని అమరావతి నిర్మాణంలో పాలు పంచుకోవాలి. మద్దతు ఇవ్వక పోతే మాత్రం వాళ్ళకు ఉనికి ఉండదు. ఇక్కడ రాకకీయాలు పనికి రావు. ఒక వేళ వాళ్ళు మద్దతు ఇవ్వక పోయినా, సహకరించక పోయినా వచ్చే నష్టమేమి లేదు. ఇప్పుడు పదకొండు అయినా వచ్చాయి. మలి ఎన్నికలలో అవి కూడ రావు. నిబద్ధత, చిత్తశుద్ధి తో అధికార పక్షానికి సహకరిస్తే ప్రజలు హర్షిస్తారు. లేకపోతే నవ్వుల పాలు కావడం ఖాయం.

అమరావతి ఆంధ్రుల కల అది సాకారమైయే రోజు వచ్చింది. దీనికి ప్రధాన కారణం అక్కడి రైతులు మొక్కవోని దీక్షతో పోరాటాలు, త్యాగాలు చేసి నిబ్బరంగా నిలిచారు. ఇక ఏ శక్తి అమరావతిని ఆపలేదు,

అడ్డుకోలేదు. భారతదేశం లో అమరావతి ని చూడటానికి పర్యాటకులు కూడ వచ్చే అవకాశం ఉంది. దీని వల్ల రాబడి కూడ పెరగవచ్చు. సంపద ఎలా సృష్టించాలో మన చంద్రబాబు నాయుడు గారికి బాగా తెలుసు. అందుకనే పరిపాలన చూస్తూనే అక్కడ వేగంగా నిర్మాణాలు జరగాలి. కొంగ్రొత్త అబ్బుర పరిచే కట్టడాలతో అపురూప నిర్మాణ శైలితో అమరావతి కి అన్ని హంగులు అద్ది 'న భూతో న భవిష్యత్ ' అనే విధంగా నిలుస్తుందని, మన మంతా అమరావతికి జై కొడుతూ ప్రభుత్వానికి పూర్తిగా సహకరిద్దాం. జై అమరావతి.. జై జై అమరావతి.

# భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

లిడాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఏఐ నైపుణ్యం లేక పోతే కొత్త ఉద్యోగాలు రావు. ఉన్న ఉద్యోగాలకు భద్రత లేదు– కుటుబ జీవితంలో,సమాజంలో అశాంతి.కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్) షార్ట్ ఫామ్‌లో(ఏఐ )లో నైపుణ్యం లేకపోవటంతో ఎంతో మంది సాఫ్ట్ వేర్ నిపుణులు తమ ఉద్యోగాలను కోల్పోతున్నారు.తమ ఉద్యోగులకు అధిక వేతనాలు,రవాణ,ఇతర లగ్జరీ సదుపాయాలను ఇచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలు ఆ సాంప్రదాయానికి స్వస్తి చెప్పి తమ సంస్థ ఖర్చులను తగ్గించు కోవాలని ఉబలాటపడుతున్నాయి. అందుకే సాఫ్ట్ వేర్ కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను పెద్ద సంఖ్యలో తగ్గింతుకుని,ఆవిధంగా పొదుపు చేసిన మిగులు నిధులను కంపెనీ అభివృద్ధి ప్రాజెక్టులలో పెట్టుబడులు పెడుతున్నారు.ఈ 'లే ఆఫ్' ల బారిన పడుతున్న వారిలో అధిక శాతం జావా, డాట్ నెట్, సీ, సీం౦ ..మొదలైన సంప్రదాయ సాఫ్ట్ వేరు కోర్సులు చేసినవారే అధికం." కొత్తకు వింత పాతకు రోత" అన్నట్లు ఒకప్పుడు ఐటీ రంగంలో ఈ కోర్సులలో వేలాది రూపాయిలు వెచ్చించి కఠోర శిక్షణ పొంది ఐటీ ఉద్యోగులుగా దేశ,విదేశాలో ఒక వెలుగు వెలిగిన ఉద్యోగులు ఇలా ఎన్ని ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ లో అనుభవం సంపాదించుకున్నా ఏఐ రాకతో పాత కోర్సులకు విలువ తగ్గింది.ఏఐ నైపుణ్యాలు లేని వారిని ప్రస్తుత సమాజ అవసరాలకు తగిన వారిగా ఐటీ కంపెనీలు గుర్తించటం లేదు. దానితో పాత ఐటీ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉద్వాసనకు గురవుతున్నారు. వీరికి ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్( ఏఐ)లో నైపుణ్యం సాధించటం తప్పనిసరి అయింది. ఈ ఏఐ నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగ అవకాశాలు కోల్పోక తప్పదు. ఈ పోటీ ప్రపంచంలో తమ ఉద్యోగాలు నిలుపుకోవాలంటే ఏఐ లో కూడా వివి దశల్లో వచ్చే లేటెస్ట్ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు ఆకళింపు చేసుకోవాలి. ఇది ఒక నాటితో ముగిసేది కాదు. ఇది ఒక నిరంతర ప్రక్రియ. అధునిక నైపుణ్యాలు లేని వారిని ప్రపంచ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో తమ ఉద్యోగాలు కోల్పోతున్నారు.మన దేశంలో కూడా వేల సంఖ్యలో ఐటీ ఉద్యోగులకు ఈ కంపెనీలు ఉద్వాసన చెబుతున్నాయి. తమ కంపెనీల్లో కొత్త ప్రాజెక్టులు చేపట్టడం లేదంటూ ఆఫీసు గేట్లకు నో వేకెన్సీ బోర్డులు తగిలిస్తున్నాయి.ఉన్న ప్రాజెక్టుల లోని సిబ్బందిని కూడా పనితీరు సరిగ్గా లేదు అంటూ ఏదో మిషతో సైలెంట్ లే ఆఫ్ లు చేపడుతున్నాయి.మనదేశంలో గత మూడు నెలల్లో 10,000 మంది ఉద్యోగాలు కోల్పోగా ఒక్క హైదరాబాద్ లోనే 4500 మంది ఉద్యోగాలు పోగొట్టుకున్నారనీ ఐటీ ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఐటీ రంగంలో ఉద్యోగ భద్రత లేదు. ఈ రంగంలో ఏఐ వినియోగం గణనీయంగా పెరిగింది. ఇప్పుడు మనుషులు తమ మేధతో చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ కాస్టును తగ్గించుకోవడంతో భాగంగా ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో తొలగిస్తున్నాయి. ప్రస్తుతం వందల సంఖ్యలో ఏఐ టూల్స్ అందుబాటులో ఉన్నాయి అప్లికేషన్ వినియోగానికి నెలకు ఏడాదికి కొంచెం చెల్లించి ఏఐ టూల్స్ ను ఎవరైనా ఏ సాఫ్ట్ వేర్ కంపెనీ అయినా వినియోగించుకోవచ్చు .ఏడాదిన్నర క్రితం వచ్చిన చాట్ జీపీటీతో ఏఐ వినియోగం తారస్థాయికి చేరింది. ఇమేజ్, కోడ్,టూల్ డిజైనింగ్, వీడియో, స్పీచ్, 3డీ,రీసెర్చ్ అండ్ డెవలప్ మెంటుకు సంబంధించిన పనులు చేసే ఏఐ టూల్స్ పదుల సంఖ్యలో అందుబాటులో వచ్చాయి.దానితో మొన్నటి దాక చిన్న వయసులో అధిక వేతనలతో సమాజంలో లగ్జరీగా బ్రతికిన ఐటీ ఉద్యోగులకు ఇప్పుడు గడ్డు కాలం దాపురించింది.వారి అభద్రతా భావం,నిరాశ,నిస్పృహలు పెరిగాయి. ఈ ఐటీ కంపెనీలకు లాభాలు తప్ప ఉద్యోగుల పట్ల కనికరం ఉండదు. యంత్రాల్లా పని చేయాలి. అందుకే మొన్న ఐటీ కంపెనీ సంస్థల యజమాని నారాయణ మూర్తి గారు. ఐటీ ఉద్యోగుల పని గంటలు పెంచాలి. 8 గంటల పని విధానంతో దేశం అభివృద్ధి జరగదు అంటూ హితవు చెప్పాడు.ప్రస్తుతం వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్న ఐటీ నిపుణుల పని భారం విపరీతంగా పెరిగింది. ఈ ఐటీకంపెనీలు తక్కువ సిబ్బందితో పని గంటలు పెంచి వారి రక్తం తాగుతున్నాయి.విశ్రాంతి లేక శారీరక కదలికలు లేక గంటల తరబడి కంప్యూటర్ తెరను చూస్తూ పని చేయవలసి రావటంతో చూపు మందగిస్తుంది. టార్గెట్ సకాలంలో రీచ్ కావలన్న ఆతృత పెరిగి పోతుంది. దానితో చిన్న వయసులోనే బీపీ,షుగర్, హైపర్ షెన్షన్,స్థూలకాయం పెరుగుతుంది. కుటుంబానికి ఇచ్చే సమయం తగ్గిపోతుంది.భార్యా,భర్తలు ఈ ఐటీ రంగంలో ఉంటే వారి జీవితం మరీ దుర్భరం.కుటుంబ జీవితం గడిపే సమయం




లేక పోవటం,కేరీర్ అభివృద్ధి కోసం సకాలంలో పిల్లను కనే వయసును వాయిదా వేసుకోవటం. పిల్లల కలిగినా వారిని పెంచటంలో, సంరక్షణలో ఇబ్బందులు, విపరీతమైన పనితో అలసట, అసహనంతో దంపతుల మధ్య కలహాలు,చివరకు విడా కుల కు, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. వీటికి సమాజం పరిష్కారం కనుగొనాల్సి ఉంది.

ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలకు చెందిన మానవాళి పలు కారణాలతో ఆకలిచావుల అంచున నిలబడి జీవచ్ఛవాల్లా ఆపన్నహస్తం కోసం ఊపిరిని బిగబట్టి నిస్సహాయంగా ఎదురు చూస్తుండడం చూస్తున్నాం. వాతావరణ ప్రతికూల మార్పులతో వడగాలులు, ప్రకృా ఎతి విపత్తులు, అంతర్గత యుద్ధాలు, దేశాల మధ్య భీకర యుద్ధాలు, వరదలు, అకాల వర్షాలు లాంటి కారణాలతో ప్రపంచవ్యాప్తంగా దాదావు 30 కోట్ల అభాగ్యులు బుక్కెడు బువ్వ దొరక్క అస్థిపంజర దేహాలతో మానవీయ చేయూత కోసం కళ్లల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నట్లు ఐరాస నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 114 మిలియన్ల ప్రజలు యుద్ధాలతో, 90 శాతం శరణార్థులు, 1 శాతం ప్రజలు పలు హింసాత్మక

## మానవీయ సంక్షోభాల్లో పేద దేశాలు

ఘటనలతో మానవీయ సంక్షోభాల్లో ఇరుక్కున్నాయి. సూడాన్, సౌత్ సూడాన్, సోమాలియా, సిరియా, ఇథియోపియా, అంగోల, కాంగో, పాలస్తీనా ప్రాంతం, అఫ్ఘానిస్తాన్, ఛాడ్, మయన్మార్, నైగర్, నైజీరియా, వెనిజులా, సెంట్రల్ అమెరికా, ఇరాక్, యెమెన్, హైతీ లాంటి పలు దేశాలు ఆకలి కోరల్లో చిక్కి మానవీయ చేయూత కోసం ఎదురు చూడడం అమానవీయంగా తోస్తున్నది. ఆహారం, సురక్షిత నీరు, గూడు, గుడ్డలు, ఔషధాలు, నిత్యవసరాల కొరతతో ఈ అభాగ్య దేశాల ప్రజలు సతమతం అవుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయిల్–హమాస్, రష్యా–ఉకయిన్ యుద్ధాలతో లక్షల మంది పౌరులు, చిన్నారులు ఇండ్లు విడిచి వలసలు వెళ్లడం, శరనార్థులుగా పొరుగు పేద దేశాలు చేరడంతో మానవీయ సంక్షోభాలు నెలకొంటున్నాయి. 2023లో మియన్మార్లో 5 లక్షలు సూడాన్లో నెలకొన్న అంతర్గత మిలటరీ పోరుతో 8 మిలియన్ల అభాగ్యులు శరనార్థులుగా ఇతర దేశాల పంచన చేరుతున్నారు. అఫ్ఘానిస్థాన్లో 10 మిలియన్లు, యెమెన్లో 80 శాతం జనాభా (తీవ్ర ఆహార అభద్రతలో17.6 మిలియన్లు) తీవ్రమైన ఆకలిచావుల కోరల్లో విలవిల్లాడుతున్నాయి. నైజీరియాలో 98 శాతం మహిళలకు కనీస ప్రసవ వసతులు కొరతతో పాటు హింసాత్మక ఘటనలతో అకాల మరణాల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆహార కార్యక్రమ వివరాల ప్రకారం 2021లో కోవిడ్ విపత్తు సమయంలో బిలియనీర్లు రోజుకు 5.2 బిలియన్ డాలర్ల సంపదను పొందగా, అదే సమయంలో రోజుకు 24,000 మంది అభాగ్యులు ఆకలి కారణంగా తుది శ్వాస విడిచారని తెలుస్తున్నది. ఐరాస అంచనాల ప్రకారం ప్రతి ఏట 9 మిలియన్ల ప్రజలు, అందులో దాదావు 2.5 బిలియన్ల ఐదేళ్ల లోపు పిల్లలు పోషకాహారం దొరక్క చనిపోతున్నట్లు తెలుస్తున్నది. 2023లో ప్రపంచ దేశాలు మిలటరీ బలోపేతానికి 2,400 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు ఐరాస తెలియజేస్తున్నది. ఐరాసకు చెందిన ఆఫీస్ ఫర్ కొఆర్డినేషన్ ఆఫ్ హుమానిటేరియన్ అఫేర్స్ (ఓసిహెచ్ఏ) వివరాల ప్రకారం మానవీయ సంక్షోభాలకు చేయూతను ఇవ్వడానికి 57 బిలియన్ డాలర్లు (మిలటరీ ఖర్చులో 2.4 శాతం) సేకరించాలని లక్ష్యం పెట్టుకోగా కేవలం 20 బిలియన్ డాలర్లు (మిలటరీ ఖర్చులో 0.8 శాతం) మాత్రమే సేకరించగలిగింది. ఈ సేకరణలో యూఎస్ మాత్రమే దాదావు 33 శాతం నిధులు (900 బిలియన్ డాలర్ల యూఎస్ మిలటరీ ఖర్చులో 2.2 శాతం) కల్పించడం విశేషం. 2024లో ఓసిహెచ్ఏతో సహా 1,900 ఎన్జిఓలు 46 బిలియన్ డాలర్లు మాత్రమే సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఏట బిలియనీర్ల సంపాదనలు అనేక రెట్లు పెరుగుతున్నప్పటికీ దాతృాఎత్వ గుణం పలుచబడుతూ ఆకలి చావుల డిజిటల్ ప్రపంచం సాక్షాత్కరిస్తున్నది. 2024లో నిధుల కొరతతో మానవీయ సంక్షోభంలో మగ్గుతున్న 300 మిలియన్ల అభాగ్యుల్లో కేవలం 180 మిలియన్ల (75 దేశాల) ప్రజలకు మాత్రమే సహాయం చేయడానికి ప్రణాళికలు వేస్తున్నారు. 2023లో 128 మిలియన్ల ప్రజలకు మానవీయ సేవలు అందించడంలో సఫలం అయ్యారు. మానవీయ సంక్షోభాల్లో కూరుకుపోయిన దేశాల ప్రజల సమస్యలకు పరిష్కారాలు వెతకడంతో పాటు ఆకలిచావుల ముంగిట నిలిచిన అభాగ్య బక్కచిక్కిన దేహాలకు కనీస చేయూతనిచ్చి వారి ప్రాణాలను కాపాడడానికి ప్రపంచ దేశాలు, మానవీయ సంస్థలు కృాఎషి చేయాలని కోరుకుంటూ, ఆకలిచావులు లేని ప్రపంచ నిర్మాణానికి బాటలు వేద్దాం.

## రామోజీకి నివాళి

ఈనాడు తెలుగు వెలుగు కొంచెం మసకబారింది రామోజీ మరణం తో.తెలుగు భాష కు,తెలుగు జాతికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి.ఆయన స్థాపించిన ఈనాడు దినపత్రిక అప్పటి తెలుగు పత్రికా రంగంలో ఒక సంచలనం. నలుగురూ మాట్లాడే వ్యావహారిక శైలితో,ఆకట్టుకునే కథనాలతో, విభిన్న వార్తలతో ఉదయాన్నే పాఠకులకు చేరుతూ త్వరితంగానే తెలుగువారికి వ్యసనంగా తయారైంది. దశాబ్దాలు గడిచినా తన స్థానాన్ని సుస్థిరం గానే నిలువుకుంది.దశాబ్దాల రాజకీయ చైతన్యానికి వేదికగా, వాహకంగా పనిచేసింది.

నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఏర్పడి తొమ్మిది నెలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో,ఈనాడు అందించిన తోడ్పాటు గణింప వీలుకానిది.ఈనాడుతో బాటు తెలుగువెలుగు,విపుల,చతుర తదితర పత్రికల నిర్వహణ ద్వారా రామోజీ స్వచ్ఛమైన,అచ్చమైన తెలుగు భాష వ్యాప్తి కి దోహదపడ్డారు.ఈనాడు ఆధ్వర్యంలో వివిధ సామాజిక చైతన్య, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్ని భాగస్వాములను చేస్తూ ముందుండి నడిపించారు.

జర్నలిస్టు గా,సంపాదకునిగా,వ్యాపారవేత్తగా ఆయన సాధించిన విజయాలు,గుర్తింపు అనితర సాధ్యం.తెలుగు జాతి చరిత్ర పుస్తకంలో ఆయనది ఒక విస్మరింప వీలుగాని పుట.చెరిగిపోని ముద్ర.ఆయన కు నివాళి.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ,
9440836931

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## రామోజీ మరణం జాతికి తీరని లోటు

హైదరాబాద్ : మీడియా రంగంలో తిరుగులేని వ్యక్తి మరియు తప్పుడు సమాచారానికి వ్యతిరేకంగా పోరాటంలో చురుకైన కార్యకర్త చెరుకూరి రామోజీ రావు ఆకస్మిక మరణం చాలా బాధాకరం అని అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆంధ్రప్రదేశ్ తెలంగాణ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కటారు రవికుమార్ రెడ్డి తెలిపారు. భారతీయ వ్యాపారవేత్త, మీడియా వ్యవస్థాపకుడు మరియు చలనచిత్ర నిర్మాత, చెరుకూరి రామోజీ రావు ఓ మహోన్నత వ్యక్తి. రామోజీ గ్రూప్ అధినేతగా, ఆయన ప్రపంచంలోనే అతిపెద్ద చలనచిత్ర నిర్మాణ సంస్థ రామోజీ ఫిల్మ్ సిటీ, ఈనాడు వార్తాపత్రిక, ఈటీవీ టీవీ నెట్వర్క్ మరియు ఉషా కిరణ్ మూవీస్ సంస్థలను కలిగి ఉండటంతో పాటు పద్మ విభూషణ్ మరియు జాతీయ చలనచిత్ర అవార్డులను కలిగి ఉన్నారు. అతని అంకితభావం, వృత్తి నైపుణ్యం మరియు వినయాన్ని నేను అభినందిస్తున్నాను, ప్రతికలలో



తప్పుడు సమాచారం లేకుండా చేయటంతో పాటుగా ప్రతికా స్వేచ్ఛ కోసం అవిశ్రాంతంగా ఆయన పనిచేశారు. తెలుగు వెలుగు చెరుకూరి రామోజీ రావు మరణం జాతికి తీరని లోటు. అతని అంకితభావం మరియు ఆవిష్కరణ జర్నలిజం మరియు మీడియా రంగాలపై చెరగని ముద్ర వేసింది.




### తిరుపతిలో ఏజిపి ప్రథమ్

## ఎమర్జెన్సీ మాక్ డ్రిల్

తిరుపతి : అత్యవసర సంసిద్ధత మరియు ప్రతిస్పందనను మెరుగుపరిచే ప్రయత్నంలో, ఇండియన్ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విభాగంలో ప్రముఖ సంస్థ ఏజి పి ప్రథమ్, లెవల్ 3 మాక్ డ్రిల్ను విజయవంతంగా నిర్వహించింది. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమంధ్యంలోని కంపెనీ కోకో స్టేషన్లో సిఎన్జి లీకేజీ దృఎశ్యాన్ని డ్రిల్ అనుకరించింది, దీనిలో సిన్జి మొబైల్ క్యాస్కేడ్ను తీసుకువెళుతున్న వాహనంలో సిలిండర్ వాల్వ్ నుండి గ్యాస్ లీక్ అయింది. డ్రిల్ యొక్క ప్రాథమిక లక్ష్యం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ గురించి అవగాహన పెంచడం మరియు ఎమర్జెన్సీకి ముందు మరియు అనంతర దశలలో ప్రతిస్పందన విధానాల ప్రభావాన్ని అంచనా వేయడం. డ్రిల్ సందర్భంగా గాజులమంధ్యం ఎస్ఐ సునీల్ మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరికీ తగిన అవగాహన కల్పించాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది మరియు ఫ్యాక్టరీ కార్మికులతో పాటు, ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్లు మరియు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, ముఖ్యంగా సిఎన్జి వాహనం గ్యాస్ లోడ్తో రోడ్డుపై ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

## ఓమెగా కొత్త బొటీక ఆరంభం




హైదరాబాద్ : స్విస్ వాచ్మేకర్ ఓమెగా పంపిణీదారులకు నగరంలో నూతనంగా పార్ల్స్, హైదరాబాద్లో తాజా బొటీకను ప్రారంభించింది. నగరంలో మొదటిసారిగా ఆవిర్భావించబడిన ఈ నూతన బొటీక్ను జూబిలీ హిల్స్ అంచనా ప్రీమియం స్థలానికి పెంచబడింది. ఈ నూతనంగా రెనోవేటెడ్ హై స్ట్రీట్ బొటీక్లో ఓమెగా ప్రేమీల కోసం అద్భుతమైన స్థలాన్ని అందిస్తుంది. 703 స్క్వార్ ఫీట్ బొటీక్లో ఓమెగా క్రీయేటివ్ డిజైన్ కాన్సెప్ట్ కుప్పకు ప్రత్యేకంగా ఉంది. తన దయచేసి మొదటి క్రిందింది నూతన స్టోర్ అనుభవాన్ని పెంచేందుకు. అన్ని స్పేసులు విశాలమైనవి, నూతన కాన్సెప్ట్ ఓమెగా సమకాలీన స్టైలింగ్ మరియు విస్తారమైన జోనింగ్ అనుసరించేందుకు అనుమతిస్తుంది. ప్రస్తుతం ఓమెగా గ్లోబల్ బొటీక్ థీమ్ను అనుసరించి, ఇది ఉష్ణమైన లెటింగ్ను, టెక్స్చర్డ్ ఫర్నిచర్ను, మరియు వివరాల్లో సొంతంగా మస్తీగా ఉన్నట్లు అందిస్తుంది. ముయోనియోనాలుస్టా మెటియొరైట్ భూగర్భం సాధారణంగా అన్ని విధాలు నాలుగవ కొత్త మెటియొరైట్ ఘటనలను ఆధారంగా కలిగి ఉంది. ముయోనియోనాలుస్టా మెటియొరైట్ మూలంగా కలిగిన కార్యాచరణ నుండి, ప్రతి స్లైస్ అన్నీ విశిష్టమైనవి. ఓమెగా గ్రాహకులకు ఇది ఖచ్చితంగా భవిష్యత్తుకు సంబంధించని ప్రతి డైల్ అంతటా అంటే చివరి లేదా కనుగొనబడలని ఖచ్చితం చేస్తుంది. ప్రతి కొలను ఎంచుకోవడానికి ఒక అనుకూల సమయం. మరియు వాటిని ఇంకొక అంశంగా మరిచేయడానికి, ఓమెగా తన అత్యంత అధునాతన రంగు చికిత్స సాంకేతికతలను అనుమతిస్తుంది.

## 64-అంగుళాల ఓఎల్ఈడి సి4 ఏఐ టివి విడుదల చేసిన ఎల్జీ




హైదరాబాద్ - ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా నుండి ఎంతగానో ఎదురుచూసిన వారి 64-అంగుళాల ఓ ఎల్ఈడి సి4 ఏఐ టివిని హైదరాబాద్ లో విడుదల చేసి హోమ్ ఎంటర్టైన్మెంట్ లో కొత్త ప్రమాణాలను నెలకొల్పడాన్ని సంస్థ కొనసాగించింది. ఎల్జీ 2024 శ్రేణికి ఈ సరికొత్త చేరిక అత్యంత ఆధునికమైన ఓ ఎల్ఈడి టెక్నాలజీని కలిగి ఉంది, ఆధునిక కృఎత్రిమ మేధస్సు సామర్థ్యాలతో సాటిలేని వీక్షణ అనుభవాన్ని వాగ్ధానం చేసింది. ఈ విడుదల కార్యక్రమానికి యంగ్ వాన్ జంగ్, హెచ్ఈ డైరెక్టర్, లీ, సీఏవీ హెడ్; . శశి కిరణ్ రావు, ఆర్ బీహెచ్: మరియు శ్రీనివాస్ బి, బీఎం సహా గౌరవనీయులైన అధికారులు హాజరయ్యారు.

## నీట్ యుజి 2024లో టాప్ స్కోరర్గా నెల్లూరు విద్యార్థి




నెల్లూరు : టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్లో జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్), ప్రతిష్టాత్మకమైన నీట్ యుజి 2024 పరీక్షలో నెల్లూరుకు చెందిన విద్యార్థి పడాల సుహాస్ అత్యుత్తమ ప్రదర్శన చేశారని సగర్వంగా వెల్లడించింది. ఈ విద్యార్థి 720 కు గానూ 715 స్కోర్ చేసాడు. ప్రతిష్టాత్మక మైన నీట్ యుజి 2024 పరీక్షలలో ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్ ) 162 సాధించాడు. నెల్లూరు నగరం లో టాపర్ గా కూడా సుహాస్ నిలిచాడు. ఈ అద్భుతమైన ఫీట్ అతని కృఎషి, అంకితభావం మరియు ఏఈఎస్ఎల్ అందించిన అధిక-నాణ్యత కలిగిన కోచింగ్కు నిదర్శనం. ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రకటించింది. పడాల సుహాస్ 720 కు గానూ 715 స్కోర్ చేయడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంక్ ( ఏఐఆర్) 162 సాధించాడు. అతని అసాధారణమైన ప్రదర్శన అతని అంకితభావం మరియు కృఎషిని మాత్రమే కాకుండా ఏఈఎస్ఎల్ యొక్క సమగ్ర కోచింగ్ ప్రోగ్రామ్ యొక్క ప్రభావాన్ని కూడా హైలైట్ చేస్తుంది. సుహాస్ సాధించిన ఘనత ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. సబ్జెక్టుపై అతని లోతైన అవగాహన మరియు ఒత్తిడిలో రాణించగల అతని సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. అతని విజయగాథ ప్రపంచవ్యాప్తంగా కష్టతరమైన ప్రవేశ పరీక్షలలో ఒకదానిని ఛేదించాలనే లక్ష్యంతో అనేక మంది ఔత్సాహిక విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తుంది. పడాల సుహాస్ నీట్ కోసం సిద్ధం కావడానికి ఏఈఎస్ఎల్ యొక్క తరగతి గది ప్రోగ్రామ్లో నమోదు చేసుకున్నాడు, ప్రపంచవ్యాప్తంగా అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలలో ఒకటిగా నీట్ పరిగణించబడుతుంది. తన అద్భుతమైన విజయానికి కాన్సెప్ట్ పట్ల మెరుగైన అవగాహన మరియు క్రమశిక్షణతో కూడిన అధ్యయన షెడ్యూల్ను ఖచ్చితంగా పాటించడం వల్లనే సాధ్యమైనదని అతను వెల్లడించాడు. ఆకాష్ నాకు రెండు విధాలా సహాయం చేసినందుకు నేను కృఎతజ్ఞలను చెబుతున్నాను. ఏఈఎస్ఎల్ కంటెంట్ మరియు కోచింగ్ లేకుండా , తక్కువ సమయంలో వివిధ సబ్జెక్టులలో అనేక కాన్సెప్ట నుగ్రహించలేను అని తెలిపాడు. అసాధారణ విజయాన్ని సాధించినందుకు సుహాస్ ను అభినందించిన , ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) చీఫ్ అకడమిక్ , బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, సుహాస్ సాధించిన ఆదర్శప్రాయమైన ఫీట్కి అతనిని అభినందిస్తున్నాము. 20 లక్షల మందికి పైగా విద్యార్థులు నీట్ 2024కి హాజరయ్యారు. అతను సాధించిన విజయం, అతని కృఎషి మరియు అంకితభావంతో పాటు తల్లిదండ్రుల మద్దతు గురించి ఎంతో చెబుతుంది. భవిష్యత్ లో అతను మరిన్ని శిఖరాలను అధిరోహించాలని అభిలషిస్తున్నాను అని అన్నారు.

## టయోటా యూజ్డ్ కార్ అవుట్లెట్ ప్రారంభం



న్యూ ఢిల్లీ : కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి తన నిబద్ధతను ప్రదర్శిస్తూ, టయోటా కిర్లోస్కర్ మోటార్ తన మొదటి కంపెనీ యాజమాన్యంలోని టయోటా యూజ్డ్ కార్ అవుట్లెట్ ను న్యూ ఢిల్లీలో ప్రారంభించింది, ఇది భారతదేశంలో రెండవది, టయోటా బ్రాండ్ పేరుతో యు-ట్రస్ట్. వినియోగదారులకు అధిక-నాణ్యత మరియు సురక్షితమైన ఉపయోగించిన కార్లను అందించాలనే లక్ష్యంతో, టయోటా యు-ట్రస్ట్ టయోటా కార్ల కొనుగోలు మరియు విక్రయ ప్రక్రియలో సౌలభ్యం, పారదర్శకత మరియు మనశ్శాంతిని అందిస్తుంది. టొయోటా వాహనాల కొనుగోలు మరియు అమ్మకం రెండింటికీ ఉద్దేశించిన రిటైల్ టచ్పాయింట్గా, టియుసిఓలోని అన్ని కార్లు సర్వీస్ హిస్టరీ చెక్తో సహా డాక్యుమెంటేషన్ యొక్క తగిన శ్రద్ధ తర్వాత నాణ్యత స్థాయిని నిర్ణయించడానికి గ్లోబల్ టయోటా ప్రమాణాల ఆధారంగా సమగ్ర 203-పాయింట్ల తనిఖీని నిర్వహిస్తాయి. తనిఖీలలో కఠినమైన భద్రత, నిర్మాణ దృఎఢత్వం మరియు పనితీరు తనిఖీ కూడా ఉన్నాయి. మీరు... మీరు... ' సంతకంతో టయోటాకు ప్రత్యేకమైన 'హై క్వాలిటీ ప్రెసిషన్ క్లీనింగ్'ను సూచిస్తుంది, టియుసిఓ వ్యాపారం భారతదేశం అంతటా టయోటా కస్టమర్ల కోసం పారదర్శకమైన మరియు విశ్వసనీయ యూజ్డ్ కార్ మార్కెట్ను పెంపొందించడానికి టికెఎం నిబద్ధతను బలపరుస్తుంది. అంతేకాకుండా, టయోటా యు-ట్రస్ట్ అవుట్లెట్లు సరికొత్త వాహనాన్ని కొనుగోలు చేయడానికి పర్యాయపదంగా ఉండే వాతావరణం మరియు కస్టమర్ అనుభవాన్ని ప్రతిబింబించేలా కృఎషి చేస్తాయి. భారతీయ వాడిన కార్ల మార్కెట్ 8% సిఏజీఆర్ వద్ద వృఎద్ధి చెందుతుందని అంచనా వేయబడింది మరియు ప్రస్తుతం కొత్త కార్ మార్కెట్ పరిమాణం కంటే 1.3 రెట్లు ఎక్కువ, ఈ రంగం గణనీయమైన వృఎద్ధి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఢిల్లీలో మా ఇటీవలి టయోటా కంపెనీ యాజమాన్యంలోని అవుట్లెట్ని విస్తరించడం మరియు కీలక నగరాల్లో మరిన్ని అవుట్లెట్ల కోసం ప్రణాళికలు చేయడం, నాణ్యత మరియు భద్రత-కేంద్రీకృఎత పునరుద్ధరణకు ప్రాధాన్యతనిస్తూ మా కస్టమర్ల కోసం అతుకులు లేని, పారదర్శకమైన మరియు నమ్మదగిన యూజ్డ్ కార్ మార్కెట్ను రూపొందించడానికి టికెఎం యొక్క వ్యూహాన్ని నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమానికి హాజరైన టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రాజెక్ట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ, న్యూఢిల్లీ టియుసిఓ సౌకర్యాన్ని ప్రారంభించడం టయోటా కిర్లోస్కర్ మోటార్కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఉపయోగించిన కార్ల మార్కెట్లో మా పాదముద్రను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము, కస్టమర్లకు వారి టొయోటా కార్లను కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి విశ్వసనీయమైన మరియు పారదర్శకమైన అనుభవాన్ని అందించడంతోపాటు, అన్ని విలువ-ఆధారిత సేవలకు ఒకే రూఫ్ సొల్యూషన్ను అందిస్తోంది.

## నేషనల్ రేంజర్ అంబాసిడర్గా మెగా కోడలు ఉపాసన




మెగా కోడలు.. రామ్ చరణ్ భార్య ఉపాసన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఓ వైపు ఇంటి బాధ్యతలతో బిజీ బిజీగా ఉంటూ మరోవైపు వ్యాపార రంగాలలో తనదైన శైలిలో దూసుకుపోతు న్నారు. అలాగే అపోలో హాస్పిటల్ యాజమాన్యంలో ఒకరుగా ఉపాసన కొనసాగుతున్నారు. వీటితో పాటు ఇటీవల అత్తమ్మాస్ కిచెన్స్ అంటూ మరో బిజినెస్ స్టార్ట్ చేశారు. ఇలా ఒక్కో రంగంలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు కొనసాగుతుంది. అయితే తాజాగా ఉపాసన జాతీయ స్థాయిలో మరో కీలక బాధ్యతను పోషించనున్నారు.

ఇందులో భాగంగానే ఆమె వరల్డ్ వైల్డ్లైఫ్ ఫండ్ ఇం డియా విభాగానికి నేషనల్ రేంజర్ అండ్ అంబాసిడర్గా నియమితులయ్యారు. అట్టి విషయాన్ని నాగర్కర్నూల్ డీఎఫ్వో రోహిత్ గోపిడి రీసెంట్గా తెలిపారు. అపోలో హాస్పిటల్స్ వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం.. మెగా కోడలు ఉపాసన ఈ పదవిలో 4 ఏళ్ల పాటు కొనసాగనున్నారు.

ఇక ఈ ఒప్పందం ప్రకారం.. వన్యప్రాణుల సంరక్షణ ప్రాంతాల్లో ఎక్కడైనా గాయపడిన జంతువులు.. పులులు, సింహాలు, ఏనుగులు వంటి ఇతర ప్రాణులకు వైద్యం అందించనున్నారు. అంతేకాకుండా అటవీశాఖ సిబ్బందికి కూడా అపోలో హాస్పిటల్లో ఫ్రీ ట్రీట్మెంట్ను అందించనున్నారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ.. మానవ వన్యప్రాణుల సంఘర్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనే నా హృఎదయపూర్వక ప్రయత్నం ఈ సహకారంతో బలపడుతుంది. ప్రకృఎతిని గౌరవించండి, ప్రతిఫలంగా అది మిమ్మల్ని ఆశీర్వదిస్తుంది అని ఆమె తన ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఉపాసన తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటారు. తన ఫ్యామిలీ, ఇతర విషయాల గురించి వెల్లడిస్తూ ఉంటారు.

అంతేకాకుండా ఆమె ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలను చేస్తూ ఉంటారు. ఇక రామ్ చరణ్ ఉపాసన దంపతులు వారి ప్రేమానురాగాలతో నెటిజన్లను, అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. రామ్ చరణ్.. ఉపాసనపై చూపించే కేరింగ్ అందరికీ బాగా ఇష్టం. అంతేకాకుండా ఉపాసన కూడా మెగా ఫ్యామిలీని మరింత స్థాయికి తీసుకెళ్లేందుకు తరచూ ఏదో ఒక ప్రయత్నం చేస్తూనే ఉంటుంది.

మొత్తంగా ఎన్నో పనులతో బిజీ బిజీగా ఉంటున్న ఉపాసనకు ఇప్పుడు మరో బాధ్యత రావడంతో మెగా అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెప్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ సర్వైవర్స్తో కేర్ హాస్పిటల్స్అవగాహన వాకథాన్



హైదరాబాద్ : ప్రముఖ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్స్లో ఒకటైన కేర్ హాస్పిటల్స్, హై-టెక్ సిటీ, బ్రెయిన్ ట్యూమర్ తో బాధ పడి విజయవంతంగా చికిత్స పొందిన వ్యక్తులతో అవగాహన వాకథాన్ను నిర్వహించింది. వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి డాక్టర్ రజత్ కుమార్, ఐఏఎస్ మరియు డాక్టర్ రూప కొడువాయుర్ లు గౌరవ అతిథి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ( ఆప్టిమస్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్) , డాక్టర్ సమత తుల్లా ( డాక్టర్ కో-ఫౌండర్ పిఎంఎక్స్ హెల్త్ ) సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది మెదడు సంరక్షణ , బ్రెయిన్ ట్యూమర్ల ప్రాబల్యం గురించి అవగాహన కల్పించడానికి , బ్రెయిన్ ట్యూమర్లతో ఇబ్బంది పడినప్పటికీ విజయవంతమైన శస్త్రచికిత్స పొందిన వారికి శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి పాల్గొన్నారు. కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ - హెచ్ సిఓఓ , సునీత్ అగర్వాల్ మాట్లాడుతూ అత్యాధునిక మౌలిక సదుపాయాలు, పరికరాలు మరియు ప్రత్యేక న్యూరో సర్జన్ల బృఎందంను కేర్ హాస్పిటల్స్, హై-టెక్ సిటీ కలిగి ఉంది. సంక్లిష్టమైన మెదడు కణితి కేసులను నిర్వహించడానికి మేము పూర్తిగా సిద్ధమై వున్నాము. మా నిష్ణాతులైన వైద్యులు మరియు సహాయక సిబ్బంది మా రోగులకు సమగ్ర సంరక్షణను అందించడానికి సిద్ధంగా ఉన్నారు... అని అన్నారు.

## మార్కెట్లోకి మోటరోలా ఎడ్జ్ 50 ఆల్ట్రా




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. మోటరోలా ఎడ్జ్ 50 ఫ్యూజన్తోపాటు గత ఏప్రిల్ నెలలో గ్లోబల్ మార్కెట్లలో మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్నూ ఆవిష్కరించారు. ప్రస్తుతం భారత్ మార్కెట్లో మోటరోలా ఎడ్జ్ 50 ఫ్యూజన్ ఫోన్ లభిస్తుంది. మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్, వైర్డ్ అండ్ వైర్లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీతో కూడిన బ్యాటరీ కలిగి ఉంటుంది. మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ కూడా గత ఏప్రిల్లోనే భారత్ మార్కెట్లో ఆవిష్కరించారు. గత ఏప్రిల్ లో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్లో ఉన్న ఫీచర్లే భారత్ వేరియంట్ లోనూ వినియోగిస్తారని తెలుస్తోంది. మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్ 144 హెర్ట్జ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల ఫుల్ హెచ్డీ + పోలెడ్ స్క్రీన్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఎస్వోసీ ప్రాసెసర్, 16 జీబీ ర్యామ్ తోపాటు ఒక టిగా బైట్ వరకూ ఆన్ బోర్డ్ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెల్లో యూఐ వర్షన్ మీద పని చేస్తుంది. మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ రేర్ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 64 మెగా పిక్సెల్ టెలిఫోటో షూటర్ విత్ అప్ టూ 3ఎక్స్ జూమ్, సెల్ఫీలూ వీడియోకాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. మోటరోలా ఎడ్జ్ 50 అల్ట్రా ఫోన్ 125 వాట్ల వైర్డ్, 50 వాట్ల వైర్ లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4,500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. డ్యుయల్ 5జీ, 4జీ, వై-ఫై, జీపీఎస్, గ్లోనాస్, గెలీలియో, బైదూ, నేవ్ ఐసీ, ఎన్ఎఫ్సీ, బ్లూటూత్ 5.4, యూఎస్బీ టైప్ -సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉండటంతోపాటు డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ కోసం ఐపీ68 రేటింగ్ ఇచ్చారు.

## టివిఎస్ ఐ క్యూబ్ వెసర్స్ ఓలా ఎస్1 ఎక్స్ ప్లస్



భారతదేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల ఇటీవల కాలంలో అత్యంత ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఏథర్, ఓలా వంటి స్టార్టప్ కంపెనీలతో పాటు పెట్రో స్కూటర్ల తయారీ కంపెనీలైన బజాజ్, హీరో, టీవీఎస్ వంటి ప్రధాన కంపెనీలు కూడా అనేక మోడళ్ల ఈవీ స్కూటర్లను ప్రస్తుతం అందుబాటులో ఉంచుతున్నాయి. అయితే ఇటీవల ఈవీ స్కూటర్ల మార్కెట్లో ఓలా ఎస్1 ఎక్స్ ప్లస్, టీవీఎస్ ఐక్యూబ్ ఎస్ అమ్మకాలపరంగా ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. కానీ కొత్తగా ఈవీ స్కూటర్లను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులు ఏ స్కూటర్ బెటర్? అనే విషయంలో ఇప్పటికీ అనుమానంలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఓలా ఎస్ 1 ఎక్స్ ప్లస్, టీవీఎస్ ఐక్యూబ్ ఎస్ మోడల్స్ మధ్య ప్రధాన తేడాలను తెలుసుకుందాం.

**పరికరాలు, ఫీచర్లు :** టీవీఎస్ ఐక్యూబ్ ఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్లో టెలిస్కోపిక్ ఫ్రంట్ సస్పెన్షన్, ట్విన్ రియర్ షాక్లు, ఫ్రంట్ డిస్క్ బ్రేక్ , వెనుకవైపు డ్రమ్ బ్రేక్, 12 అంగుళాల టైర్లు, 7 అంగుళాల టీఎఫ్టీ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్ వంటివి ఆకట్టుకుంటున్నారు. ఫీచర్ల పరంగా ఐక్యూబ్ ఎస్ పార్క్ అసిస్ట్, జియో-ఫెన్సింగ్, థెఫ్ట్ అలర్ట్, యూఎస్బీ ఛార్జర్, మ్యూజిక్ కంట్రోల్తో ఫోన్ కనెక్టివిటీ, నావిగేషన్, మ్యూజిక్ కంట్రోల్ వంటి ఫీచర్లతో వస్తుంది. ఓలా ఎస్ ఎక్స్ ప్లస్ స్కూటర్ కూడా టీవీఎస్ ఐక్యూబ్ ఎస్ మాదిరిగానే సస్పెన్షన్ సెటప్తో వస్తుంది. అయితే బ్రేకింగ్ ఫ్రంట్లో ఇది రెండు చివర్లలో డ్రమ్ బ్రేక్లతో వస్తుంది. ఓలా ఎస్ 1 ఎక్స్ ప్లస్ చిన్న 5-అంగుళాల ఎల్సీడీ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్తో పాటు సైడ్ స్టాండ్ వార్నింగ్, ఫోన్ కనెక్టివిటీ, రివర్స్ మోడ్, జీపీఎస్ కనెక్టివిటీ, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్తో వస్తుంది.








న్యూఢిల్లీ : ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మరోసారి ఎన్డీయే కూటమి అధికారం నిలువుకుంది. ఈ ప్రమాణస్వీకార వేడుకులకు ఇండియా ఇరుగుపొరుగు దేశాల అధినేతలకు ఆహ్వానాలు అందాయి. మాల్దీవులు, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక, మారిషస్, సీషెల్స్ ఇలా పలు దేశాధినేతలు ఈ కార్యక్రమానికి హాజరుకాబోతున్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఢిల్లీ చేరుకున్నారు. ఇరుగుపొరుగు దేశాలతో భారత సంబంధాలు మరింత బలపడేందుకు ఈ కార్యక్రమం వేదిక కాబోతోంది. ఇదిలా ఉంటే ప్రధాన మంత్రి

## మోడీ ప్రమాణస్వీకారానికి వెళ్లడం గౌరవమే

నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారానికి మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు కూడా రాబోతున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు గౌరవంగా భావిస్తున్నాని, చారిత్రాత్మక ఘట్టం కోసం ఆయన తొలిసారిగా భారత్లో పర్యటించడం ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయని నిరూపిస్తుందని శనివారం ముయిజ్జు అన్నారు. భారత ఆహ్వానాన్ని ప్రెసిడెంట్ ముయిజ్జు అంగీకరించిన తర్వాత ఆ వ్యాఖ్యలు చేశారు. గతేడాది నవంబర్ 17న పదవీ బాధ్యతలు చేపట్టిన ముయిజ్జె భారత వ్యతిరేక, చైనా అనుకూల విధానాలతో వార్తల్లో ఉంటున్నాడు. మాల్దీవుల్లో మానవతా సాయం అందిస్తున్న భారత సైనికులను తమ దేశం వదిలి వెళ్లాలని ఆదేశించాడు. ఇదే కాకుండా ఈ ఏడాది ప్రధాని లక్షద్వీప్ పర్యటనకు వెళ్లిన సందర్భంలో ముయిజ్జు కేబినెట్ మంత్రులు, ప్రధానిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం కూడా వివాదాస్పదమైంది. అప్పటి నుంచి భారత్ నుంచి మాల్దీవులకు వెళ్లి పర్యాటకుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. అసలే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న ఈ ద్వీపదేశం సాయం కోసం భారత్ని అభ్యర్థించడం మొదలుపెట్టింది.



# నీతీశ్‌కు ప్రధానిగా ఇండియా కూటమి ఆఫర్..!



డిల్లీ: కేంద్రంలోని భాజపాను ఓడించడమే లక్ష్యంగా ఏర్పడిన ఇండియా కూటమి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కు ప్రధాన మంత్రిగా ఆఫర్ ఇచ్చినట్లు జేడీ(యూ) వర్గాలు వెల్లడించాయి. అయితే, ఆయన మాత్రం ఆ ఆఫర్ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఆ పార్టీ నేత కేసీ

● ఎన్డీయే కూటమితో ఉన్నాం ఇప్పుడు వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు
● తేల్చి చెప్పిన జేడీ(యూ) నేత కేసీ త్యాగి ● అదేం లేదన్న కాంగ్రెస్ నేతలు

త్యాగి ఓ జాతీయమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు.
ఇండియా కూటమి నీతీశ్ కుమార్కు ప్రధాన మంత్రిగా ఆఫర్ ఇచ్చింది. ఆయన మాత్రం ఆ అవకాశాన్ని తిరస్కరించారు. దీని గురించి నేరుగా నీతీశ్ను కలిసేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం మేము ఎన్డీయే కూటమితో ఉన్నాం. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు అని త్యాగి పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించగా.. ఇండియా కూటమి ఆ అంచనాలకు మించి 234 స్థానాలను సొంతం చేసుకుంది.
ఈ క్రమంలోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునేందుకు ఇండియా కూటమి తన సంఖ్యా బలాన్ని పెంచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిందని వార్తలు వినిపించాయి. అందుకోసం ఎన్డీయే మిత్రపక్షాలైన తెలుగు దేశం పార్టీ, జేడీ(యూ)లను తమ కూటమిలో చేర్చుకునేందుకు యత్నించిందని ఊహాగానాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నీతీశ్కు వచ్చిన ఆఫర్ గురించి తాజాగా పార్టీ నేత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
దీనిపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. త్యాగి చేసిన వ్యాఖ్యలను ఖండించింది. నీతీశ్ను ప్రధానిగా చేసేందుకు ఇండియా కూటమి సంప్రదించడంపై కాంగ్రెస్కు ఎలాంటి సమాచారం లేదు. ఈ విషయం గురించి కేవలం ఆయనకు మాత్రమే తెలుసు అని హస్తం పార్టీ నేత కేసీ వేణుగోపాల్ కౌంటర్ ఇచ్చారు.

# డెన్మార్క్ ప్రధానిపై దాడి

### కల్టోర్వెట్ ప్రాంతంలో ఘటన



కోపెన్హాగెన్: ఐరోపా దేశం డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడ్రిక్సన్ పై దాడి జరిగింది. ఏకంగా ప్రధానిపైనే దాడి జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాజధాని నగరం కోపెన్హాగెన్లో ఒక దుండగుడు ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. కోపెన్హాగెన్లోని కల్టోర్వెట్ ప్రాంతంలో ప్రధానిపై ఒక వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ దుండగుడిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని షాక్కు గురయ్యారు అని ఫ్రెడ్రిక్సన్ కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. దాంతో భద్రతా సిబ్బంది ఆమెను అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఐరోపా యూనియన్కు ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. కొద్దివారాల క్రితం స్లోవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఒక దుండగుడు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

# అధికారిక లాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు




● తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ ● రామోజీ ఫిలిం సిటీలో ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్... ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు జూన్ 9న (ఆదివారం) అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో రామోజీ ఫిల్మ్ సిటీలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్య అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన పార్థివ దేహాన్ని ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం రామోజీ ఫిల్మ్ సిటీలో ఉంచారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిల్మ్ సిటీకి తరలివచ్చి ఆయన భౌతిక కాయానికి నివాళి అర్పించారు. అటు, ఈనాడు సంస్థల ఉద్యోగులు, సిబ్బంది సైతం ఆయన పార్థివ దేహానికి నివాళి అర్పించారు. ప్రధాని మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ సహా ఇతర ప్రముఖులు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా, అనారోగ్యంతో బాధ పడుతోన్న మీడియా దిగ్గజం రామోజీరావు ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.
అధికారిక లాంఛనాలతో..
ఈనాడు అధినేత చెరుకూరి రామోజీరావు అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అక్కడ నుంచే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. రామోజీ రావు అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్కు ఆదేశాలు జారీ చేశారు.

# రామోజీరావు మార్గనిర్దేశకుడు

### ఎడిటర్స్ గిల్డ్ సంతాపం



న్యూఢిల్లీ : ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు (88) తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. ఆయనో మార్గనిర్దేశకుడని కొనియాడింది. ఈమేరకు ప్రకటన విడుదల చేసింది.
ఎడిటర్స్ గిల్డ్ మాజీ అధ్యక్షుడు రామోజీరావు మరణం విచారకరం. మీడియా మెఘల్గా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన రామోజీరావు ఎన్నో మార్గాల్లో మనందరికీ మార్గనిర్దేశకులు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడే గొప్ప వ్యక్తి. ఆయనో ఐకాన్. మీడియా రంగానికి ఆయన చేసిన కృషి.. దేశవ్యాప్తంగా జర్నలిస్టులందరిలో నిరంతరం స్ఫూర్తి కలిగిస్తుంది అని ఎడిటర్స్ గిల్డ్ తమ ప్రకటనలో పేర్కొంది. 1987లో రామోజీరావు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్గా ఎన్నికయ్యారు. పత్రికాస్వేచ్ఛ అణచివేతకు అప్పటి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించడంలో కీలకపాత్ర పోషించారు.

# మోడీ ప్రమాణ స్వీకారానికి మాకు ఆహ్వానం అందలే



డిల్లీ: భారత ప్రధానిగా వరుసగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈనెల 9న రాష్ట్రపతి భవన్లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకకు సామాన్యుల నుంచి అతిరథ మహారథులు

### కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

హాజరుకాబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ నేతలకు ఇంకా ఆహ్వానం అందలేని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ తెలిపారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయ నాయకులను మాత్రమే ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. మా నేతలకు ఇంకా ఆహ్వానం అందలేదు. ఇండియా కూటమి నేతలకు ఆహ్వానం అందాక ఆ విషయం గురించి ఆలోచిస్తాం అని ఆయన సమాధానమిచ్చారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్సింఘే, మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ అఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే, మారిషస్ ప్రవింద్ కుమార్ జుగ్నాథ్లతో పాటు తదితర విదేశీ ప్రముఖులను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఇప్పటికే షేక్ హసీనా ఢిల్లీ చేరుకున్నారు.
ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్రపతి భవన్లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈనేపథ్యంలో ఢిల్లీవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.
స్థానిక పోలీసులతోపాటు కీలక ప్రాంతాల్లో ఎన్ఎస్జీ బలగాలు పహారా కాస్తున్నాయి. ఢిల్లీని నో ఫ్లై జోన్గా ప్రకటించారు. మరికొన్ని రోజుల పాటు ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో డ్రోన్లు, పారాగ్లైడర్లు, రిమోట్ ఎయిర్క్రాఫ్టను నిషేధించారు.

### రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన

# రాజ్‌నాథ్‌సింగ్, మల్లికార్జున ఖర్గే



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రామోజీ రావు మృతి పట్ల భాజపా, కాంగ్రెస్ అగ్రనేతలు రాజ్నాథ్సింగ్ మల్లికార్జున ఖర్గే సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్సింగ్ అన్నారు. మీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. సినీ నిర్మాతగా, మీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఖర్గే ప్రకటించారు.

# బీఆర్‌ఎస్‌కు భారీగా తగ్గిన గ్రాఫ్..




హైదరాబాద్ ... అది బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట. తెలంగాణ ఉద్యమ పోరాటానికి వురిటిగడ్డ. ఇక్కడ బీఆర్ఎస్ గెలవడం పక్క అనే నానుడి బలంగా ఉండేది. కానీ మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయ్యింది. ఇలా జరగడానికి కారణాలు ఏంటి అని పార్టీ పెద్దలు అంతర్మథనంలో పడ్డారు. వరుసగా గడచిన ఐదు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొంది మెదక్ లోక్ సభ నియోజకవర్గాన్ని తన కంచుకోటగా మార్చుకున్న బీఆర్ఎస్.. ఈ సారి ఎన్నికల్లో సైతం గెలుపొంది డబుల్హ్యాట్రిక్ కొట్టి తమ కంచుకోటను ఎవరూ బద్ధలు కొట్టలేరని చాటాలని ఆశించింది. కానీ.. సీన్ రివర్స్ అయ్యింది. మెదక్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కొన్ని చోట్ల సరైన మెజార్టీ రాకపోవడంతో మెదక్ ఎంపీ సీట్ను కోల్పోయింది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో, ఆరుచోట్ల బీఆర్ఎస్ గెలిచింది. ఆరుగురు ఎమ్మెల్యేలు ఉండడం, మొత్తం లోక్ సభ నియోజకవర్గ వ్యాప్తంగా 2.48 లక్షల మెజార్టీ లభించడంతో గెలువు తమదే అన్న ధీమాలో గులాబీ పార్టీ ఉంది. కానీ అవి ఏవీ పనిచేయలేదు. గులాబీ కంచుకోటగా పేరున్న మెదక్ లోక్సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. వరుసగా ఆరోసారి లోక్సభ ఎన్నికల్లో గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టాలని ఆశించిన ఆ పార్టీకి ఓటర్లు ఝలక్ ఇచ్చారు. రాష్ట్రంలో మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా మెదక్లో మాత్రం ఖచ్చితంగా

● కోల్పోయిన మెజార్టీలతో అంతర్మథనం ● కంచుకోటగా ఉన్న మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో తప్పని పరాభవం ● డబుల్‌హ్యాట్రిక్ కొట్టి సత్తా చాటు కోవాలనుకున్నా సీన్ రివర్స్

గెలుస్తామన్న ధీమాలో ఆ పార్టీ హైకమాండ్ ఉండగా, ఓటమి చవిచూడడమే కాక మూడో స్థానానికి పరిమితమైంది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలను గెలిపించిన ఓటర్లు లోక్సభ ఎన్నికల్లో మాత్రం వ్యతిరేక తీర్పునిచ్చారు. 2023 నవంబర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. మెదక్ లోక్సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. సంగారెడ్డి, పటాన్చెరు, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, ఒక్క మెదక్ అసెంబ్లీ స్థానంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి రెండో స్థానంలో నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో లోక్సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి బీఆర్ఎస్కు 6,68,955 ఓట్లు రాగా, రెండో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీకి 4,20,881, బీజేపీకి 2,11,626 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్పై బీఆర్ఎస్ 2,48,074 ఓట్ల మెజారిటీ సాధించింది. ఆరు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండడం, అసెంబ్లీ ఎన్నికల్లో దాదావు రెండున్నర లక్షల ఓట్ల ఆధిక్యత లభించడంతో లోక్ సభ ఎన్నికల్లో గెలువు నల్లేరు మీద నడకే అన్న ధీమాలో బీఆర్ఎస్ ఉండగా.. ఆ పార్టీ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఆదరించి కారు గుర్తు మీద నొక్కిన ఓటర్లు.. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కమలం పార్టీకి జై కొట్టి బీఆర్ఎస్కు ఊహించని షాక్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్కు 6,68,955 ఓట్లు రాగా లోక్ సభ ఎన్నికల్లో 3,95,250 ఓట్లు మాత్రమే వచ్చి మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఊహించని విధంగా అప్పటి కంటే 2,73,705 ఓట్లు తగ్గాయి. అగ్రనేతల సెగ్మెంట్లలోనూ భారీగా ఓట్లు తగ్గాయి. బీఆర్ఎస్ గెలుపొందిన నియోజకవర్గాల్లోనూ భారీగా ఓట్లు తగ్గాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ సెగ్మెంట్లో అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు 26,252 ఓట్లు తగ్గగా, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాతినిథ్యం వహించే సిద్దిపేట సెగ్మెంట్లో 40,013, సంగారెడ్డి సెగ్మెంట్లో 55,238, పటాన్చెరు సెగ్మెంట్లో 50,806 , నర్సాపూర్ సెగ్మెంట్ లో 34,038 , మెదక్ నియోజకవర్గంలో 36,493, దుబ్బాక సెగ్మెంట్లో 31,165 ఓట్లు తగ్గాయి. ఇలా ఎందుకు జరిగాయి అని బీఆర్ఎస్ శ్రేణులు ఆలోచనలో పడ్డారట. దీనిపై అధినేత కేసీఆర్తో చర్చించి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు, పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## అందమైన అమ్మాయిలతో కొత్తరకం స్కామ్..

హైదరాబాద్... హైదరాబాద్లో తాజాగా కొత్తరకం డేటింగ్ స్కామ్ బయటపడింది. ఇటీవల అమ్మాయిల మోజులో పడి చాలా మంది అబ్బాయిలు తమ మొబైల్ ఫోన్లలో డేటింగ్ యాప్స్ ఇన్స్టాల్ చేస్తున్నారు. దీన్ని ఆసరగా తీసుకున్న కొంతమంది పబ్ ఓనర్స్ అమ్మాయిలతో కలిసి కొత్త మోసానికి తెరలేపారు. చాలామంది యువకులు భారీ మొత్తంలో నగదు పోగొట్టుకుని బోరుమంటున్నారు. ఇటీవల టిండర్ డేటింగ్ యాప్లో ఒక అబ్బాయికి రితికా అనే అమ్మాయి పరిచయమైంది. అలా పరిచయం అయిన మరుసటి రోజే అబ్బాయిని కలుద్దామని చెప్పి హైటెక్ సిటీ మెట్రో స్టేషన్ వద్దకు రావాలని కోరింది. దాంతో ఆ తర్వాత రోజు ఇద్దరూ మెట్రో స్టేషన్ వద్ద కలుసుకున్నారు. కొద్దిసేవు ఇద్దరూ కలిసి మాట్లాడుకున్న తర్వాత ఆ అమ్మాయి పక్కనే ఉన్న గలేరియా మాల్లోని మోష్ క్లబ్కి వెళ్దామని అతడిని అడిగింది. అందుకు అంగీకరించిన యువకుడు రితికాను తీసుకుని ఆమె చెప్పిన క్లబ్కి వెళ్లాడు. అంతే.. అక్కడికి వెళ్లిన తర్వాత ఆమె తియ్యని మాటలు చెప్పి ఖరీదైన మద్యం ఆర్డర్ చేసి రూ. 40,505 బిల్ కట్టించింది. మోసపోయిన అబ్బాయి తర్వాత అనుమానం వచ్చి క్లబ్ తాలూకా గూగుల్ రివ్యూస్ చూశాడు. దాంతో అతనికి ఇలాగే మోసపోయిన వేరే యూజర్ రాసిన రివ్యూ కనిపించింది. అప్పుడు అతనికి క్లబ్ వాళ్లు అమ్మాయిలతో కలిసి చేస్తున్న మోసమని అర్థమైంది.

# సినీ, మీడియా రంగం టైటాన్‌ను కోల్పోయింది

● దూరదృష్టితో సమాజంలో రామోజీ చెరగని ముద్ర
● రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నివాళి



న్యూఢిల్లీ ... రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్ను కోల్పోయింది. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి మార్గదర్శకుడిగా నిలిచిన సృజనాత్మక వ్యాపారవేత్త ఆయన. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్ర వేశారు. పద్మవిభూషణ్ సత్కారం అందుకున్నారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



# క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం



### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే మల్ రడ్డి రంగారెడ్డి అన్నారు. 47వ జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 చివరి శనివారం పోటీలకు ముఖ్య అతిధులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు, ఫైనాన్స్ కమిషన్ బోర్డు మెంబెర్ సుధీర్ రెడ్డి, రోడ్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి , జాతీయ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్నీ, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ ఛైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు ఫైనల్స్ లో విజయం సాధించిన విజేతలకు పసిడి, రజత, కాంస్య పథకాలను అందచేశారు.





## తెలుగు ప్రజల జీవితాల్లో రామోజీ ఒక విడదీయలేని భాగం: జస్టిస్ ఎన్వీ రమణ

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలుగు పాత్రికేయ రంగానికి కొత్త ఒరవడి దిద్దిన అక్షర యోధుడు రామోజీరావు. కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న రామోజీరావు తుదిశ్వాస విడిచారు. రామోజీరావు మృాఎతి పట్ల సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ ఎన్వీ రమణ స్పందించారు. రామోజీరావు మరణం పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. తెలుగు ప్రజల జీవితాల్లో రామోజీ ఒక విడదీయలేని భాగం అని అభివర్ణించారు.

ఉదయం నుంచి రాత్ర నిద్రించే వరకు తెలుగు ప్రజల జీవితాలతో రామోజీ మమేకమై ఉన్నారని జస్టిస్ ఎన్వీ రమణ వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసిన సిసలైన యోధుడు రామోజీరావు అని కీర్తించారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ అభ్యర్థులకు అలర్ట్

● బస్సెక్కితే చాలు సెంటర్‌కు సేఫ్‌గా వెళ్లినట్లే
● టీజీఎస్ ఆర్టీసీ కీలక ప్రకటన..

తెలంగాణ బ్యూరో|ప్రతినిదిః తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది.. నేడు ఆదివారం (జూన్ 9 2024) జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని.. రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు.

గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జనార్ తెలిపారు.

## రామోజీరావు మరణం పట్ల
# సీఎం రేవంత్ దిగ్భ్రాంతి





తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలుగు పత్రికా దిగ్గజం, ఈనాడు గ్రూప్స్ అధినేత, పద్మవిభూషణ్ గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని ముఖ్యమంత్రి అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు కి దక్కుతుందన్నారు. రామోజీరావు తెలుగువారి కీర్తిని దేశ స్థాయిలో చాటిన వ్యక్తిగా సీఎం కొనియాడారు. రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రిక నిర్వహణ ఒక సవాల్ అనుకునే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థానంలో నడపడం, ఈటీవీ స్థాపనతో టీవీ మీడియా రంగానికి దశాదిశా చూపిన దార్శనికుడు రామోజీరావు అని సీఎం అన్నారు. ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీరావుతో భేటీ ఐన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. రామోజీరావు లేని లోటు తెలుగు మీడియా రంగానికి, వ్యాపార రంగానికి తీరని లోటు అని సీఎం అన్నారు. అక్షర వీరుడు రామోజీరావు ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**అధికార లాంఛనాలతో అంత్యక్రియలు :**
రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ నుండే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, రాచకొండ కమిషనర్ కు సీఎస్ ద్వారా ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి . అలాగే రామోజీ కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రామోజీరావుకు నివాళులర్పించిన బిజెపి నేతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు ఫొటోకి పూలమాలవేసి నివాళులు అర్పించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్. అతి సామాన్య వ్యక్తిగా జీవితం ప్రారంభించి అనేక రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరిన రామోజీరావు గారి మరణం తీరని లోటు. వామపక్ష భావజాలం కలిగిన రామోజీరావు తన జీవితాంతం అత్యంత నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో బతికిన వ్యక్తి. తలపెట్టిన ఏ పనిలో అయినా సరే అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, నైతిక విలువలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడు. పత్రిక, సినిమా, టీవీ తదితర రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వకారణంగా నిలుస్తాయి. తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు చిరస్మరణీయులు అని కొనియాడారు. ఏ పని మొదలుపెట్టిన నష్టం వచ్చిన, కష్టం వచ్చిన లాభం నష్టం అనేదానికి పోకుండా సంపూర్ణంగా దాన్ని అమలు చేసేంతవరకు, పూర్తిస్థాయిలో నిర్మించేంతవరకు నిద్రపోని వ్యక్తి రామోజీరావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వ్యవస్థలో ఈనాడు పత్రిక ద్వారా అనేక రకాల చైతన్యపు మార్గాలు అందించినటువంటి వ్యక్తి రామోజీరావు ది అని అన్నారు.ఈ రాష్ట్రంలో మద్య నిషేధం కోసం జరిగిన ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి, ఒక గొప్ప ఉద్యమ నిర్మాణానికి నాంది పలికిన పత్రిక.. ఈనాడు పత్రిక. నిక్కచ్చిగా, నిజాయితీగా, ఎవరికి భయపడకుండా తనకంటూ ఒక వరువడి సృాఎష్టించినటువంటి పత్రికగా రామోజీరావు ప్రసిద్ధి చెందారు. తెలుగు ప్రజలు ప్రపంచంలో ఎక్కడున్నా కూడా ఈటీవీ వార్తలు చూడాలని వరువడి సృాఎష్టించి, అనేక భాషలలో దాన్ని విస్తరించిన వారు రామోజీరావు గారు. వ్యాపార రంగంలో గొప్పగా రాణించడమే కాకుండా, హైదరాబాదులో ఒక గొప్ప ఆణిముత్యం లాంటి రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించారు. వేలాది మందికి ఉద్యోగ కల్పనలో, లక్షలాదిమంది టూరిస్ట్ లను ఎట్రాక్ట్ చేయడంలో, వేల సినిమాలు నిర్మాణానికి తోడ్పాటు అందించిన వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు.

## రామోజీ మృతి పట్ల కేసీఆర్, హరీశ్, కేటీఆర్ సంతాపం





తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87) మృాఎతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృాఎతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు పేర్కొన్నారు. దీంతోపాటు బీఆర్ఎస్ నేత, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా రామోజీ మృాఎతి పట్ల సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రామోజీ గారి మరణం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని ఆయన నిజమైన దార్శనికుడని అభివర్ణించారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఎన్నో అసమానతలు ఉన్నప్పటికీ గొప్ప విజయాన్ని ఎలా సాధించవచ్చో ఆయన జీవితం, ప్రయాణం చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ క్రమంలో తెలుగు మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. గత దశాబ్దంలో నేను చాలాసార్లు సంభాషించే అవకాశాన్ని పొందానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృాఎదయపూర్వక సానుభూతి తెలువుతున్నట్లు ప్రకటించారు.

## రామోజీ రావు మృతి పట్ల కిషన్ రెడ్డి,
## బండారు దత్తాత్రేయ సంతాపం



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఇవాళ తెల్లవారుజామున ఆరోగ్య సమస్యలతో మృాఎతిచెందారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్ నానక్రామ్ గూడలోని స్టార్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణించారు. గుండెకు స్టెంట్ వేసి, ఐసీయూలో ఉంచినా ఫలితం లేకుండా పోయింది. ఆయన మృాఎతిపట్ల భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషనెడ్డి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర సంతాపం తెలిపారు. రామోజీరావు మృాఎతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం వ్యక్తం చేశారు. పాత్రికేయ రంగంలో రామోజీరావు చెరగని ముద్ర వేశారని దత్తాత్రేయ అన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటానికి విశేష కృాఎషి చేశారని, ఆ రంగంలో నూతన ఒరవడి సృాఎష్టించారని కొనియాడారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామోజీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు మరణం తీవ్ర విషాదానికి గురిచేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషనెడ్డి అన్నారు. మీడియా రంగానికి రామోజీరావు చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## కష్టపడి పని చేద్దాం

### రాకేశ్ రెడ్డికి ధైర్యం చెప్పిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నాకు ఓటుతో మద్దతుగా నిలిచిన పట్టభద్రులు అందరికి ధన్యవాదాలు, అందరి అంచనాలకు తగ్గట్టు భవిష్యత్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాను. మీ అంచనాలు చేరుకోలేకపోయినందుకు క్షమించండి అంటూ బీఆర్ఎస్ తరవున పోటీ చేసిన ఏనుగుల రాకేశ్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మీరు సాధ్యమైనంత వరకు కష్టపడ్డారు. ఫలితాలు ఎప్పుడు కూడా ఆశించినట్టుగా రావు. దృాఎఢంగా, పాజిటివ్గా ఉండండి. ఇదే కష్టాన్ని కొనసాగిద్దాం అని కేటీఆర్ రాకేశ్ రెడ్డి ధైర్యం ఇచ్చారు.

**రాకేశ్ రెడ్డి ట్వీట్ సారాంశం:** వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కు ప్రత్యేక హృాఎదయపూర్వక ధన్యవాదాలు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో నాకు ఓటుతో మద్దతుగా నిలిచిన పట్టభద్రులు అందరికి ధన్యవాదాలు, అందరి అంచనాలకు తగ్గట్టు భవిష్యత్ లో రెట్టింపు ఉత్సాహం తో పని చేస్తాను. మీ అంచనాలు చేరుకోలేకపోయినందుకు క్షమించండి. నాకు అడుగడుగునా అండగా నిలిచిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు హృాఎదయపూర్వక నమస్సులు. అలాగే మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, తాత మధుతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండ పరిధిలోగల నియోజకవర్గ ఇంచార్జిలకు, జిల్లా అధ్యక్షులకు, అతితక్కువ సమయంలో నన్ను గుండెలకు హత్తుకున్న బీఆర్ఎస్ శ్రేణులకు, పార్టీలకు అతీతంగా నాకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

నల్గొండ కేంద్రంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసి, అన్ని తామై నడిపించిన ఆత్మీయులు అన్న కంచర్ల భూపాల్ రెడ్డికి, ఆత్మీయ సోదరుడు నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి నా హృాఎదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి అంచనాలకు తగ్గట్టుగా భవిష్యత్లో పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీ కోసం, ప్రజల కోసం, పట్టభద్రుల కోసం నా శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తాను. మీ అందరికీ మాట ఇచ్చినట్టుగా ఎమ్మెల్సీగా చట్టసభలో నేను అడుగు పెట్టలేకపోయినప్పటికి, ప్రజా సభలో నిత్యం మీ పక్షాన కొట్లాడుతూనే ఉంటాను. ఈ ఓటమి తాత్కాలికమే, భవిష్యత్ గెలుపుకు బాటలు వేస్తూ నిబ్బరంగా సాగుదాం. జై తెలంగాణ.. జై భారత్ అంటూ ఏనుగుల రాకేశ్ రెడ్డి తన ట్వీట్ను ముగించేశారు.

## బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార థ్యంలో బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృాఎష్ణారావు తెలిపారు. టూరిజం ప్రమోషన్లో భాగంగా నాగార్జున సాగర్లోని బుద్ధవనాన్ని మంత్రి జూపల్లి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృాఎద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్లో తెలంగాణలోని బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృాఎషి చేస్తామన్నారు. భారతదేశానికి, ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృాఎతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. నాగార్జున సాగర్ను పర్యాటక కేంద్రంగా అభివృాఎద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి కృాఎష్ణారావు పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు
# పోస్టులను మంజూరు చేయాలి

● పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి టిపిటిఎఫ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు పోస్టులు మంజూరు చేయాలని టిపీటీ ఎఫ్ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ కోరారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి గతంలో ప్రభుత్వం ప్రకటించినట్లు పదివేల ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన బదిలీ, పదోన్నతుల షెడ్యూలును ఆహ్వానిస్తూనే బదిలీలు,పదోన్నతులు పారదర్శకంగా, మెరిట్ లిస్టులో ఎటువంటి అక్రమాలు జరగకుండా నిర్వహించాలని సూచించారు దీర్ఘకాలికంగా పెండిరగ్లో ఉన్న ఉపాధ్యాయుల పెండిరగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి మాట్లాడుతూ పెండిరగ్లో ఉన్న నాలుగు డి.ఎ.లను మంజూరు చేయాలని, పిఆర్సి కమిటీ రిపోర్టు ప్రకటిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండో పిఆర్సి వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా బడులలోజరుగుతున్న పనులకు పూర్తి బాధ్యత కమిటీలకే అప్పగించాలి. పనుల ఆలస్యంలో ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, డి.శ్రీనివాస్, పి. నారాయణమ్మ, ఎ.భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే.భోగేశ్వర్, యస్. కనకయ్య, మాడుగుల రాములు, గుంటి ఎల్లయ్య, ఆత్రం భుజంగరావులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో
## బీఎస్సీ ఆనర్స్ బయో మెడికల్ సైన్స్ కోర్సు ప్రారంభం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల మహేంద్ర హిల్స్ ఘట్కేసర్లో బీఎస్సీ ఆనర్స్ బయో మెడికల్ సైన్సెస్ కోర్సును ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ లో బైపీసీ పాస్ అయిన విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులు, దరఖాస్తు చేసుకోవడానికి మహేంద్రహిల్స్ కళాశాలను సంప్రదించగలరని కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయలక్ష్మి గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తం మీద కేవలం ఏడు కళాశాలలో మాత్రమే ఈ కోర్సు ఉంది అని అలాంటి చక్కని కోర్సు మహేంద్రా హిల్స్ ఘట్కేసర్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశపెట్టడం ఎంతో హర్షనీయం గర్వకారణం అని పేర్కొన్నారు.

# పాలకుల పంథా మారాలి


● లేని పక్షంలో ఉద్యమ పంథాను మార్చుతాం ● రాజకీయ పార్టీల మెడలు వంచి బీసీల డిమాండ్లను సాధించుకుంటాం ● కేంద్ర మంత్రివర్గంలో 50 శాతం బీసీలకు ఇవ్వాలి
● తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలి
● 13 బి.సి సంఘాల సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః కేంద్రప్రభుత్వం తమ పంథాను మార్చుకొని బీసీల డిమాండ్లను నెరవేర్చాలని, లేని పక్షంలో ఉద్యమ పంథాను మార్చుకుని దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాఎష్ణయ్య హెచ్చరించారు. రాజకీయ పార్టీలు బీసీ వ్యతిరేక వైఖరి విడనాడాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి కులాలకు చెందినవారు కావడంలో దేశంలో ఉన్న మెజార్టీ బీసీలు బిజెపి కి మద్దతు ఇచ్చారు. కావున కేంద్ర మంత్రివర్గంలో బీసీలకు 50% మంత్రి పదవులు, ముఖ్యమైన శాఖలు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో 13 బి.సి సంఘాల సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, గుజ్జ కృాఎష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృాఎష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు మెజార్టీ శాతం నరేంద్ర మోడీని చూసి ఓట్లు వేశారు. అందుకే 8 సీట్లు గెలిచారు. మన రాష్ట్రంలో 3 మంత్రి పదవులు బీసీలకు కేటాయించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీల డిమాండ్లు నెరవేర్చడానికి ప్రత్యేక దృాఎష్టి పెట్టాలని కోరారు. మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వడంతో కాకుండా దేశంలోనే బీసీలకు 70 కోట్ల మందికి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృాఎద్ధికి విధానపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేకత మార్చుకోవాలని ఆర్. కృాఎష్ణయ్య హెచ్చరించారు. బీసీలకు ఏ రంగంలో కూడా ప్రజాస్వామిక విద్యా, ఉద్యోగ, ఆర్థిక వాటా ఇవ్వలేదన్నారు. అలాగే రాజకీయ, పారిశ్రామిక జనాభా ప్రకారం వాటా ఇవ్వడం లేదు. 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం చేశారు. ఇప్పటికీ కూడా న్యాయం చేయాలని ఆలోచించడం లేదు.

అణిచివేత, దోపిడీ, పీడన, వివక్ష, అన్యాయం, బానిసత్వకు వ్యతిరేకంగా మానవ జాతీ తిరుగుబాట్లు జరుగుతున్న చరిత్రను మనం చూస్తున్నాం. భారతదేశంలో అనేక సెంటిమెంట్లతో ఇంకా ప్రజలను తప్పుదారి పట్టించడం, మధ్య పెడుతామనే ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజలను అన్ని రంగాలలో అభివృాఎద్ధి పరచాలని దృాఎఢ నిర్ణయం చేయడానికి జాతీయ పార్టీలు ముందుకు రావాలని ముఖ్యంగా బీజేపీ పార్టీ రావాలని ఆర్ కృాఎష్ణయ్య కోరారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన ఈ దేశంలో పేద బీసీ కులాలకు అన్ని రంగాలలో సమాన వాటా లభించడం లేదు. ఇంకా ఈ దేశంలో ప్రపంచ బ్యాంక్ సర్వే ప్రకారం 49 శాతం జనాభా పేదరికం క్రింద జీవిస్తున్నారు. 29 శాతం ప్రజలు నిరక్ష రాశ్యులుగా చదువుకో నోచుకోకుండా ఉన్నారు. బీసీ జాబితాలోని 2652కులాలలో 1849 కులాలు ఎస్సెస్సీ వరకు కూడా చదువుకోలేదు. ప్రపంచంలో అన్ని దేశాలు శరవేగంతో అభివృాఎద్ధి చెందుతుంటే మనదేశంలో నిరక్షరాస్యత, పేదరికం, అమాయకత్వం ప్రజలు నలిగిపోతున్నారు. కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారుతున్న బి.సి.ల వాటా బి.సి.లకు లభించడం లేదు. అందుకోసం పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.కేంద్రంలో బి.సి లకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ స్కీములు మరియు ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీములకు సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 60శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలి. దేశ వ్యాప్తంగా బి.సి హాస్టళ్ళు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

జాతీయ బి.సి ఫైనాన్స్ కార్పోరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేయాలి. బి.సి కార్పొరేషన్ బడ్జెట్ ఏటా 50 వేల కోట్లు కేటాయించి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుంచి 50 లక్షల వరకు 80 శాతం సబ్సిడితో రుణాలు మంజూరు చేయాలని కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్లు నెరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్, రాజేందర్ జిల్లపల్లి అంజి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేష్ బీసీ నాయకుడు నందగోపాల్ విద్యార్థి నాయకుడు రామకృాఎష్ణ అనంతయ్య , ఉదయ్ నేత, మహిళా నాయకురాలు జయంతి, నిఖిల్, రాజ్ కుమార్ , ప్రీతం తదితరులు పాల్గొన్నారు.








# అస్తమించిన 'ఉషాకిరణాలు'


**ఆధునిక జర్నలిజానికి పితామహుడు.. తెలుగు జాతి గర్వించదగ్గ మేరునగధీరుడు..**

**పత్రికా రంగంలో ఉన్నత విలువల అక్షర ఆదిత్యుడు..**

**ఆఖరి క్షణం వరకు శ్రమనే ఊపిరిగా జీవించిన నిత్య కృషివలుడు..**

**లక్షలాదిమంది ఉద్యోగులకు విలువలతో కూడిన జీవితాన్ని అందించిన మహానీయుడు..**

**క్రమశిక్షణ గల అక్షర సైనికులను తీర్చి దిద్దిన మహానేత...**



రంగం ఏదైనా ప్రింటు మీడియా అయినా... ఎలక్ట్రానిక్ మీడియా అయినా... వెండి తెర అయినా బుల్లి తెర అయినా...ఆయన ముద్ర చెరపలేనిది... 4 దశాబ్దాలు కి పైగా అధికార పక్షాల తప్పుల ను తన పత్రిక ద్వారా .. టీవీ ఛానల్ ద్వారా ఎండ కడుతూ..ప్రజల గొంతుకై...ప్రజా గళాన్ని కలం ద్వారా వినిపించిన నిజమైన ప్రతి పక్ష... ప్రజా పక్ష నాయకుడు... తన సంస్థల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన నిజమైన ఎంటర్ప్రెన్యుయర్..తన దక్షత తో ఎంచుకున్న ప్రతీ రంగం లో అగ్రగామి గా ఎదిగిన నిజమైన వ్యాపార వేత్త...చిన్న చిత్రాలకి నిర్మాతలు దొరక్క ఇబ్బంది పడుతున్న కొత్త దర్శకుల కి నేనున్నా అని ముందుకొచ్చి వాళ్ళ సినిమాలు నిర్మించిన నిజమైన నిర్మాత...చిన్న చిన్న దర్శకుల ప్రతిభ వెలికి తీయటం లో ఆయనికి ఆయనే సాటి ..అది వెండి తెర అయినా బుల్లి తెర అయినా....అన్నదాత మ్యాగ జైన్ అన్నదాత ప్రోగ్రామ్ ద్వారా రైతుల సమస్యలు నూతన సాగు పద్దతులు..వివరించే రైతు పక్షపాతి... శత్రువుల్ని సైతం ప్రేమించే గుణం ఉన్న అజాత శత్రువు ఆయన..తెలుగు జాతి అభివృద్ధి లో ఆయనకు ఆయనే సాటి....ఆయన భౌతికంగా గా దూరం అయినా...తెలుగు జాతి పైన ఆయన ముద్ర చెరప లేనిది...

మీడియా అంటే ఒక వ్యాపారం కాదు! సమాజాన్ని జాగృతం చేసే సామాజిక మాధ్యమం! రామోజీరావు దాన్నే నమ్మారు! 1969లో అన్నదాత మాస పత్రిక ద్వారా మీడియా రంగంలో తొలి అడుగువేశారు. రైతు కుటుంబంలో పుట్టిన రామోజీరావు కర్షక లోకానికి అందించిన కరదీపికే అన్నదాత! దాని ద్వారా వ్యవసాయ వైజ్ఞానికకేంద్రాలు, కర్షకులకు మధ్య తిరుగులేని వారధి నిర్మించారాయన. సేద్యంలో అధునాతన విధానాలు, సాంకేతిక పద్ధతులు, కొత్త యంత్రాలపై ఎనలేని సమాచారం ఇచ్చారు. తెలుగు రైతుల్ని మూసవిధానాలు వదిలేసి ప్రయోగాల బాటపట్టించింది. కోట్లాది మంది రైతులకు వ్యవసాయ విజ్ఞాన ఫలాలు అందించింది

## ఒక వ్యక్తి నుంచి వ్యవస్థగా

రామోజీరావు.. అసలు పేరు చెరుకూరి రామయ్య.. ఆయన మీడియా ప్రపంచంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు.. చిన్నపాటి బిజినెస్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం.. అంచెలంచెలుగా ఎదిగింది. ఒక వ్యక్తి నుంచి వ్యవస్థగా మారారు.. ఒక రైతు బిడ్డగా ప్రారంభమైన రామోజీరావు ప్రయాణం మహా సామ్రాజ్యాధినేత ఎదిగారు. ఇందులో ఆయన ఎన్నో ఒడిదుడుకులు చూశారు. అయిన ఎక్కడా తలవంచిందిలేదు. వెనక్కి తగ్గింది లేదు. పోరాట స్ఫూర్తితోనే అన్ని కష్టనష్టాలను ఎదుర్కొన్నారు.

## ప్రపంచానికి తెలుగు రుచులు

ముఖ్యంగా.. తెలుగువారి వంటకాల రుచులను రామోజీరావు ప్రపంచానికి పరిచయం చేశారు. 1980 ఫిబ్రవరిలో ప్రియా ఫుడ్స్‌ను ప్రారంభించారు. ప్రియా పచ్చళ్లు, స్నాక్స్ విని యోగదారుల మనసును దోచుకున్నాయి. అత్యున్నతమైన నాణ్యతతో వందల రకాల ఉత్పత్తులను ప్రియా ఫుడ్స్ ద్వారా తీసుకొచ్చి.. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలకు సరఫరా చేశారు. ఆహార ఉత్పత్తుల రంగంలో ప్రియా ఫుడ్స్‌కు అనేక రాష్ట్ర, జాతీయ పురస్కారాలు లభించాయి.

## ఈనాడుతో ఆరంభమై...


తెలుగు మీడియా మూసధోరణిలో సాగుతున్న టైంలో ఈనాడు దినపత్రిని 1974 ఆగస్టు 10న స్థాపించారు. విశాఖలో చిన్న భవనంలో ప్రారంభమైన ఈనాడు దినపత్రిక సంచలనంగా మారింది. అతి కొద్ది కాలంలోనే తెలుగు వారి మనసులకు దగ్గరైంది. అదే తెలుగునాట అత్యధిక సర్క్యులేషన్‌తో పాఠకాదరణ పొందిన ఈనాడు. విశాఖపట్నం కేంద్రంగా పురుడుపోసుకుంది

**ప్రపంచంలో ఎంతమంది మీడియా అధినేతలున్నా ఆయన ముద్ర ప్రత్యేకం! మీడియా ద్వారా ఒక జాతిని, భాషను ప్రభావితం చేసిన అసలు సిసలు పాత్రికేయుడు రామోజీరావు. నిత్యం సత్యం నినదించే ఈనాడు, తెలుగువారి టీవీ ఈటీవీ, అరచేతికి సమాచారమిచ్చే ఈటీవీ భారత్! ఇలా ఒకటేంటి, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ ఆయన ఏ మాధ్యమంలో అడుగుపెట్టినా అదో సంచలనం. నిత్య నూతనం! అనేక ప్రయోగాలతో, మీడియా రంగంలో సరికొత్త సాహసాలు చేసిన యోధుడు రామోజీరావు**

ఈనాడు. తేనెలొలికే తెలుగు భాషకు అక్షర పాత్రైంది. నిత్యనూతన మార్పులకు.. అక్షయ పాత్ర అయింది. తెలుగు నేల తన చుట్టూ తాను తిరుగుతూ, ఈనాడు చుట్టూ తిరగడం మొదలుపెట్టింది. దానికి కారణం మార్పు ఒక్కటే శాశ్వతమని రామోజీరావు మనసారా నమ్మడం. ప్రజా సమస్యల పట్ల నిబద్ధత నిత్యం నిజానికి కట్టుబడే నిష్ఠలే ప్రాథమిక లక్షణాలుగా పునికి పుచ్చుకున్న ఈనాడు తెలుగు పాఠకుల దినచర్యలో భాగమైంది. నిత్యం ఉషోదయానికి ముందే సత్యం నినదించుగాక! ఈనాడునిర్వహణలో రామోజీరావు ఆచరించిన సిద్ధాంతమిదే. ఆ సిద్ధాంతం తెలుగు పత్రికల గతినే మార్చింది. ఈనాడు రాకముందు పత్రికలు ఏ మధ్యాహ్నానికో, సాయంత్రానికో గానీ పాఠకు డికి చేరేవి కావు. ఆ పరిస్థితిని మార్చేశారు రామోజీరావు! పత్రిక బట్వాడా వ్యవ స్థ నుంచి ఏజెంట్ల నియామకం వరకూ అన్ని రంగాల్లోనూ కొత్త ఒరవడి సృష్టిం చారు. తెల్లవారక ముందే దినపత్రికను పాఠకుడి ఇంటికి చేర్చే అధ్యాయానికి రామోజీరావే నాందిపలికారు. జాతీయ,.. అంతర్జాతీయ వార్తలు, నేతల ప్రకట నలు, బహిరంగసభల్లోప్రసంగాలతో నింపేసే మూసధోరణికి ముగింపు పలికింది ఈనాడు. తెలుగు జర్నలిజాన్ని పల్లె బాట పట్టించింది. ఈనాడుతోపాటు సితార, సినీ పత్రిక, విపుల, చతుర, తెలుగువెలుగు, అన్నదాత, ఈటీవీ ఎంటర్‌టైన్‌మెంట్, ఈటీవీ న్యూస్ ఛానల్స్, ఈటీవీ భారత్, ప్రియా ఫుడ్స్, రామోజీ ఫిల్మ్ సిటీ, మయూరీ ఫిల్మ్‌డిస్ట్రిబ్యూషన్, ఉషాకిరణ్ మూవీస్, మార్గదర్శి ఇలా పెట్టిన ప్రాజెక్టును 100 శాతం విజయంతో తనకంటూ ప్రత్యేక ఒరవడి సృష్టించుకున్నారు.

### పనిలోనే విశ్రాంతి

పనిలోనే విశ్రాంతి ఇది రామోజీరావు వర్కింగ్ స్టైల్. చివరి శ్వాస వరకు అదే పంథాను సాగించారు. నలుగురికి నచ్చేది ఆయనకు అసలు నచ్చదు కొత్తగా ఆలోచించాలని చెబుతుంటారు. ఆయన చేపట్టిన ప్రాజెక్టులే అందుకు ఉదాహరణలు .. జనాల మనసులకు దగ్గరగా ఉండే ప్రాజెక్టు చేపట్టడం ఆయన స్టైల్. ఈనాడు మొదలు కొని ఈటీవీ భారత్, బాలభారతం అన్నీ కూడా అదే పంథాలో వచ్చినవే. ప్రతి ప్రాజెక్టు చిన్న పిల్లల మాదిరిగా దగ్గరుండి బాగోగులు చూసుకోవడం ఆయనకు చాలా ఇష్టం.



## ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అక్షర యుద్ధం

1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కూలదోసినప్పుడు ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఈనాడు అక్షర యుద్ధం చేసింది. 2003 లో అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రకు విస్తృత కవరేజి ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలో జరిగిన కుంభ కోణాల్ని బహిర్గతం

## సందేశాత్మక చిత్రాల నిర్మాతగా

రామోజీరావు తీసిన సినిమాల్లో కూడా కచ్చితంగా సందేశం ఉంటుంది. ఒక మయూరీ, ప్రతిఘటన ఇలాంటి సినిమాలు తెలుగు చలనచిత్ర రంగంలోనే ట్రెండ్ సెట్టర్స్‌గా నిలిచేవి. అవే కాకుండా నువ్వే కావాలి"చిత్రం"ఆనందం లాంటి యూత్ ఓరియెంటెడ్ చిత్రాలు నిర్మించాలన్నా ఆయన తర్వాతే ఎవరైనా. భారతీయ చలనచిత్ర రంగాన్ని నూతన శిఖరాలకు చేర్చారు రామోజీరావు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్ ద్వారా ఎంతోమంది నటులు పరిచయమై ఎంతోమంది నటులు, అగ్రశ్రేణి తారలుగా ఎదిగారు. భారతీయ చలనచిత్ర రంగాన్ని నూతన శిఖరాలకు చేర్చారు రామోజీరావు. ఈటీవీ మీటీవీ అంటూ బుల్లితెరపై అద్భుతాలు సృష్టించారు రామోజీరావు. 1995 ఆగస్టులో తెలుగు ప్రేక్షకుల కోసం ఈటీవీ ప్రారంభించారు. సీరియల్స్ ద్వారా వేలమంది నటీనటులను బుల్లితెరకు పరిచయం చేశారు రామోజీరావు. తక్కువ సమయంలోనే జాతీయస్థాయి నెట్‌వర్క్‌గా ఈటీవీ విస్తరించింది. ప్రతిక్షణం ప్రపంచ వీక్షణం పేరిట 13 భాషల్లో వార్తలు అందించారు రామోజీరావు.



చేసింది. 2019లో జగన్ పాదయాత్రకూ,.. ఈనాడు కవరేజ్ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక జగన్ అరాచకాలను ఎండగట్టి నవ్యాంధ్రలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో తనవంతు పాత్రపోషించింది. త్వరలోనే రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక యాభై ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఆగస్టు 18కి ఈనాడు దినపత్రి స్థాపించి 50 ఏళ్లు పూర్తి కానుంది. దాన్నిగ్రాండ్‌గా చేయాలని భావిస్తున్న టైంలో ఇలా రామోజీరావు అస్తమయం ఆ కుటుంబాన్ని కుంగదీస్తోంది. ఒకప్పుడు.. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన రామోజీరావు.. అనతీకాలంలోనే.. రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించి.. జర్నలిజం, సినీరంగంతోపాటు.. దిగ్గజ వ్యాపారవేత్తగా నిలవటం తెలుగుజాతికి నిలువెత్తు నిదర్శనంగా నిలచారనటంలో సందేహంలేదు.

## మినీ ఎడిషన్లు పెనువిప్లవం

పాఠకుల అభిరుచికి పట్టంకడుతూ నిత్యనూతనంగా ముందుకు సాగడమే ఈనాడు ప్రయాణం. ఆ క్రమంలో ఎడిషన్‌లో ఎన్నోమార్పులు జరిగాయి. అవి ప్రజలకు మరింత చేరువవుతూనే

విశాఖలో తొలి ఎడిషన్ ప్రారంభమైన నాలుగేళ్లకేసర్క్యులేషన్‌లో అప్పటి అగ్రగామి పత్రిక ఆంధ్రప్రభను దాటేసింది ఈనాడు! ఇకఏనాడూ వెనుదిరిగి చూసిందిలేదు! అంతకంతకూ పాఠకాదరణ పెంచుకుంటూ సర్క్యులేషన్‌లో మరే తెలుగు దినపత్రికా అందుకోలేని సరికొత్త శిఖరాలను ముద్దాడింది. దీనికి కారణం రామోజీరావు చేసిన అనేక ప్రయోగాలే. ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది జిల్లా ఎడిషన్లు! స్థానిక వార్తలకు ప్రాధాన్యం ఇచ్చేలా, అట్టడుగువర్గాల సమస్యలకు అద్దం పట్టేలా రామోజీరావు తెచ్చిన మినీ ఎడిషన్లు పెనువిప్లవాన్నే సృష్టించాయి. పత్రికా ప్రకటనల రంగంలోనూ ఈనాడు ట్రెండ్ ఫాలో కాకుండా కొత్తట్రెండ్ సృష్టించింది.

## ఉద్యమాలకు ఊతంగా

1992లో నెల్లూరు జిల్లా దూబగుంటలో సారాపై కన్నెర్ర చేసిన మహిళలకు బాసటగా నిలిచి రాష్ట్ర వ్యాప్తంగా సారా ఉద్యమానికి ఊతమిచ్చింది ఎవరో వస్తారు? ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తమ సమస్యలు తామే పరిష్కరించుకునేలా 1995లో ఈనాడు చేపట్టిన శ్రమదానోద్యమం ఊళ్లకు ఊళ్లను భాగస్వాముల్ని చేసింది. చెరువుల్లో పూడిక తీత,. రోడ్ల మరమ్మతులు, కాలువల మరమ్మతులకు గ్రామస్థులు స్వచ్ఛందంగా కదిలేలా స్ఫూర్తినింపింది. తుపానుల వంటి ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు బాసటగా నిలవడం ఈనాడులోని మానవత్వానికి నిదర్శనం. తుపాన్ల సమయంలో సంస్థ రిలీఫ్ ఫండ్ ప్రకటించడడం పాఠకులూ బాధితులకు ఆపన్నహస్తం అందించేలా ప్రోత్సహించడం, ఆ వచ్చిన మొత్తంతో ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా తుపాను బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం.. రామోజీ మార్క్ మానవత్వం.

## సినీ, టీవీ రంగాల్లో

సినీ, టీవీ రంగాల్లో రామోజీరావు చెరగని ముద్ర వేశారు. ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్‌పై..పలు సినిమాలు, టీవీ సీరియళ్లు నిర్మించారు రామోజీరావు. శ్రీవారికి ప్రేమలేఖ, మయూరి, మౌనపోరాటం, ప్రతిఘటన, పీపుల్స్ ఎన్‌కౌంటర్, అశ్వని, చిత్రం, మెకానిక్ మామయ్య..ఇష్టం, నువ్వేకావాలి, ఆనందం, ఆకాశవీధిలో వంటి సినిమాలను నిర్మించారు. మూడుముక్కలాట, నిన్నుచూడాలని, తుఝె మేరీ కసమ్, వీధి, నచ్చావులే, నిన్ను కలిశాక.. సినిమాలు నిర్మించిన రామోజీరావు..ఆ రంగానికి విశేషమైన సేవలందించారు.

**– బి.వి.రమణ, 94407 40015**



## అభిషేక్ శర్మ విధ్వంసం.. 25 బంతుల్లో మెరుపు సెంచరీ

సన్రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ తన సూపర్ ఫామ్ను కొనసాగిస్తున్నాడు. ఎస్ఆర్హెచ్ తరఫున విధ్వంసకర బ్యాటింగ్ చేస్తూ రికార్డులు బద్దలు కొట్టిన అభిషేక్ అదే జోరును ఐపీఎల్ అనంతరం సాగిస్తున్నాడు. గుర్గావ్ వేదికగా జరిగిన క్లబ్ మ్యాచ్లో మెరుపు శతకం బాదాడు. 25 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. వన్డౌన్లో వచ్చిన అభిషేక్ శర్మ 26 బంతుల్లో 103 పరుగులు చేసి వెనుదిరిగాడు. 14 సిక్సర్లు, నాలుగు ఫోర్లతో ప్రత్యర్థి బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డాడు. 396 స్ట్రైక్రేటుతో పరుగులు చేశాడు. అయితే ఇది అధికారిక మ్యాచ్ కానప్పటికీ అభిషేక్ సెంచరీ గురించి నెట్టింట చర్చ సాగుతోంది. అతి త్వరలోనే ఈ యువ ఆల్రౌండర్ టీమిండియాలో అవకాశం దక్కించుకుంటారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఐపీఎల్-2024లో సన్రైజర్స్ హైదరాబాద్ ఫైనల్ చేరడంలో 23 ఏళ్ల అభిషేక్ శర్మ కీలక పాత్ర పోషించాడు.

తన ఓపెనింగ్ పార్టనర్ ట్రావిస్ హెడ్తో కలిసి పరుగుల వరద పారించాడ. కొద్దిసేపు క్రీజులో ఉన్నప్పటికీ అభిషేక్ ప్రత్యర్థి జట్టు కోలుకోలేని నష్టాన్ని చేసి వెళ్తుంటాడు. అభిషేక్ ఊచకోతకు ఎస్ఆర్హెచ్ పవర్ప్లేలో ఏకంగా 125 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. అంతేగాక ఈ సీజన్లో సన్రైజర్స్ సాధించిన 250+ స్కోరులో అభిషేక్ది ప్రధాన పాత్ర. అభిషేక్ బ్యాటింగ్తో పాటు బంతితోనూ జట్టుకు ఉపయోగపడుతుంటాడు. అందుకే ఈ యువ బ్యాటర్ను టీ20 ప్రపంచకప్లో భారత జట్టుకు ఎంపిక చేయాలని మాజీ క్రికెటర్లు సూచించారు. కానీ సెలక్టర్లు అభిషేక్కు అవకాశం ఇవ్వలేదు. అయితే టీ20 వరల్డ్ కప్ అనంతరం టీమిండియా ఆడనున్న జింబాబ్వే, శ్రీలంక సిరీస్లో అభిషేక్ చోటు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. కాగా, ఐపీఎల్-2024లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో ఈ యువ ఓపెనర్ టాప్-10లో ఉన్నాడు. 16 మ్యాచ్లో 32 సగటు, 204 స్ట్రైక్రేటుతో 484 పరుగులు చేశాడు.




### భారత్కు భారీ షాక్..

# గేమ్ ఛేంజర్కు గాయం



క్రికెట్ ప్రపంచమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ పోరుకు రంగం సిద్ధమైంది. న్యూయార్క్లోని నాసా కౌంటీ క్రికెట్ స్టేడియంలో రాత్ర 8 గంటలకు ఈ హై వోల్టేజ్ వార్ ప్రారంభం కానుంది. అయితే ఈ ఆసక్తికర మ్యాచ్ ముంగిట టీమిండియాకు షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి గాయపడ్డాడు. ఐర్లాండ్తో జరిగిన తొలి మ్యాచ్లో రోహిత్ గాయపడిన విషయం తెలిసిందే. లిటిల్ వేసిన బంతి రోహిత్ భుజానికి బలంగా తాకింది. అనంతరం రిటైర్ట్ హట్గా వెనుదిరిగాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం హిట్ మ్యాన్ మాట్లాడుతూ గాయం గురించి చెందాల్సిన పనిలేదని వివరణ ఇచ్చాడు. మరోవైపు సుదీర్ఘంగా సాగే టీ20 వరల్డ్ కప్ను దృష్టిలో ఉంచుకుని రోహిత్కు పాకిస్థాన్ మ్యాచ్లో విశ్రాంతి ఇవ్వనున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆ వార్తలకు బ్రేక్లు వేస్తూ రోహిత్ శర్మ గాయం నుంచి కోలుకుని ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. నెట్స్లో సాధన చేశాడు.

అయితే ప్రాక్టీస్లో రోహిత్ శర్మకు మరో గాయమైనట్లు తెలుస్తోంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ కావడంతో రోహిత్ చేతివేళ్లకు గాయమైందని సమాచారం. దీంతో వెంటనే రోహిత్ ప్రాక్టీస్ ఆపేశాడు. అయితే కాసేపటి తర్వాత కొద్దిసేపు సాధన చేసి మైదానాన్ని వీడినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ గాయంపై బీసీసీఐ అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒకవేళ రోహిత్ పాకిస్థాన్ మ్యాచ్కు దూరమైతే టీమిండియాకు అది తీవ్ర ప్రతికూలాంశమే. యూఎస్ఏలోని కఠిన పిచ్లపై ఈ గేమ్ ఛేంజర్ మ్యాచ్ను ఒంటిచేత్తో మలుపుతిప్పగలడు. కాగా, హిట్మ్యాన్ గైర్హాజరీ అయితే జట్టు పగ్గాలను వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య అందుకునే అవకాశాలూ ఉన్నాయి. అలాగే విరాట్ కోహ్లితో కలిసి యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్ ఆరంభించే ఛాన్స్ ఉంటుంది. టీ20 వరల్డ్ కప్-2024లో భారత జట్టు ఓపెనర్లుగా రోహిత్-కోహ్లి కలిసి బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.



# ఫైనల్లో అల్కారజ్

ఫ్రెంచ్ ఓపెన్లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కారజ్ ఫైనల్కు దూసుకెళ్లాడు. నువ్వానేనా అన్నట్లుగా ఆద్యంతం రసవత్తరంగా సాగిన మెన్స్ సింగిల్స్ సెమీఫైనల్లో ఇటలీ టెన్నిస్ ప్లేయర్ జానిక్ సినర్పై అల్కారజ్ 2-6, 6-3, 3-6, 6-4, 6-3తో విజయం సాధించాడు. ఫ్రెంచ్ ఓపెన్లో టైటిల్ పోరుకు అర్హత సాధించిన అల్కారజ్ తన కెరీర్లో మూడో టైటిల్పై కన్నేశాడు. 21 ఏళ్ల అల్కారజ్ 2022లో యూఎస్ ఓపెన్, 2023లో వింబుల్డన్ ఓపెన్లో విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. మూడు కోర్టులపై టైటిల్ ఫైట్కు చేరిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. 2022లో హార్డ్ కోర్ట్ (యూఎస్ ఓపెన్), గతేడాది గ్రాస్ కోర్ట్ (వింబుల్డన్) టైటిళ్లు అందుకున్నాడు. అయితే తొలి సెట్లో అల్కారజ్ వెనుకంజలో నిలిచాడు. రెండో సీడ్ సినర్ ఆది నుంచి దూకుడు ప్రదర్శించి మొదటి సెట్లో 4-0తో ఆధిపత్యం చెలాయించాడు.

ఆ తర్వాత అల్కారజ్ ప్రతిఘటించి సెట్ను 2-6తో కోల్పోయాడు. అదే పోరాట పటిమను కొనసాగిస్తూ రెండో సెట్ను గెలిచాడు. కానీ మూడో సెట్లో సినర్పై చేయి సాధిచంచడంతో పోరు రసవత్తరంగా సాగింది. కాగా, అల్కారజ్ ఎలాంటి పొరపాటు చేయకుండా చివరి రెండు సెట్లలో పైచేయి సాధించి సెమీస్ నెగ్గాడు. **ఇవాళ ఉమెన్స్ సింగిల్స్ ఫైనల్ :** ఫ్రెంచ్ ఓపెన్లో నేడు మహిళల సింగిల్స్ తుదిపోరు జరగనుంది. సాయంత్ర 6 గంటలకు ప్రారంభమయ్యే టైటిల్ పోరులో ఇగా స్వైటెక్-జాస్మిన్ పౌలీని తలపడనున్నారు. స్వైటెక్కు ఇప్పటికే మూడు సార్లు ఫ్రెంచ్ ఓపెన్ గెలిచింది. 2020, 2022, 2023లో టైటిల్ నెగ్గింది. గత రెండు సార్లు వరుసగా గెలిచిన స్వైటెక్ హ్యాట్రిక్పై కన్నేసింది. మరోవైపు పౌలీని తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ను సాధించాలని ఉవ్విళ్లూరుతోంది.



## కెనడా సంచలన విజయం

టీ20 ప్రపంచకప్ 2024లో కెనడా ఎట్టకేలకు విజయాన్ని నమోదు చేసింది. ఐర్లాండ్తో శుక్రవారం జరిగిన మ్యాచ్లో సమష్టిగా రాణించిన కెనడా.. 12 పరుగులు తేడాతో గెలుపొందింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే కెనడాకు ఇది తొలి విజయం. ఈ గెలుపుతో కెనడా పాయింట్స్ టేబుల్లో మూడో స్థానానికి దూసుకొచ్చింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 137 పరుగులు చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో నికోలస్ కిర్టన్(35 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సతో 49) తృాటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకోగా.. శ్రేయస్ మొవ్వ(36 బంతుల్లో 3 ఫోర్లతో 37) కీలక ఇన్నింగ్స్ ఆడారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫమయ్యారు.

ఐర్లాండ్ బౌలర్లలో క్రైగ్ యంగ్, బ్యారీ మెక్కార్తీ రెండేసి వికెట్లు తీయగా.. మార్క్ అడైర్, గారెత్ డెలానీ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసి ఓటమిపాలైంది. జియోర్జ్ డాక్రెల్(22 బంతుల్లో 29 నాటౌట్), మార్క్ అడైర్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 34) రాణించారు. కెనడా బౌలర్లలో డిలాన్ హేలైర్(2/18), జెర్మీ గోర్డాన్(2/16) రెండేసి వికెట్లు తీసారు.

## స్థాయికి తగిన ప్రదర్శన చేయలేకపోయాం :కేన్ విలియమ్సన్



టీ20 వరల్డ్ కప్-2024ను ఘనంగా ప్రారంభించాలనుకున్న న్యూజిలాండ్కు బిగ్ షాక్ తగిలింది. అఫ్గానిస్థాన్ చేతిలో 84 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. గయానా వేదికగా శనివారం జరిగిన మ్యాచ్లో అన్ని విభాగాల్లో విఫలమై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. టీ20 ప్రపంచకప్లో పరుగుల పరంగా న్యూజిలాండ్కు ఇదే అతి పెద్ద ఓటమి. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 159 పరుగులు చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్ (80; 56 బంతుల్లో, 5 ఫోర్లు, 5 సిక్సర్లు) విజృంభిచాడు. ఇబ్రహీం జద్రాన్ (44; 41 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), అజ్మతుల్లా (22; 13 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు) రాణించారు. కివీస్ బౌలర్లలో బౌల్ట్ (2/22), మ్యాట్ హెన్రీ (2/37) చెరో రెండు వికెట్లు, ఫెర్గూసన్ (1/28) ఓ వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో న్యూజిలాండ్ 15.2 ఓవర్లలోనే 75 పరుగులకు కుప్పకూలింది. గ్లెన్ ఫిలిప్స్ (18; 18 బంతుల్లో, 2 ఫోర్లు), హెన్రీ (12; 17 బంతుల్లో) మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నారు. ఫజాల్లా ఫరూకీ (4/17), రషీద్ ఖాన్ (4/17) చెరో నాలుగు వికెట్లతో విజృంభించారు. మహ్మద్ నబీ (2/16) రెండు వికెట్లు తీశాడు. కాగా, మ్యాచ్ అనంతరం ఓటమికి గల కారణాలను న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వివరించాడు. అన్ని విభాగాల్లో తమ జట్టుపై అఫ్గానిస్థాన్ పైచేయి సాధించిందని అన్నాడు. మొదటి పది ఓవర్లలో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయామని, తమ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేకపోయామని తెలిపాడు. వెస్టిండీస్తో జరిగే తర్వాతి మ్యాచ్ బలంగా పుంజుకుంటామని విలియమ్సన్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

### సూపర్-8కు అర్హత సాధించే

# పసికూనలు ఇవే!




టీ20 వరల్డ్ కప్-2024లో రోజురోజుకో సంచలనాలు నమోదవుతున్నాయి. వ్యాఖ్యాతలు, విశ్లేషకుల అంచనాలు తలకిందులవుతున్నాయి. బలమైన జట్లు ఘోర పరాజయాలను చవి చూస్తున్నాయి. అండర్డాగ్స్గా బరిలోకి దిగిన టీమ్స్ సంచలన విజయాలు సాధిస్తున్నాయి. స్వల్ప స్కోరులు నమోదవుతున్నప్పటికీ, బంతి బ్యాటు మధ్య భీకరంగా సాగుతున్న పోరులతో ఈ ప్రపంచకప్ అత్యంత ఆసక్తికరంగా మారింది. దీంతో మెగాటోర్నీ ప్రారంభానికి ముందు ఉన్న అంచనాలు క్రమంగా మారిపోతున్నాయి. సూపర్-8కు అర్హత సాధించే టీమ్స్ కొత్త ప్రిడిక్షన్స్ మొదలయ్యాయి. మెగా టోర్నీ సూపర్-8 క్వాలిఫై కోసం ఇరవై దేశాలు మొత్తంగా 40 మ్యాచ్లు ఆడనున్నాయి. ఇప్పటికీ 15 మ్యాచ్లు పూర్తయ్యాయి. దీంతో ఇప్పుడే తదుపరి దశకు అర్హత సాధించే జట్లు ఏవని తేల్చడం అసాధ్యమే. కానీ కొన్ని పసికూన జట్లు సూపర్-8 రేసులో ముందంజలో ఉన్నాయి. బెర్త్ను దాదాపు ఖరారు చేసుకున్నాయి.

**అగ్రరాజ్యం అమెరికాకు అవకాశం :** గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్ సూపర్-8కు అర్హత సాధిస్తాయని భావించారంతా. కానీ యూఎస్ఏ చేతిలో పాకిస్థాన్ ఓటమి పాలవ్వడంతో సమీకరణాలు మారిపోయాయి.

అమెరికా ఆడిన రెండింట్లో గెలిచి నాలుగు పాయింట్లతో టేబుల్ టాప్లో ఉంది. భారత్, ఐర్లాండ్తో జరగనున్న మ్యాచ్లో ఓ విజయం సాధిస్తే తదుపరి దశకు వెళ్లడానికి యూఎస్ఏకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే సూపర్ ఓవర్లో పాక్పై గెలవడంతో అమెరికాకు నెట్రన్రేటు పెరగలేదు. సూపర్-8 క్వాలిఫికేషన్పై నెట్రన్రేటు ప్రభావం చూపే అవకాశాలూ ఉంటాయి.

**గ్రూప్-బీలో వరుణుడి ఎఫెక్ట్ :** ఇంగ్లండ్తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో స్కాట్లాండ్ మూడు పాయింట్లతో టేబుల్ టాప్లో ఉంది. దీంతో సూపర్-8 రేసులో స్కాట్లాండ్ ముందంజలోనే ఉంది. అయితే ఆ దశకు అర్హత సాధించాలంటే స్కాట్లాండ్కు అదృష్టం కూడా కలిసిరావాలి. ఒమన్, ఆస్ట్రేలియాతో జరగనున్న మ్యాచ్లో ఓ పోరు తప్పక గెలవాలి. మరోవైపు ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ ఓడిపోవాలి. అంతేగాక అంతిమంగా ఇంగ్లండ్ కంటే ఎక్కువ నెట్రన్రేటు ఉంటే స్కాట్లాండ్ సూపర్-8కు చేరుతుంది.

**అఫ్గానిస్థాన్ బెర్త్ కన్ఫార్మ్ :** గ్రూప్-సీ నుంచి అఫ్గానిస్థాన్ సూపర్-8కు అర్హత సాధించడం దాదాపు ఖాయమే. న్యూజిలాండ్, ఉగాండ మ్యాచ్లో భారీ తేడాతో గెలిచిన అఫ్గాన్ +5.225 నెట్రన్రేటుతో టాప్లో ఉంది.

పపువా న్యూ గినియా, వెస్టిండీస్లతో తర్వాత జరగనున్న మ్యాచ్లో ఒక్కటి గెలిచినా అఫ్గానిస్థాన్ సునాయాసంగా సూపర్-8కు చేరుతుంది. ఇక గ్రూప్-డీ నుంచి సూపర్-8 రేసులో పసికూన జట్లు నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. అయితే గ్రూప్-డీలో మరికొన్ని మ్యాచ్లు సాగే వరకు ఏ జట్టుపై ఓ అంచనాకు రాలేం.

## ఉత్కంఠ పోరులో శ్రీలంకపై బంగ్లాదేశ్ విజయం



టీ20 వరల్డ్ కప్-2024లో బంగ్లాదేశ్ బోణీ కొట్టింది. డల్లాస్ వేదికగా శ్రీలంకతో జరిగిన ఉత్కంఠ పోరులో రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. స్వల్ప స్కోరులు నమోదైన ఈ మ్యాచ్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసింది.

ఓపెనర్ నిస్సాంక (47; 28 బంతుల్లో, 7 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ఆరంభంలోనే లంక వికెట్లు కోల్పోయినా పవర్ప్లేలో 53 పరుగులు సాధించింది. కానీ అదే జోరును ఇన్నింగ్స్ ఆఖరి వరకు కొనసాగించలేక పోయింది.

బంగ్లాదేశ్ బౌలర్లు క్రమంగా వికెట్లు సాధిస్తూ శ్రీలంక బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టారు. బంగ్లా బౌలర్ల ధాటికి చివరి ఎనిమిది ఓవర్లలో లంక కేవలం ఒకే బౌండరీ మాత్రమే సాధించడం గమనార్హం. ఆదిలోనే కుశాల్ మెండిస్ (10; 8 బంతుల్లో, 2 ఫోర్లు), కామిందు మెండిస్ (4; 5 బంతుల్లో) ఔటైనప్పటికీ నిస్సాంక స్కోరుబోర్డు దూకుడుగా నడిపించాడు. నిస్సాంక క్రీజులో ఉన్నంతసేపు లంక స్కోరు జోరు మీద ఉంది. 8 ఓవర్లకు 64/2 స్కోరు సాధించింది. కానీ నిస్సాంక ఔటైన తర్వాత పరిస్థితి మారిపోయింది. చివరి అయిదు ఓవర్లలో శ్రీలంక 24 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోయింది. ముస్తాఫిజుర్, రిషద్ హొస్సేన్ చెరో మూడు, తస్కిన్ అహ్మద్ రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో బంగ్లాదేశ్ 19 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.

అయితే బంగ్లాదేశ్ ఛేజింగ్ సాఫీగా సాగలేదు. నువాన్ తుషార్ (4/18) ధాటికి 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కష్టాల్లో పడిన బంగ్లాను తౌహిద్ (40; 20 బంతుల్లో, 1 ఫోర్, 4 సిక్సర్లు), లిటన్ దాస్ (36; 38 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) ఆదుకున్నారు. నాలుగో వికెట్కు 63 పరుగులు జోడించారు. కాగా, లంక బౌలర్లు గొప్పగా పుంజుకుని వికెట్లు పడగొడుతూ తిరిగి పోటీలోకి వచ్చారు. కానీ మహ్మదుల్లా (16 నాటౌట్, 13 బంతుల్లో, 1 సిక్సర్) జాగ్రత్తగా ఆడుతూ బంగ్లాను గెలిపించాడు.









# తెలుగు సినిమాలో ‘ఉషాకిరణం’

**ప్రముఖ మీడియా అధినేత రామోజీ రావు శనివారం తుదిశ్వాస విడిచారు. ‘ఉషాకిరణ్ మూవీస్’తో సినీ పరిశ్రమపైనా రామోజీరావు తనదైన ముద్ర వేశారు. తెలుగు, కన్నడ, హిందీ సహా పలు భాషల్లో 80కిపైగా ఫీల్ గుడ్ చిత్రాలు నిర్మించారు. ఎందరో నటులు, దర్శకులు, సంగీత దర్శకులను పరిచయం చేశారు. కీరవాణి, శ్రీకాంత్, ఉదయ్ కిరణ్, తరుణ్, డైరెక్టర్ తేజ, జెనీలియా, శ్రియ మొదలైన ప్రముఖులు అలా వచ్చిన వారే. ఆయన సినిమాల్లో ‘నువ్వే కావాలి’కి జాతీయ అవార్డు రాగా మరికొన్నింటిని నంది అవార్డులు వరించాయి.**



## రామోజీరావు నిర్మించిన ప్రముఖ సినిమాలు

శ్రీవారికి ప్రేమలేఖ(1984), మయూరి(1985), మౌన పోరాటం(1989), ప్రతిఘటన (1987), పీపుల్స్ ఎన్‌కౌంటర్(1991), అశ్వని(1991), మెకానిక్ మామయ్య(1999), మూడుముక్కలాట (2000), చిత్రం, నువ్వే కావాలి (2000), ఇష్టం (2001), ఆనందం (2001), ఆకాశ వీధిలో (2001), నిన్ను చూడాలని(2001), తుఝె మేరీ కసమ్, వీది .(2005), నచ్చావులే (2008), నిన్ను కలి శాక(2009), దాగుడుమూత దండా కోర్(2015) వంటి 87 సినిమాలను రామోజీరావు నిర్మించారు.

## చిత్రసీమతో అనుబంధం

రామోజీ రావుకు తెలుగు ప్రజలతో విడదీయరాని అనుబంధం ఉంది. రోజు ఉదయం చదివే ఈనాడు దిన పత్రిక. అటు మీడియా రంగంలో ఈటీవీ వంటివి తెలుగు ప్రజలతో పెనువేసుకుపోయింది. అంతేకాదు.. ఈనాడు పత్రిక వ్యవస్థాప కుడిగా.. ప్రచురణకర్తగా.. అటు చిట్ ఫండ్ రంగంలో మార్గ దర్శి చిట్ ఫండ్స్.. పచ్చళ్ల వ్యాపారంలో ప్రియా పచ్చళ్లు.. అటు కళాంజలి..ఉషా కిరణ్ మూవీస్ అధినే తగా పలు విజయ వంతమైన చిత్రాల నిర్మాతగా తెలుగు ప్రజలతో ఆయన అనుబంధం ముడిపడి ఉంది. అంతేకాదు ప్రపంచంలో అందరు అబ్బుర పరిచే వరల్డ్ లోనే అతిపెద్ద సినీ స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీతో కూడా ఆయన తనదైన ముద్ర వేసారు. ఇక్కడ తెలుగు, హిందీ, వివిధ భాషల చిత్రాలతో పాటు హాలీవుడ్ సహా పలు అంతర్జాతీయ సినీ ప్రియులు ఇక్కడ షూటింగ్ కోసం ఇక్కడి వచ్చి సినిమాకు సంబం ధించిన అన్ని పనులు పూర్తి చేసుకోవడం వంటివి రామోజీ దార్శనికతకు నిదర్శనం. తెలుగు ప్రజలతో పాటు దేశ ప్రజలకు చేసిన సేవలకుగాను 2016లో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయనకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూ షణ్‌తో గౌరవించింది.

ఆయన మృతితో తెలుగు పాత్రికేయ రంగానికి తీరని లోటు. అప్పట్లో అన్న ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడంలో రామోజీకి చెందిన ఈనాడు కీలక భూమిక పోషించింది. ఆ తర్వాత అన్నగారి పదవీచ్యుతుడు కావడంతో పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెను ఎక్కడంలో రామోజీకి చెందిన ఈనాడు కీలక భూమిక వహించిందని రాష్ట్రంలోని సీనియర్ రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. అంతే కాదు ఈయన్ని కొంతమంది రాజగురువుగా అభివర్ణిస్తుంటారు. అంతేకాదు తెలుగు పాత్రికేయ రంగంలో మీడియా మొఘల్‌గా అభివర్ణిస్తుంటారు.

## ట్రెండ్? సెట్టింగ్? సినిమాలు

రామోజీరావు సినిమా రంగంలో కూడా తనదైన ముద్ర వేశారు. ట్రెండ్‌కి తగ్గట్టు సినిమాలు నిర్మించడంలో ఆయనకి ఆయనే సాటి. 1999లో ఆయన కొన్ని ట్రెండ్ సెట్ చేసిన సినిమాలు తీశారు ఉషాకిరణ్ మూవీస్ అధినేత రామోజీరావు. ఉషా కిరణ్ మూవీస్ బ్యానర్ పై రామోజీరావు నిర్మాణ సారథ్యంలో వచ్చిన ‘చిత్రం’,‘నువ్వే కావాలి’ చిత్రాలు 1999లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచాయి. చిత్రం సినిమాతో తేజ అనే నూతన దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ రామోజీరావు నిర్మించిన ఈ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాతో చాలా మంది నటీనటులని ఇండస్ట్రీకి పరిచయం చేశారు. ఇంటర్ చదివే హీరో, హీరోయిన్స్ చదువు పూర్తి కాక మునుపే పేరెంట్స్ అయితే ఎలా ఉంటుందనే స్టోరిలైన్ తో వచ్చిన ఈ సినిమా రికార్డు విజయం సాధించింది.

## ఒక్క ‘చిత్రం’

**ఇండస్ట్రీకి ఐదుగురు నటులు**
**42 లక్షల బడ్జెట్?.. 12 కోట్ల కలెక్షన్స్?**

రామోజీరావు నిర్మించిన చిత్రం సినిమాతో ఏకంగా ఐదుగురు ఆర్టిస్ట్స్ పరిచయం అయ్యారు. హీరో, హీరోయిన్, డైరెక్టర్, సింగర్, కమెడియన్‌లా ఐదుగురు ఒకే ఒక్క సినిమాతో పరిచయం చేసిన ఘనత రామోజీరావుకు దక్కింది.

### 80కిపైగా చిత్రాలు

ఇదిలా ఉంటే, రామోజీరావు నిర్మాతగా అనేక హిట్ సినిమాలను అందించారు. ఉషా కిరణ్ మూవీస్ బ్యానర్‌పై 80కిపైగా చిత్రాలను ఆయన నిర్మించారు. అయితే, ఆయన చేసిన ప్రతి సినిమాతో కనీసం ఒక్కరినైనా కొత్తవారిని సినీ ఇండస్ట్రీకి పరిచయం చేశారు. ఓ మూవీతో హీరోను ఇంట్రడ్యూస్ చేస్తే మరో సినిమాతో హీరోయిన్, ఇంకో చిత్రంతో డైరెక్టర్ ఇలా కొత్త వారిని ఎంకరేజ్ చేశారు.

### 42 లక్షల బడ్జెట్-12 కోట్ల కలెక్షన్స్

అలాంటిది ఒకే ఒక్క సినిమాతో ఏకంగా ఐదుగురిని చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు నిర్మాత రామోజీరావు. ఆ సినిమా పేరే చిత్రం. 2000 సంవత్సరంలో వచ్చిన ఈ సినిమా ఎంత పెద్ద హిట్ కొట్టిందో తెలిసిందే. కేవలం రూ. 42 లక్షల బడ్జెట్‌తో తెరెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 12 కోట్ల కలెక్షన్స్ కొల్లగొట్టినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి.

### డైరెక్టర్‌గా తేజ

2000, మే 25న చిత్రం సినిమాతో డైరెక్టర్ నుంచి సింగర్ వరకు ఐదుగురు సినీ ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. వారిలో మొదటగా చెప్పుకోవాల్సింది డైరెక్టర్ తేజ. సినిమాటో గ్రాఫర్ అయిన తేజకు చిత్రం సినిమాతో దర్శకుడిగా మారే అవకాశం ఇచ్చారు రామోజీరావు. ఆ తర్వాత స్టార్ డైరెక్టర్‌గా తేజ పాపు లర్ అయ్యారు. మహేశ్ బాబు, దగ్గుబాటి రానాతోపాటు పలువురు కొత్తవారితో సినిమాలు తెరకెక్కిం చారు డైరెక్టర్ తేజ.

### హీరోగా ఉదయ్ కిరణ్

చిత్రం సినిమాతో హీరోగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు ఉదయ్ కిరణ్. తమిళ సినిమాల్లో నటుడిగా చేస్తున్న ఉదయ్ కిరణ్ చిత్రం మూవీతో తెలుగులో హీరోగా మంచి హిట్ కొట్టాడు. ఆ తర్వాత నువ్వే నువ్వే, మనసంతా నువ్వే సినిమాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద హిట్ అయ్యాయి. దాంతో ఎంట్రీతోనే హ్యాట్రిక్ కొట్టిన హీరోగా ఉదయ్ కిరణ్ నిలిచి పోయాడు.

### రీమా సేన్

మోడల్ అయిన రీమా సేన్ తెలుగులో చిత్రం సినిమాతో హీరోయిన్‌గా డెబ్యూ చేసింది. ఆ తర్వాత తమిళం, హిందీ సినిమాలతో బిజీగా మారింది. అలాగే యాక్టర్ అయినటువంటి సందీప్ ఈ మూవీతో సింగర్‌గా మారాడు. ప్రేమాయనమః, ఇంకోసారి చిత్రాల్లో నటించిన సందీప్ టాలీవుడ్, బాలీవుడ్ ప్లే బ్యాక్ సింగర్‌గా ఎదిగాడు. అలాగే పాపులర్ టీవీ షో అయిన జీ సరిగమపకు యాంకర్‌గా వ్యవహరించాడు.



### చిత్రం శ్రీను

చిత్రం మూవీతో కమెడియన్‌గా ఎంట్రీ ఇచ్చిన శ్రీను మంచి పేరు తెచ్చుకున్నాడు. ఈ మూవీ నేమే తన ఇంటి పేరుగా మారిపోయింది. ఆ తర్వాత దాదాపుగా 260కిపైగా సినిమాల్లో నటుడిగా చిత్రం శ్రీను అలరించాడు. ఇలా ఒక్క సినిమాతో ఐదుగురిని పరిచయం చేసిన నిర్మాతగా రామోజీరావు ఘనత సాధించారు. వీళ్లే కాకుండా, జూనియర్ ఎన్టీఆర్, శ్రీయ సరన్, జెనీలీయా, రితేష్ దేశ్ ముఖ్, తరుణ్, యామీ గౌతమ్, ఆకాష్ తదితరులను రామోజీ రావు ఇంట్రడ్యూస్ చేశారూ షూటింగ్ దశలో ఉండగానే ఇటీవలే బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న చరణ్ మూవీలో కూడా జాన్వీ కపూర్ ఎంపిక అయిన విషయం తెల్సిందే.



ఇక రామోజీరావు నిర్మించిన మరో చిత్రం ‘నువ్వేకావాలి’. ‘నిరమ్’ అనే మలయాళ మూవీ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో హీరో, హీరోయిన్లుగా తరుణ్, రిచా పల్లోడ్ నటించారు. ఫ్రెండ్స్ గా ఉన్న హీరో, హీరోయిన్స్ తమ మధ్య ఉన్నది ఫ్రెండ్ షిప్ మాత్రమే కాదు ప్రేమని చివరకు తెలుసుకోవడం తో కథ సుఖాంతం అవుతుంది. కె. విజయ భాస్కర్ దర్శకత్వంలో రామోజీరావు నిర్మాణంలో ఈ చిత్రం రూపొందింది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ సినిమాకు డైలాగ్స్ తో పాటు స్క్రీన్ ప్లే అందించారు. కోటి అందించిన మ్యూజిక్ సినిమాకు హైలైట్ గా నిలిచింది. ఈ చిత్రం తరుణ్ కెరీర్‌లోనే పెద్ద హిట్‌గా నిలిచింది. రామోజీరావు ఇవే కాకుండా ఉషా కిరణ్ మూవీస్ బ్యానర్ లో శ్రీవారికి ప్రేమలేఖ, మయూరి, మౌన పోరాటం, ప్రతిఘటన, మూడు ముక్కలాట, చిత్రం, వంటి పలు చిత్రాలను నిర్మించారు.

## సినీ నిర్మాతగా నెంబర్? వన్?


87 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచిన రామోజీరావు తెలుగు జాతిపై చెరగని ముద్ర వేశారు. తెలుగు పదం ఉన్నంత కాలం రామోజీ రావు ఉంటారు అనడంలో సందేహం లేదు. మీడియా రంగంలో దేశంలోనే నెం.1 స్థానంలో నిలిచిన రామోజీ రావు సినిమా నిర్మాతగా కూడా ఒకానొక సమయంలో నెం.1 గా నిలిచారు. తెలుగు, హిందీ, బెంగాలీ, కన్నడ, తమిళం, మలయాళం.. ఇలా పలు భాషల్లో రామోజీరావు దాదాపుగా 60 సినిమాలను నిర్మించారు. 1984 లో శ్రీవారికి ప్రేమలేఖ అనే సినిమాతో నిర్మాతగా రామోజీరావు ప్రస్థానం ప్రారంభించారు. ఉషా కిరణ్ మూవీస్ బ్యానర్‌లో రామోజీ సినిమాలను నిర్మించారు. నిర్మాతగానే కాకుండా డిస్ట్రిబ్యూషన్ మరియు ఎగ్జిబ్యూషన్‌లో కూడా రామోజీ ఇండస్ట్రీకి సేవ చేశారు. గడచిన పదేళ్ల కాలంలో నిర్మాణంపై ఆసక్తి చూపలేదు కానీ అంతకు ముందు వరకు రామోజీ నుంచి వరుసగా సినిమాలు వచ్చాయి. ఈతరం ట్రెండ్ కు తగ్గట్టుగా చిత్రం, ఆనందం, ఇష్టం, నువ్విలా, నువ్వే కావాలి, నచ్చావులే వంటి సినిమాలను కూడా నిర్మించారు.

## సంగీత నివాళి

రామోజీరావుకు సంగీతమంటే ప్రాణమనే చెప్పాలి. ఎందుకంటే ఈటీవీ ప్రసారాల్లో సంగీతానికి ప్రథమ స్థానం ఉంటుంది. పాడుతా తీయగా కార్యక్రమంతో దేశంలోనే అత్యంత నాణ్యమైన సంగీత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పుడు వ్యాఖ్యాతగా దివంగత ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం ఉండే వారు. సినీ ప్రపంచంలోని దాదాపు గాయనీగాయకులు అంతా ఈటీవీలో ప్రసారమయ్యే ఈ పాడుతా తీయగా కార్యక్రమం ద్వారానే. ఏ సభలో మాట్లాడిన రామోజీరావు ప్రత్యేకంగా సంగీతం గురించి మాట్లాడతారు. అది తనకు ఉన్న అభిరుచి. అందుకే తెలుగు సినీ సంగీత ప్రపంచంలో ఉన్న దిగ్గజ సం గీత దర్శకులు, గాయనీ గాయకులు ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ సందర్భంగా పలువురు సంగీత దర్శకులు, గాయకులు రామోజీ ఫిలిం సిటీ చేరుకుని రామోజీకి నివాళులు అర్పిస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

ఇళయరాజా : సినీ సంగీత దిగ్గజం ఇళయరాజా రామోజీరావు పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

ఎంఎం కీరవాణి : ‘బతికితే ఒక్కరోజైనా రామోజీరావుగారిలా మని షన్నవాడు బతకా లని అంటుంది నా భార్య’ అంటూ రామోజీరావు గురించి సందర్భం వచ్చినప్పు డల్లా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి అంటుంటారు. రామోజీరావు మరణవార్త విన గానే కుంగిపో యాయని చెప్పారు. రామోజీరావు పార్థివదేహానికి నివాళులు అర్పిం చారు. తన అభిమానాన్ని మనసులో దాచుకోలేక భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నారు.





**చంద్రబోస్? :** సినీ రచయిత చంద్రబోస్? కూడా రామోజీరావుకు నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్న పరిచయాలను గుర్తు చేసుకున్నారు.

**ఎస్పీ చరణ్? :** రామోజీరావు కుటుంబానికి, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబానికి విడదీయని అనుబం ధం ఉంది. రామోజీరావు నిర్మాతగా వహించిన మయూరి చిత్రానికి బాలసుబ్రహ్మణ్యమే సంగీత దర్శకుడు. ఆ తర్వాత రామోజీ ఆలోచనల నుంచి వెలువడిన పాడుతా తీయగాతో వీరి స్నేహ బంధం ఎల్లలు దాటింది. ఆ తర్వాత ఎస్పీ బాలు చనిపోయిన తర్వాత కూడా అతని కుమారుడు ఎస్పీ చరణ్? తో పాడుతా తీయగా కార్యక్రమాన్ని ప్రసారం చేస్తూ నేటికీ చాలా మంది గాయకులను తయారు చేసింది. రామోజీ మృతిపై ఎస్పీ చరణ్? నివాళులు అర్పించి, తన కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

**గాయని సునీత :** ఈటీవీతో గాయని సునీతకు ఉన్న బంధం చాలా ప్రత్యేకం. ఆమె ఈ ఛానెల్‌లో చాలా ప్రోగ్రామ్స్‌కు జడ్జిగా మరికొన్ని కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించింది. రామోజీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలగజేసిందని సునీత అన్నారు. రామోజీ మరణవార్త తనను ఎంతో కలచివేసిందని అన్నారు. రామోజీరావు ఒక మహాప్రస్థానం అంటూ కొనియాడారు. రామోజీరావు విలువకు నిదర్శన మని అన్నారు.

**సినీ సంగీత దర్శకుడు కోటి :** ఈనాడు గ్రూప్స్? అధినేత రామోజీరావు మృతిపట్ల సినీ సంగీత దర్శకుడు కోటి నివాళులు అర్పించారు. సినీ ప్రపంచంలో రామోజీరావు ప్రస్థానం గురించి గుర్తు చేసుకున్నారు.



## సంతాపాలు...

**నూటికో కోటికో ఒక్కరే ఉంటారు : తారక్**

రామోజీ రావు మృతిపై హీరో జూనియర్ ఎన్టీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన లాంటి దార్శనీకులు నూటికో కోటికో ఒక్కరే ఉంటారు అంటూ వ్యాఖ్యానించారు. “శ్రీ రామోజీ రావు గారు లాంటి దార్శనీకులు నూటికో కోటికో ఒకరు. మీడియా సామ్రాజ్యాధినేత, భారతీయ సినిమా దిగ్గజం అయినటువంటి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిది. ఆయన మన మధ్యన ఇక లేరు అనే వార్త చాలా బాధాకరం. ‘నిన్ను చూడాలని’ చిత్రంతో నన్ను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసినప్పటి జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేను. ఆ మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని జూనియర్ ఎన్టీఆర్ ట్వీట్ చేశారు.

**అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు : పవన్ కల్యాణ్**

అక్షరయోధుడు రామోజీరావు తుదిశ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా, ఆయన స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనమే. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారు. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ను వేదికగా చేశారు. ఆయన కుటుంబానికి నా తరఫున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు పవన్ కల్యాణ్.

**చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలు సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి: కల్యాణ్‌రామ్**

“రామోజీరావు భారతీయ మీడియా, చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలు చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి”.

**రామోజీగారికి భారతరత్న ఇవ్వడమే ఘనమైన నివాళి: రాజమౌళి**

“తన కృషితో లక్షలాది మందికి ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి రామోజీరావు. 50 సంవత్సరాల నుంచి ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తున్నారు. ‘భారతరత్న’తో ఆయనను సత్కరించడమే మనమిచ్చే ఘనమైన నివాళి”.

**నా గాడ్‌ఫాదర్ మృతి పరిశ్రమకు తీరని నష్టం: నరేశ్**

“రామోజీరావుగారు మరణించారనే హృదయ విదారక వార్త విని బాధపడ్డా. ఆయన నా సినీ కెరీర్‌కు పునాది వేశారు. నా గాడ్ ఫాదర్, నా స్ఫూర్తి. తెలుగు చిత్రపరిశ్రమను గొప్ప స్థాయికి తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి. ఆయన మృతి పరిశ్రమకు తీరని నష్టం. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నా”

**రామోజీరావు నిజమైన దార్శనికుడు : వెంకటేశ్**

రామోజీరావు గారు నిజమైన దార్శనికుడు, భారతీయ మీడియాలో ఆయన విప్లవాత్మక కృషి చేశారు. జర్నలిజం, సినీ రంగంలో ఆయన చేసిన కృషి ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఆత్మకు శాంతి కలగాలి

**తెలుగు పత్రికా రంగంలో రామోజీ రావు మకుటం లేని మహారాజు : నందమూరి బాలకృష్ణ**

“తెలుగు పత్రికా రంగంలో రామోజీ రావు మకుటం లేని మహారాజు. తెలుగులోనే కాదు దేశ పత్రికా రంగంలో ఓ కొత్త ఒరవడిని సృష్టించారు. భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారు. చిత్రసీమలో అదే తీరున సాగి ఉషోదయ కిరణాలను ప్రసరింపజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిలిం సిటీని తెలుగు నేలపై నెలకొల్పారు. మా తండ్రి నందమూరి తారక రామారావుతో ఆయన అనుబంధం ప్రత్యేకమైంది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను”.

**రామోజీ మరణం తెలుగు జాతికి తీరని లోటు : సినీ నిర్మాత అశ్వనీదత్**

“ఏ రంగంలో అయినా, ఎలాంటి నేపథ్యం లేకపోయినా కష్టపడితే చాలు విజయం దక్కుతుంది అనే స్ఫూర్తిని నాలాంటి ఎంతోమందికి పంచిపెట్టిన రామోజీరావు జన్మ ధన్యం. తెలుగు కీర్తిని, స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన మరణం ఈ దేశానికి, ముఖ్యంగా తెలుగు జాతికి తీరని లోటు”.

**రామోజీ నుంచి జీవిత పాఠాన్ని నేర్చుకున్నా: మంచు విష్ణు**

రామోజీరావు గారి మృతి చాలా బాధాకరం. ఆయన్ని కలిసిన ప్రతిసారి ఎంతో లోతైన జీవిత పాఠాన్ని నేర్చుకున్నాను. ఆయన తెలివి, ధైర్యం, నాపై చెరగని ముద్ర వేశాయి. సినీ పరిశ్రమకు కూడా ఆయన ఎప్పుడూ అండగా నిలిచారు. జర్నలిజం, వినోద రంగంలో అసమానమైన ప్రమాణాలను నెలకొల్పి గొప్ప సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఎంతో మందికి స్ఫూర్తి. ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియచేస్తున్నా.

**నా గురువు, శ్రేయోభిలాషి రామోజీరావు అస్తమయం నన్ను బాధించింది : రజినీకాంత్**

“జర్నలిజం, సినీ రంగాల్లో రామోజీరావు చరిత్ర సృష్టించారు.రాజకీయాల్లో రామోజీరావు కింగ్ మేకర్. రామోజీరావు నా జీవితంలో గొప్ప ప్రేరణ, మార్గదర్శకులు నా గురువు, శ్రేయోభిలాషి రామోజీరావు అస్తమయం నన్ను బాధించింది”

**రామోజీరావుకు నివాళులర్పించి.. కుటుంబ సభ్యులను ఓదార్చిన చిరంజీవి**

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు పార్థివదేహానికి టాలీవుడ్ మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవి నివాళులర్పించారు. మీడియా సంస్థల అధినేత భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చిరంజీవి మీడియాతో మాట్లాడారు. రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటన్నారు. ఆయన మరణంతో తెలుగు జాతి ఓ పెద్దదిక్కును కోల్పోయిందన్నారు. రామోజీ రావు కలలను, ఆశయాలను కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రజారాజ్యం స్థాపించే సమయంలో ఆయన సలహాలు, సూచనల కోసం కలిసేవాడినని గుర్తు చేసుకున్నారు.















PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.